బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

నేడు మంత్రివర్గ సమావేశం

కల్తీ ఆహార వస్తువులపై యుద్ధం చేయాలి

ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం

లోపలి పేజీల్లో..

సంపుటి 07, సంచిక: 199 | గురువారం | 20-06-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

## దేశానికి వడదెబ్బ



మార్చి 1వ తేదీ నుంచి జూన్ 18 వరకు 114 మంది మృతి

41 వేల మంది ఆసుపత్రిపాలు

దేశ రాజధానిలో 24 గంటల్లో 22 మంది మృత్యువాత

**న్యూఢిల్లీ :** దేశంలోని అనేక ప్రాంతాల్లో గత కొన్ని రోజులు నుంచి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాదితో పాటు ఈశ్యాన్య రాష్ట్రాలు అగ్నిగుండాలుగా మారాయి. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు వడదెబ్బ తగిలి 114 మంది మృత్యువాత పడ్డారు. మరో 41 వేల మంది ఆసుపత్రికి పాలైనట్లు ఆరోగ్యమంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. వడదెబ్బ కారణంగా 37 మంది ప్రాణాలు కోల్పోగా, బీహార్, రాజస్థాన్, ఒడిశాల కూడా పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్‌డిసి) ఆధ్వర్యంలోని 'ఉష్ణోగ్రత ప్రభావిత అనారోగ్యం, మరణాలపై జాతీయ పర్యవేక్షణ విభాగం' వెల్లడించింది. ఇది ఆయా రాష్ట్రాల నుంచి అందిన సమాచారం మాత్రమేనని.. వాస్తవ సంఖ్య ఇంతకంటే ఎక్కువగానే ఉంటుందని అంచనా తరువాయి 2లో



## సింగరేణికే బొగ్గు బ్లాకులు

సంస్థ పరిధిలో ఉన్నవన్నీ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్

బొగ్గుశాఖ మంత్రికి లేఖ రాయడంతో పాటు ప్రధానిని కలిసేందుకు సిద్ధం

సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త గనులు రాబట్టాలి

వేలం పాటలను రద్దు చేయాలి.. గత ప్రభుత్వ వైఖరి సరి కాదు

మీడియా సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి, తుమ్మల, కూనంనేని

ప్రజాపక్షం/ ఖమ్మం

సింగరేణి సంస్థ పరిధిలోని ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని ఈ మేరకు బొగ్గు శాఖ మంత్రికి లేఖ రాయడంతో పాటు అవసరమైతే ప్రధానిని కలవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో అతి ముఖ్యమైన సంస్థ సింగరేణి అని సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త గనులు రావాలని భట్టి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం పాట వేయకుండా నేరుగా ప్రభుత్వ రంగ సంస్థయైన సింగరేణికి కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి, కోయగూడెం ఉపరితల గనుల వేలంపాటదారులు ఇప్పటి వరకు ఈ గనులను చేపట్ట లేదని కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలన్నారు. 2015లో మైన్స్ అండ్ మినరల్స్ చట్టానికి సవరణ చేసినప్పుడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పటి కేంద్ర ప్రభుత్వానికి మద్దతునిచ్చిందని ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాట నిర్వహించకూడదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపక్క తరువాయి 2లో

## యుద్ధాలను ఆపామనేవారు...

# పేపర్ లీక్‌లను ఆపలేరా?

కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎపై ప్రతిపక్షాలు ధ్వజం

విద్యా వ్యవస్థలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గుప్పిట్లో పెట్టుకోవడం వల్లే పరీక్షా పేపర్ల లీకేజీలని విమర్శ



'వైస్ ఛాన్సలర్ల నియామకాలు ప్రతిభ ఆధారంగా జరగడం లేదు. స్వతంత్ర విద్యావ్యవస్థ ధ్వంసమైంది. ఇలాంటి పరిణామాలకు కారకులైన వారికి శిక్ష పడాలి. ఈ పరిస్థితి మారనంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇది దేశ వ్యతిరేక చర్య. ఈ అవకతవకలను మేం పార్లమెంట్‌లో లేవనెత్తుతాం''
– రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ :** నీట్‌లో అవకతవకలు, యుజిసి నెట్ పరీక్ష రద్దు విషయమై కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోశాయి. లోక్ సభ ఎన్నికల తరువాత ప్రధాని నరేంద్రమోదీ భౌతికంగా కూప్పకూలిపోయారని, ప్రభుత్వాన్ని నడపడానికి చాలా ఇబ్బందులు పడతారని కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం ఆయన ఢిల్లీలో జరిగిని మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి, దాని మాతృసంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్యాసంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకోవడం వల్లే పరీక్ష పేపర్ల లీకేజీలకు ప్రధాన కారణమన్నారు. వాటిని తప్పికొడితే తప్ప లీకేజీలు అగబోవన్నారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో మోదీ విధానాలను ప్రతిపక్షాలు తిప్పికొట్టాయని, అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి వారు వినయాన్ని విశ్వసించి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించేదన్నారు. ముమ్మందు ఆసక్తికరమైన పరిణామాలు జరిగుతాయన్నారు. ప్రస్తుతం మోదీ ప్రాధాన్యత పార్లమెంట్‌లోకి స్పీకర్‌ను తీసుకురావడమేనన్నారు. నీట్ గురించి తరువాయి 2లో

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఇంట్లో

## ఇడి సోదాలు

అక్రమ మైనింగ్ వ్యవహారమే కారణమా?

ప్రజాపక్షం/ పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అయన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డిలతో పాటు బంధువుల ఇండ్లు వారికి సంబంధించిన కార్యాలయాలలో ఏకకాలంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాలలో సుమారు 40 మందికి పైగా అధికారులు పాల్గొన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమ మైనింగ్ తోపాటు రియల్ ఎస్టేట్‌లో భారీ పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉండడంతో పాటు పలువురు ఫిర్యాదుతో ఇడి అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డికి సంబంధించిన సంతోష్ శాండ్ మైనింగ్ తమకు కేటాయించిన భూమితోపాటు 11 ఎకరాలలో అక్రమ మైనింగ్ చేసినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం తరువాయి 2లో

## భావస్వేచ్ఛకు భంగం కలగనివ్వం

అందరికీ ఇండ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

టియుడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపు సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ప్రజాపక్షం/ ఖమ్మం

భావస్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. గురువారం టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలనే మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పేదలందరికీ తరువాయి 8లో



### మహాసభల్లో 10 తీర్మానాలు ఆమోదం

టియుడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో 10 తీర్మానాలను ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజిత ప్రవేశపెట్టారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలనే తీర్మానాన్ని యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కె. రంగాచారి ప్రవేశపెట్టారు. వర్కింగ్ జర్నలిస్ట్స్, యాక్ట్‌ను, వెజ్ బోర్డును పునరుద్దరించాలనే తీర్మానాన్ని యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ తరువాయి 8లో



### టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విరహత్ అలీ, కె. రాంనారాయణ

టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గాన్ని మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలోనే రాష్ట్ర అధ్యక్షునిగా కె. విరహత్ అలీని ఎన్నుకున్నారు. ఖమ్మంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో మిగిలిన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. రాంనారాయణ ఎన్నికయ్యారు. ముగ్గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు కార్యదర్శులు తరువాయి 8లో

## 65% రిజర్వేషన్లు రద్దు..

పాట్నా హైకోర్టు సంచలన తీర్పు



**పాట్నా :** బీహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. విద్య, ఉద్యోగ రంగాల్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఈ పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం.. 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం సంచలన తీర్పు వెలువరించింది. బీహార్ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఆ నివేదికను నీతీశ్ సర్కారు గతేడాది నవంబరులో అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అదే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను పెంచుతూ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాంతో ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఇతర వెనకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక, ఆర్థికంగా వెనకబడినవారిని ఉద్దేశించిన 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఈ పెంపుతో ఎస్‌సిలకు 16 నుంచి 20 శాతం, ఎస్‌టి లకు ఒక శాతం నుంచి రెండు శాతం, ఒబిసి, ఇబిసిలకు కలిపి 30 శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. అయితే, ఈ పెంపుపై కొన్నివర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఈ ఏడాది మార్చిలో తీర్పును రిజర్వు చేసింది. తాజాగా 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం తుది తీర్పు వెలువరించింది.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు బెయిల్



**న్యూఢిల్లీ :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా భారీ ఊరట లభించింది. ఈ కేసులో భాగంగా ఢిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తుతో ఆ బెయిల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో 48 గంటల పాటు బెయిల్ ఆర్డరును నిలిపివేయాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన విజ్ఞప్తిని ఈ మేరకు న్యాయస్థానం తోసిపుచ్చింది. బెయిల్ పిటిషన్‌కు సంబంధించి గురువారం ఉదయం (జూన్ 20న) తీర్పు రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్ జడ్జి నియాయ్ బిందు, సాయంత్రం బెయిల్ ఆదేశాలను జారీ చేశారు. అయితే, బెయిల్ బాండ్‌పై సైన్ చేసేందుకు వీలుగా 48 గంటల పాటు స్టే విధించాలంటూ న్యాయస్థానాన్ని ఇడి కోరింది. దాని ద్వారా ఈ తీర్పును పైకోర్టులో సవాలు చేసేందుకు వీలు కలుగుతుందంటూ విన్నవించింది. అయినప్పటికీ ఇడి వాదనను తోసిపుచ్చిన కోర్టు, దానికి నిరాకరించింది.

**సత్యమేవ జయతే : అతిశీ**

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడం పట్ల ఆప్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై బాణాసంచ కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ మేరకు ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. సత్యమే గెలిచిందని ఆమె అన్నారు. 'సత్యానికి కొన్నిసార్లు ఇబ్బందులు రావొచ్చేమో గానీ, ఓటమి మాత్రం ఉండదు' అని అన్నారు.

విత్తనాలు, ఎరువుల సరఫరాలో

## ఇబ్బందులు రానివ్వొద్దు

పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



ప్రజాపక్షం/హైదరాబాద్

ఖరీఫ్‌సీజన్ (వానకాలం పంటలు )కు సంబంధించి విత్తనాలు మొదలు ఎరువుల వరకు రైతులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండ పటిష్ట చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రితుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వానాకాలం పంటసాగు వివరాలు, ఎరువుల నిల్వలు, సరఫరాలపై గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర స్థాయి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎరువుల సరఫరా పారదర్శకంగా జరగాలని, పూర్తిగా ఇపిఒఎస్ ద్వారానే అమ్మకాలు జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అమ్మితే సదరు డీలర్లులతో పాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఇప్పటికే వ్య వసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన ఎరువుల జాబితా ధ్రువీకరణ వ్యవస్థ (ఎఫ్ఐవిఈఎస్) ఆధారంగా వ్యవసాయాధికారులందరూ విధిగా తనిఖీలు చేసి ఎప్పటికప్పుడు విక్రయాలను తరువాయి 2లో

## నామమాత్రపు ధరలు పెంచి చేతులు దులుపుకున్న కేంద్రం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయమైనవని, మంత్రివర్గం ప్రకటించిన మద్దతు ధరలపై పార్లమెంటులో చర్చ చర్చించి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి స్పష్టమైన మెజారిటీ దక్కకుండా రైతులు కార్మికులు ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ రైతుల రక్షణ వ్యవసాయం అభివృద్ధి పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా మద్దతు ధరలను అతి నామమాత్రంగా పెంచి కేంద్ర పాలకులు చేతులు దులుపుకున్నారని విమర్శించింది. కేంద్ర ప్రభుత్వం 14 రకాల ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలను ప్రకటించిందని, ఈ మద్దతు ధరల నిర్ణయంలో 2011–12 సంవత్సరాల నాటి పెట్టుబడి ఖర్చులను ప్రమాణికంగా తీసుకుని 2024– 25 ఖరీఫ్ పంటల మద్దతు ధరలను నిర్ణయించిందని, 2011 నుంచి 2024 వరకు వ్యవసాయ ఉపకరణాలకు(విత్తనాలు ఎరువులు ఇతర సాగు ఖర్చులు) విపరీతంగా ధరలు పెరిగాయి వీటిని ఏమాత్రం ప్రభుత్వం పరిగణలోకి తీసుకొ లేదదని, ఇది అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంటలకు పెట్టే ఖర్చులకు 50 శాతం అదనంగా కలిపి సి2+ 50 డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని అనేక ఏళ్లుగా రైతులు పోరాడుతున్నారన్నారు. వరికి క్వింటాల్‌కు 2003వ సంవత్సరంలో తరువాయి 2లో

# చైనా నిజమైన మిత్ర దేశం

## మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం



**కౌలాలంపూర్ :** చైనాను తమ నిజమైన మిత్ర దేశంగా మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం అభివర్ణించారు. చైనా తమ దేశంపై అధికారం చెలాయించే ప్రమాదం ఉందని వస్తున్న వాదనను ఆయన తోసిపుచ్చారు. పరస్పర సహకారంతో ముందడుగు వేయడమే లక్ష్యంగా పేర్కొన్నారు. చైనా ప్రధాని లి క్లియాంగ్‌తో కలిసి ఇక్కడ సుమారు 200 మంది పారిశ్రామికవేత్తలతో సమావేశమైన అనంతరం ఇబ్రహీం మీడియాతో మాట్లాడుతూ, చైనాతో మలేసియాకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. చైనా ప్రధాని క్లియాంగ్‌తో తాము జరిపిన ద్వైపాక్షిక సమావేశం సహృద్భావ వాతావరణంలో కొనసాగిందని అన్నారు. అయితే, వివరాలను అందించలేదు. చైనా ఆధిపత్యం తమపై ఉండబోదని స్పష్టం చేసిన ఇబ్రహీం, వివిధ రంగాల్లో రెండు దేశాలు సహకరించుకోవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'చైనాను ప్రమాదకరమైన దేశంగా కొంత మంది అభివర్ణించారు. మలేసియాను పూర్తిగా తన చెప్పుచేతల్లోకి తీసుకుంటుందని మరికొందరు వ్యాఖ్యానించారు. కానీ, ఈ విమర్శలు, అనుమానాల్లో నిజం లేదు. వాస్తవానికి చైనా ఎన్నో దశాబ్దాలుగా మలేసియాకు మంచి మిత్ర దేశం. మైత్రీ సంబంధాలను మరింత పటిష్టం చేసుకుంటున్నాం. మరింత అభివృద్ధికి మార్గాలు వేసుకుంటున్నాం' అని ఇబ్రహీం పేర్కొన్నారు. చైనా నుంచి వచ్చే ప్రమాదం ఏమీ ఉండదని ఆయన అన్నారు. అది కేవలం ఒక అపోహ మాత్రమేనని కొట్టిపారేశారు.

# పోటీ నుంచి వైదొలగిన యొహానిస్

## 'నాటో' చీఫ్‌గా రూటే!



మార్క్ రూటే

**బ్రసెల్స్:** నార్త్ అట్లాంటిటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) సెక్రెటరీ జనరల్‌గా డచ్ అధ్యక్షుడు మార్క్ రూటే ఎన్నిక దాదాపు ఖాయమైంది. పోటీ నుంచి రుమేనియా అధ్యక్షుడు క్లాస్ యొహాన్నిస్ వైదొలగడంతో, రూటే ఎన్నికకు మార్గం సుగమమైంది. ప్రపంచంలోనే అత్యంత విస్తారమైన, బలమైన కూటమిగా పేరుపొందిన 'నాటో'కు చీఫ్‌గా రూటే ఈ ఏడాది అక్టోబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి. ఇంతకు ముందు ఈ పదవికి పోటీ చేసేందుకు యొహాన్నిస్ ఆసక్తి ప్రదర్శించారు. అయితే, ఆయన తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడని రుమేనియా అధ్యక్ష కార్యాలయం ఒక ప్రటనలో తెలిపింది. ఈ మేరకు రుమేనియా సెక్యూరిటీ కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించినట్టు పేర్కొంది. ఇలావుంటే, మొహాన్నిస్ వైదొలగడంతో, రూటేకు గట్టిపోటీ తప్పింది. 32 సభ్య దేశాలున్న నాటోకు ఆయన సెక్రెటరీ జనరల్‌గా ఎన్నిక కావడం దాదాపు ఖరారైంది.

# హైతీలో గ్యాంగ్ వార్స్

### లక్షలాది మంది వలస బాట



**పోర్ట్ ఔ ప్రిన్స్ :** హైతీ యుద్ధభూమిగా మారింది. సాయుధ గ్యాంగ్‌ల మధ్య యుద్ధాలు సామాన్యమయ్యాయి. ఫలితంగా లక్షలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఐక్యరాజ్య సమితి ఇమ్మిగ్రేషన్ ఏజెన్సీ నివేదికను అనుసరించి, ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకూ కనీసం 5,80,000 మంది హైతీ పౌరులు వివిధ ప్రాంతాలకు తరలివెళ్లారు. కొంత మంది దేశంలోని ఇతర ప్రాంతాలకు తరలివెళ్లగా, ఎక్కువ శాతం మంది సరిసద్దు దేశాల్లో ఆశ్రయం కోసం ఎదురుచూస్తున్నారు. హైతీలో దోపిడీ, అరాచకం పెచ్చరిల్లిపోతున్నాయనడానికి ఇదో నిదర్శనం. ఆయుధాలు ధరించిన గ్యాంగ్‌లు నడివీధుల్లో దాడులకు పాల్పడుతున్నారు. యథేచ్ఛగా లూటీలు, దహనాలకు దిగుతున్నారు. విధ్వంసం సృష్టించి, అరాచకాన్ని చాటుతున్నారు. దేశ రాజధాని పోర్ట్ ఔ ప్రిన్స్‌లోని పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకున్న కొంత మంది సాయుధులు, అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాన ద్వారం వద్ద కాల్పులకు తెగబడ్డారు. దేశంలోనే అతి పెద్దవైన రెండు జైళ్లపై దాడి జరిగింది. వాటిలో బందీలుగా ఉన్న కరడుకట్టిన నేరస్థులను విడిపించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 2021లో సంభవించిన భభారీ భూకంపంలో కనీసం 2,000 మంది మృతి చెందగా, వేలాది మంది గాయపడ్డారు. 1,16,000 నుంచి 2,70,000 మంది నిరాశ్రయులైనట్టు అంచనా. పరిస్థితులు పూర్తిగా కుదటపడక ముందే, రెచ్చిపోయిన సాయుధ బలగాలు దాడులకు ఉపక్రమించడం మరోసారి పౌరులను ఇబ్బందుల్లోకి నెట్టింది. గ్యాంగ్స్ తమలోతాము కలహించుకుంటున్నాయి. మరోవైపు సైన్యంతోనూ పోరాడుతున్నాయి. దీనితో ఎప్పుడు, ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజలను వెంటాడుతున్నది. లక్షలాది మంది ప్రజల వలసలతో పోర్ట్ ఔ ప్రిన్స్ నిర్మానుష్యంగా మారుతున్నది.



# ఫిలిప్పీన్స్‌లో రాజకీయ సంక్షోభం!



**మనీలా :** ఫిలిప్పీన్స్‌లో రాజకీయ సంక్షోభం తప్పని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యా కార్యదర్శిగా, తిరుగుబాటు నిరోధక సంస్థ చీఫ్‌గా వ్యవహరిస్తున్న దేశ వైస్ ప్రెసిడెంట్ సారా డ్యూటెర్టే తన పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌తో కుదుర్చుకున్న పొత్తు ఇక ముందు కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. బాలలపై వేధింపులు ఆరోపణలపై మత గురువులను అరెస్టు చేయడం, సరిహద్దు వివాదాలపై చైనాతో సరైన రీతిలో చర్చలు జరపకపోవడం వంటి అంశాలపై ఇరువురి మధ్య విభేదాలు తలెత్తినట్టు సమాచారం. కాగా, తన పదవులకు రాజీనామా చేసినప్పటికీ, వైస్ ప్రెసిడెంట్‌గా డ్యూటెర్టే కొనసాగనున్నారు. ఆమె సమర్పించిన రాజీనామా లేఖను, అధ్యక్షుడు మార్కోస్ జూనియర్ ఆమోదించినట్టు కమ్యునికేషన్స్ కార్యదిర్శ చెలోయ్ గరాఫిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలావుంటే, 46 ఏళ్ల డ్యూటెర్టే తన రాజీనామాకు ఎలాంటి కారణాలను ప్రస్తావించలేదు. కానీ, ఆమె తండ్రి, ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టేకు మార్కోస్ జూనియర్‌తో ఉన్న విభేదాలు కూడా ఆమె రాజీనామాకు కారణమని అంటున్నారు. 2022 ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన ఆమె భారీ మెజారిటీతో గెలిచింది. అటు మార్కోస్ కుటుంబం, ఇటు డ్యూటెర్టే కుటుంబం ఫిలిప్పీన్స్ రాజకీయాలను దశాబ్దాలుగా శాసిస్తున్నాయి. సహజంగానే ఈ రెండు కుటుంబాల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరాటం, రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తన పదవులకు రాజీనామా చేసిన డ్యూటెర్టే, ఉపాధ్యక్షురాలిగా కొనసాగాలని నిర్ణయించుకోవడం ఆమె రాజకీయ ఎత్తుగడలో భాగమని అంటున్నారు. ఏదిఏమైనా ప్రస్తుత పరిస్థితులు ఫిలిప్పీన్స్‌లో రాజకీయ సంక్షోభానికి నాందీవాచకంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అడకత్తెరలో నెతన్యాహు

### ఇజ్రాయెల్ ప్రభుత్వం, సైన్యం మధ్య పెరుగుతున్న అంతరం



డానియల్ హగారీ





బెంజిమిన్ నెతన్యాహు

**జెరుసలేం :** ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గాజాలో హమాస్ ఏరివేత పేరుతో నెతన్యాహు యుద్ధాన్ని ప్రకటించి ఎనిమిది నెలలు పూర్తయ్యాయి. తొమ్మిదో నెల గడుస్తున్నప్పటికీ, ఇంత వరకూ ఎలాంటి ఫలితం దక్కలేదు. మారణకాండను నిలిపివేయాలని, చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని అంతర్జాతీయ సమాజం పదేపదే డిమాండ్ చేస్తున్నది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు స్పష్టమైన సూచనలు చేశారు. తాజాగా కాల్పుల విరమణను ప్రకటించి, గాజా ప్రజలకు కనీస సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు. కానీ, నెతన్యాహు తన పట్టు విడువ లేదు. ఈ ప్రవర్తన సహజంగానే అమెరికాను ఆగ్రహానికి గురి చేసింది. ఒకవైపు అమెరికా దూరమయ్యే పరిస్థితి కనిపిస్తుండగా, మరోవైపు సైన్యం నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తం కావడం నెతన్యాహును ఆందోళనకు గురి చేస్తున్న అంశం. చానెల్ 13 టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో, హమాస్‌ను పాలస్తీనా ప్రజల నుంచి దూరం చేయడం అసాధ్యమని మిలటరీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న రీర్ అడ్మిరల్ డానియల్ హగారీ స్పష్టం చేశారు. హమాస్ అనేది ఒక భావమని, ప్రతి పాలస్తీనియుడిలోనూ ఉంటుందని వ్యాఖ్యానించారు. హమాస్‌ను నిర్మూలిస్తామనడం ప్రజల కళ్లలో మట్టి కొట్టడమేనంటూ, పరోక్షంగా నెతన్యాహు తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఇలావుంటే, యుద్ధానంతరం చేపట్టాల్సిన చర్యలపై ఇప్పటి వరకూ స్పష్టత లేకపోవడం గాజాలో యుద్ధ భూమిలోని ఇజ్రాయెల్ సైనికులను అసంతృప్తికి గురి చేస్తున్నది. అంతేగాక, యుద్ధం మొదలై ఎనిమిది పూర్తయినప్పటికీ, ఇంత వరకూ సాధించింది ఏమిటనేది ప్రశ్నార్థంగా మారింది. హమాస్ ఏరివేతే ప్రధాన లక్ష్యమని, అప్పటి వరకూ యుద్ధం కొనసాగుతుందని నెతన్యాహు స్పష్టం చేయగా, హమాస్ భావనను పాలస్తీనియన్ల నుంచి విడదీయడం అసాధ్యమని హగారీ తేల్చిచెప్పారు. ఈ ప్రకటనలు, ఇజ్రాయెల్ ప్రభుత్వం, సైన్యం మధ్య అంతరాలు పెరుగుతున్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ సమాజం కోరుతున్నట్టు కాల్పుల విరమణను ప్రకటించడం ద్వారా, గాజా పౌరులకు ఆహారం, నీరు, మందులు వంటి అత్యవసరాలు అందేందుకు మార్గం కల్పించడం నెతన్యాహు ముందున్న ఏకైక మార్గం. ఇప్పటికీ తన సొంత మంత్రివర్గంలోనే నిరసనలు, విమర్శలు ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ ప్రధానికి త్వరలోనే సైన్యం నుంచి కూడా వ్యతిరేకత తప్పదు. పరిస్థితి విషమించక ముందే జాగ్రత్త పడితేనే నెతన్యాహుకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది.

## ఇడి సోదాలు (మొదటి పేజీ తరువాయి)

ఈ అక్రమాలపై విచారణకు సంగారెడ్డి ఆర్డీఓ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీలో అక్రమాలు జరిగింది నిజమేనని తేల్చడంతో ఎమ్మెల్య సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు . 20 రోజులు సంగారెడ్డి జైల్లో ఉన్న ఆయన బెయిల్ పై బయటకు వచ్చారు. మైనింగ్ అధికారులు అనధికారిక మైనింగ్ చేసినందుకు గాను క్రషర్ యాజమాన్యానికి రూ. 341కోట్ల పైన పెనాల్టీ ని విధించారు. దానికి తోడు రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు రావాడంతో పాటు అక్రమ మైనింగ్ పై పలు పిర్యాదుల నేఫథ్యంలో ఈడీ అధికారులు ఎమ్మెల్యే ఆయన బంధువుల నివాసాలతో పాటు ఆయన కార్యాలయాలయల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సోదాల్లో ప్రధానంగా అక్రమ మైనింగ్ వ్యవహారంతో పాటు బినామీ పేర్లపై పెట్టుబడుల గురించి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాలు పూర్తియితేనే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అతని సోదరుని ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తుండడంతో బీఆర్ఎస్ శ్రేణులు వారి అభిమానులు అందోళన చెందుతున్నారు. ఈడీ సోదాలతో పటాన్ చెరు నియోజక వర్గంలో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చర్చనీ యాంశమైంది.

## బొగ్గు బ్లాకులు (మొదటి పేజీ తరువాయి)

వేలం పాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకుని సింగరేణిని పక్కకు పెట్టిన బిఆర్ఎస్ నాయకులు ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం, సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా సహకరించారని భట్టి ఆరోపించారు. తెలంగాణలో వేలం పాటలో పాల్గొనకుండా ఒడిశాలో వేలం పాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనా మానుకోవాలని వారి పాలనలో సింగరేణి విధ్వంసానికి గురైందని కొత్త గనులు రాకపోగా పాత గనులు మూతపడ్డాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. సింగరేణి పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో బొగ్గు శాఖ మంత్రిని కలిశానని మరల ఇప్పుడు బొగ్గు శాఖ మంత్రితో పాటు ప్రధానిని కలవడానికి కూడా సిద్దంగా ఉన్నామన్నారు. తెలంగాణ బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రధానికి వినతి పత్రం సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## దేశానికి వడదెబ్బ (మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నామని అధికార వర్గాలు వెల్లడించాయి. జూన్ 18న ఒక్కరోజే వడదెబ్బకు ఎనిమిది మంది చనిపోగా, 19న నలుగురు మృతి చెందినట్లు తెలిపాయి. మరో వైపు భానుడి ప్రతాపానికి దేశ రాజధాని ఢిల్లీ విలవిల్లాడుతోంది. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జూన్ 11–19 మధ్యలో వడదెబ్బ కారణంగా 192 మంది నిరాశ్రయులు మృత్యువాత పడినట్లు 'సెంటర్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్ (సిహెచ్‌డి)' అనే స్వచ్ఛంద సంస్థ వెల్లడించింది. దీన్ని అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఈ క్రమంలోనే గడిచిన 48 గంటల్లో 50 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే, వారంతా ఎండ వేడిమి కారణంగా చనిపోయారా? అనే విషయంపై స్పష్టత లేదన్నారు. వడదెబ్బ కారణంగా ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో ఢిల్లీలోని సప్దర్‌జంగ్ ఆసుపత్రిలో 33 మంది చేరగా.. అందులో 13 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో 22 మంది చేరగా, నలుగురు మృతి చెందారు. ఎల్ఎన్‌జెపిలో 17 మంది చేరగా, ఐదుగురు చనిపోయారు. మొత్తంగా ఒక్కరోజులోనే సప్దర్‌జంగ్‌తోపాటు ఆర్ఎంఎల్, ఎల్ఎన్‌జెపి ఆసుపత్రుల్లో కలిపి 22 మరణాలు నమోదయ్యాయి. వడదెబ్బ మరణాల నేపథ్యంలో.. ఈ రకమైన బాధితులకు ఆసుపత్రులు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆరోగ్యశాఖ అన్నిరాష్ట్రాలకు అడ్వైజరీ జారీ చేసింది. అంతేకాకుండా వడదెబ్బ బాధితులు, మరణాల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించింది.

# కొత్త ప్రాజెక్ట్‌లు తీసుకురావాల్సిన కిషన్ రెడ్డి.. గనులను విక్రయిస్తున్నారు!

### 8 సీట్లు గెలిపించినందుకు బిజెపి రిటర్న్ గిఫ్ట్ ఇదేనా? : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కొత్తగా కేంద్రమంత్రి అయితే రాష్ట్రానికి ఏమైనా కొత్త ప్రాజెక్టులు తీసుకొస్తారని, కానీ కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని గనులను అమ్ముతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఎద్దేవా చేశారు. ప్రజలు బిజెపికి రాష్ట్రంలో 8 ఎంపి సీట్లను గెలిపిస్తే, ఆ పార్టీ ప్రజలకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ (సింగరేణి గనుల వేలం) ఇదేనా? అని నిలదీశారు. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రధాని మోదీకి లేఖ రాశారని, ఇప్పుడు ఎందుకు రాజీ పడుతున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో 16ఎంపి సీట్లు వచ్చిన టిడిపి విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణను కాకుండా ఆపగలిగిందన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు జి.జగదీష్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి కెటిఆర్ మాట్లాడుతూ మన బొగ్గు గనులను దుర్మార్గంగా వేలం బోయబోతున్నారని, గతంలోనే వేలం పాట ద్వారా గనులు కేటాయించవద్దని కెసిఆర్ కేంద్రానికి ఉత్తరం రాశారని గుర్తు చేశారు. ఒడిశా లో రెండు లిగ్నైట్ గనులను బిజెపి ప్రభుత్వమే ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిందని, గుజరాత్‌లోనూ రెండు పబ్లిక్ అండర్ సంస్థలకు 2015సంవత్సరంలో ఐదు కోల్ బ్లాక్‌లను కేటాయించారని వివరించారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై అభ్యంతరం వ్యక్తంచేస్తే ఎటువంటి వేలం లేకుండా లిగ్‌మెట్ గనులను కేటాయించారని, కానీ తెలంగాణలో మాత్రం సింగరేణికి ఎందుకు గనులకు కేటాయించటం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసే పెద్ద కుట్ర దాగి ఉన్నదన్నారు. దీనిపై తమ భవిష్యత్ కార్యాచరణను రెండు, మూడో రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. నష్టాల పేరుతో వైజాగ్ స్టీల్ ఎలా ప్రైవేటీకరణ చేద్దామనుకున్నారో,అలాగే సింగరేణిని ప్రైవేటీకరణ చేద్దామనుకుంటున్నారని,సింగరేణిని కూడా ప్రైవేటీకరణ చేసేందుకే గనులు కేటాయించకుండా వేలం పెడుతున్నారని విమర్శించారు. సింగరేణి గనుల వేలం పాటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పాల్గొంటుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తమ మెడ మీద కత్తి పెట్టినప్పటికీ తాము వేలం జరగనివ్వకుండా అడ్డుకున్నామన్నారు. బిజెపి నిర్ణయానికి సిఎం, డిప్యూటీ సిఎం ఎందుకు వంత పాడుతున్నారన్నారు. గతంలో తాము పోరాటాలు చేసి సింగరేణిని కాపాడుకున్నామని, ఇప్పుడు కూడా సింగరేణిని మళ్లీ కాపాడేది బిఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. రాబోయే ది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు వేలంలో పాల్గొన్న ప్రైవేటు కంపెనీలను కెటిఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్,బిజెపికి చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నప్పటికీ ఆ రెండు పార్టీలు కలిసి సింగరేణిని ఖతం చేసేందుకు కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు.

## ఆపలేరా? (మొదటి పేజీ తరువాయి)

పట్టించుకోవడం లేదని, దీని వల్ల లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడు కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందని, అయితే ప్రధానమంత్రి పని చేయడం చాలా కష్టమన్నారు. ఆయన భౌతికంగా చాలా కుంగిపోయారన్నారు. అంగవైకల్యం కారణంగా ప్రధాని మౌనం దాల్చుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను భయపెట్టి ప్రభుత్వాన్ని నడపాలన్నదే మోదీ ఆలోచన అని, అయితే ఇప్పుడు ప్రజలు ఆయనకు భయపడడం లేదన్నారు. పేపర్ లీకేజీలకు ప్రధాన కారణం విద్యాసంస్థలను బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ స్వాధీనం చేసుకోవడమేనని, దాన్ని తిప్పికొడితే తప్ప పేపర్ లీక్‌లు ఆగవని అన్నారు. ప్రధాని మోదీ ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్–గాజా యుద్ధాన్ని నిలిపివేశారని చెబుతున్నారని, అయితే ఆయన పరీక్ష పేపర్ లీక్‌లను ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు. తన భారత్ జోడో న్యాయ్ యాత్రలో వేలాది మంది పేపర్ లీక్‌లపై ఫిర్యాదు చేశారని ఆయన పేర్కొన్నారు. పరీక్షా పేపర్ లీకేజీపై ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. 'వైస్ ఛాన్సలర్ల నియామకాలు ప్రతిభ ఆధారంగా జరగడం లేదు. స్వతంత్ర విద్యావ్యవస్థ ధ్వంసమైంది. ఇలాంటి పరిణామాలకు కారకులైన వారికి శిక్ష పడాలి. ఈ పరిస్థితి మారనంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇది దేశ వ్యతిరేక చర్య. ఈ అవకతవకలను మేం పార్లమెంట్‌లో లేవనెత్తుతాం'' అని రాహుల్ వెల్లడించారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి క్లీన్ చిట్ ఇవ్వడాన్ని తప్పుపట్టారు. తాము ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నామో ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు.

**యుజిసి నెట్ పరీక్ష రద్దుపై ఆగ్రహం**

ఇదిలా ఉండగా, యుజిసి నెట్ పరీక్షను రద్దు చేయడంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై (ఎన్‌టిఎ) ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని ఎన్‌టిఎ, కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టాయి. పరీక్ష నిర్వహించిన మరుసటి రోజే యుజిసి నెట్‌ను కేంద్రం రద్దు చేసిన విషయం తెలిసిందే. దేశంలో పరీక్షా విధానం పూర్తిగా ధ్వంసమైందని, విద్యార్థుల జీవితాలు నాశనమయ్యాయని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాకెత్ గోఖలే మండిపడ్డారు. దీనికి ఎన్‌టిఎ సహకరించిందని ఆరోపించారు. ఎన్నికల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఇద్దరినీ బర్తరఫ్ చేయాలని టిఎంసి ఎంపి డిమాండ్ చేశారు. 'అసమర్థ విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమైనప్పటికీ మళ్లీ ఆయనకు మంత్రి పదవిచ్చారన్నారు. రైల్వే మంత్రిగా ఉన్న అశ్విని వైష్ణవ్ విషయంలోనూ అదే జరిగిందని, వారిని వెంటనే బర్తరఫ్ చేయాలి' అని అన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తోందని సిపిఐ(ఎం) సామాజిక మాధ్యంలో ఆరోపించింది. మొదటగా సియుఇటిలో వైరుధ్యాలు ఏర్పడ్డాయని, ఆ తరువాత నీట్ కుంభకోణం, ఇప్పుడు యుజిసి నెట్‌ను రద్దు చేశారని విమర్శించింది. నీట్ పరీక్షను కూడా రద్దు చేయాలని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) ఎంపి మనోజ్ ఝా అన్నారు. పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇర్ధారణ అయిందని, తక్షణే పరీక్షను రద్దు చేయాలని, ఎన్‌టిఎ ఒక మోసం అని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.

# నామమాత్రపు ధరలు పెంచి చేతులు దులుపుకున్న కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,183 నుండి 2024లో రూ.2,300 లకు పెంచారని, పెంపుదల కేవలం రూ.117 మాత్ర మే (5.35 శాతం) నని ఆమెతెలిపారు. కందులకు, పత్తికి, వేరుశెనగకు అతి నామమాత్రంగా ధరలు పెంచారన్నారు. ప్రస్తుతం రైతు ఉత్పత్తులకు తక్కువ ధరలు ఉండగా, వినియోగదారులు మార్కెట్లో విపరీతమైన అధిక ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు సామాన్యులకు అందుబాటులో లేని ఈ ధర విధానాలను కేంద్ర ప్రభుత్వం బరితెగించి కొనసాగిస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడి ఖర్చులకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించినట్లు అబద్ధ ప్రచారాలకు పూనుకున్నారన్నారు. మరోవైపు పప్పులు, నూనెలను దిగుమతి చేసుకోటానికి 20 బిలియన్ల డాలర్ల డబ్బును ఖర్చు పెట్టడానికి కేంద్ర పాలకులు సుముఖంగా ఉందని, ఈ డబ్బులో 40శాతం డబ్బును పప్పుల, నూనెల ఉత్పత్తికి ఉపయోగించటానికి రైతులకు సహా యం చేయాలని ఆమె సూచించారు. డాక్టర్ స్వా మినాథన్‌కు భారతరత్న బిరుదుని ఇచ్చి గౌరవించిన పాలకులకు ఆయన సూచనలను అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.

**రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి:**

రైతు భరోసా 15 ఎకరాలు ఉన్న రైతులకు వర్తింపజేయాలని, రుణమాఫీ ఏకకాలంలో చేసి బ్యాంకులలో రైతుల ఖాతాలో ఉ న్న రుణాలను ప్రభుత్వ ఖాతాలోకి మార్చుకుని రైతులు కొత్తగా రుణాలు పొందటానికి వీలు క ల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హే మంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఒక లేఖను రాశారు. సచివాలయంలో శుక్రవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా, రుణమాఫీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసిన నేపథ్యంలో రైతు భరో సా, రుణమాఫీ, కౌలు రైతుల గుర్తింపు, పంటల బీమా పథకం తదితర అంశాలపై రైతు సంఘం సూచనలను వారు లేఖలో తెలిపారు. కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవటానికి రెండు వారాల సమయాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలని, దరఖాస్తులను స్వీకరించిన తర్వాత వ్యవసాయ శాఖ అధికారులు (మండల వ్యవసాయ శాఖ అధికారి) భూ యజమానిని విచారించి, గ్రామ సభలలో కౌలు రైతులను గుర్తించాలని, 2011 భూ అధీకృత రైతుల చట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు. రైతు భరోసా ఇతరత్రా ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలను కౌలు రైతులకు వర్తింప చేయడానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, 2011 చట్టం పట్ల రైతులలో ఉన్న భయ ఆందోళనలను తొలగించటానికి విస్తృతంగా ప్రచారం చేయాలని, పంటల బీమా పథకాన్ని రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసి అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఇబ్బందులు రానివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా సాగైన పంటల వివరాలు, ఎరువుల నిల్వలు, తదితర అంశాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు. జూన్19 నాటికి 47.50లక్షల ఎకరాల్లో పంట సాగు : అధికారులు

జూన్ 19నాటికి 17.50లక్షల ఎకరాలలో వివిధ పంటలు సాగు కాగా, ఇందులో అత్యధికంగా పత్తి 15,60,677 ఎకరాలు, కంది పంట 76,000 ఎకరాలలో సాగైందని అధికారులు వివరించారు. రానున్న వారం రోజులలో వరి నార్లు పోసుకోవడం, దుక్కులు పూర్తి కావడంతో ఆరుతడి పంటలు విత్తుకోవడం ఊపందుకుంటాయని మంత్రికి అధికారులు వివరించారు. అదేవిధంగా వానాకాలం 2024కు సంబంధించి రాష్ట్రానికి 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 2.40 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపి, 10.00 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎంఒపిలను కేంద్రప్రభుత్వం కేటాయించిందన్నారు. జులై చివరి నాటికి 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 8.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 1.57 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపికి గాను 1.47 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపి, 1.30 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులకు గాను 5.37 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎంఒపికి గాను 0.26 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులోకి తెచ్చామని మంత్రికి అధికారులు వివరించారు. వీటిలో 1.07 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.54 లక్షల మెట్రిక్ టన్నుల డిఎపి, 1.06 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులను ఇప్పటి వరకు రైతులు కొనుగోలు చేశారని తెలిపారు.

**ఆగస్టు వరకు సరిపోను ఎరువుల పంపించం: కేంద్ర మంత్రికి తుమ్మల లేఖ**

రాష్ట్ర రైతాంగాన్ని అగస్టు వరకు సరిసోను ఎరువుల నిల్వను తక్షణమే సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు ,ఎరువుల మంత్రిత్వశాఖ మంత్రి జె.పి. నడ్డాకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన కేంద్ర మంతికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో వానాకాల పంటకాలము ముందుగా ఆరంభకావడంతో, దానికి తగ్గట్లు రాష్ట్ర ప్రభుత్వము వచ్చే రెండు నెలలకు సరిపడా ఎరువులను ముందుగానే తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర కేటాయింపుల ప్రకారం, ఆగస్టు నెల వరకు కేటాయించిన డి.ఎ.పిఇతర ఎరువులను వెంటనే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా లేఖ ద్వారా కేంద్ర మంత్రికివిజ్ఞప్తి చేశారు.

ప్రజాపక్షం

శుక్రవారం, జూన్ 21

# దక్షిణాఫ్రికాలో సంకీర్ణం

ఒకటైన దక్షిణాఫ్రికాలో 30 ఏళ్లలో తొలిసారి సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరుతున్నది. దేశాధ్యక్షునిగా సిరిల్ రామఫోసా బుధవారం అడ్మిసిస్ట్రేటివ్ రాజాధాని ప్రిటోరీయాలో జరిగిన ఉత్సవంలో రెండవ, చివరి పదవీకాలానికి ప్రమాణస్వీకారం చేశారు. మైనారిటీ తెల్ల జాతివారి జాత్యహంకారం, వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం గాంధీయ మార్గంలో పోరాడిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) 1994లో విజయం సాధించింది. జాతివివక్ష అంతమైన తదుపరి తొలి ఎన్నికల్లో నల్లజాతి విముక్తి యోధుడు నెల్సన్ మండేలా దాదాపు 30 ఏళ్ల కారాగార వాసం తదుపరి తొలి నల్లజాతి అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఈ మూడు దశాబ్దాలుగా ఎఎన్‌సి పరిపాలన సాగిస్తోంది. దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీ ఎఎన్‌సిలో అంతర్భాగంగా పనిచేస్తోంది. దేశాధ్యక్షునికి రెండు పదవీకాలాల పరిమితి ఉంది. మండేలా అనంతరం ఎఎన్‌సి నుండి ఎన్నికైన దేశాధ్యక్షుల్లో ముఖ్యంగా గత అధ్యక్షుడు జాకబ్ జుమా అవినీతి చక్రవర్తిగా నిందలపాలైనాడు. 2019 ఎన్నికల్లో రామఫోసా తొలిసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యేసరికే దేశం దారిద్యం, నిరుద్యోగం పెరుగుదల వంటి సమస్యలతో సతమతమవుతోంది. కాబట్టి గత మే 29న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎఎన్‌సి మెజారిటీ పొందలేకపోయింది. 400 స్థానాలుగల జాతీయ అసెంబ్లీ (పార్లమెంటు)లో అది 40 శాతం ఓట్లతో 159 సీట్లు గెలుచుకుంది. ప్రధాన ప్రతిపక్షపార్టీ డెమొక్రటిక్ అలయెన్స్ (డిఎ) 21.81 శాతం ఓట్లతో 87 సీట్లు పొందింది. అధ్యక్షపదవిపై రాజకీయ పార్టీల మధ్య చర్చోపచర్చల మీదట రెండవ అతిపెద్ద (ప్రతిపక్షం) పార్టీ అయిన డిఎ, మరికొన్ని చిన్న పార్టీల మద్దతుతో అధ్యక్షునిగా ఎన్నికైన రామఫోసా తొలి సంకీర్ణ ప్రభుత్వ అధ్యక్షునిగా బుధవారం పదవీ ప్రమాణం స్వీకరించారు. దీన్ని దక్షిణాఫ్రికాకు నవశకంగా అభివర్ణిస్తూ తమ ప్రభుత్వాన్ని జాతీయ ప్రభుత్వంగా ప్రకటించారు.1994లో మండేలాకు ఏకపక్ష మెజారిటీ ఉన్నా జాతీయ ప్రభుత్వం కోసం ఆయన విజ్ఞప్తిని ప్రతిపక్షాలు అంగీకరించలేదు. జాతివివక్ష అంతమైన తదుపరి చాలా కాలం ప్రధాన ప్రతిపక్షపార్టీగా పనిచేస్తూ ఎఎన్‌సిని అతితీవ్రంగా విమర్శిస్తూ వచ్చిన శ్వేతజాతీయుల పార్టీ, ప్రస్తుత సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామికావటం విశేషం. మాజీ అధ్యక్షుడు జాకబ్‌జుమా ఎం.కె.పార్టీ 14.58 శాతం ఓట్లతో 58 సీట్లు పొందింది.

అయితే సంకీర్ణంలో భాగస్వామి కావటానికి ఆయన నిరాకరించారు. అధ్యక్ష ఎన్నిక గడువుకు కొద్ది గంటలముందు నాటకీయంగా సంకీర్ణ ఒప్పందం కుదిరింది. 400 స్థానాలు గల పార్లమెంటులో 71 ఏళ్ల రామఫోసాకు 283 ఓట్లు లభించగా, అతివాదుల 'ఆర్థిక విముక్తి యోధుల' పార్టీ (ఇఎఫ్ఎఫ్) అభ్యర్థి జూలియస్ మలేమాకు44 ఓట్లు లభించాయి. అంతర్జాతీయంగా రాజకీయాలు సంక్షోభ భరితంగా ఉన్నాయి. 27 దేశాల యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లో పచ్చిమితవాదులు మెజారిటీ సాధించారు. ఆ ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో పచ్చిమితవాదులు ఆధిక్యత సాధించటంతో అధ్యక్షుడు మాక్రాన్ తమ అధిక్యత స్థిరపరుచుకునేందుకు రెండేళ్ల ముందే సార్వత్రిక ఎన్నికలు ఆదేశించారు. ఆర్థిక–రాజకీయ సంక్షోభాలతో ఇంగ్లండ్ జూలై 4న ముందస్తు ఎన్నికలకు వెళుతోంది. మన దేశంలో మోదీ బిజెపి ప్రభుత్వానికి చావుతప్పి కన్ను లొట్టపోయిన చందంగా ఏకపక్ష ఆధిపత్యంపోయి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఈ పరిణామాలకు ప్రధానకారణం పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో ఉంది. ప్రజల సమస్యలు పరిష్కరించటంలో వారి జీవితాలు మెరుగుపరచటంలో పాలకపార్టీలు ఘోరంగా విఫలమవుతున్నాయి. అందువల్ల ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా ఓటు చేస్తున్నారు. అయితే పెట్టుబడిదారీ వర్గ పాలనలో–ప్రపంచ దేశాల్లో ఎక్కడైనా సరే సంక్షోభాల చక్రగతి కొనసాగుతూనే ఉంటుంది. 2008లో అమెరికాలో బద్దలైన ద్రవ్యసంక్షోభం నుండి ఉత్పన్నమైన ఆర్థిక సంక్షోభం ఇంకనూ తన ప్రభావం కొనసాగిస్తూనే ఉంది.

## పంట ఎంఎస్‌పిలను పెంచడానికి హోల్ సేల్ ధర సూచికను లింక్ చేయండి




మోదీ అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో కేంద్ర మంత్రివర్గం 14 పంటలకు కొత్త మద్దతు (ఎంఎస్‌పి పెంపునకు ధర సూచిక ప్రకారం) ప్రకటించింది. పెంపు చాలా తక్కువగా, 5 నుండి 7 శాతం మధ్య ఉంది (అవిశాలు మరియు రాగి మినహా) పెరిగిన సాగు వ్యయాన్ని ప్రతిబింబించడం లేదు. ఉదాహరణకు వరి ధర క్వింటాల్‌కు కేవలం రూ.550 మాత్రమే పెరిగింది. ప్రధాన ఖరీఫ్ పంట అయిన వరి ఎంఎస్‌పి 2023లో రూ. 2,183 నుండి 2024లో క్వింటాల్‌కు రూ. 2,300కి ₹117 పెంచబడింది. పెంపు కేవలం 5.3% మాత్రమే. మరో పంట కందులు రిటైల్ కిరానా దుకాణాల్లో కిలో రూ. 240కి విక్రయిస్తున్నారు, కొత్త ఎంఎస్‌పి ల ప్రకారం రైతులకు కిలోగ్రాముకు రూ. 75 మాత్రమే (కేవలం 7.3% పెరుగుదల). నూనె గింజల పంట అవిశాలు మరియు రాగులు (వరుసగా 12.7%, 11.5) పెరిగాయి.స్వావలంబనను ప్రోత్సహించడానికి పప్పుధాన్యాలు మరియు నూనె గింజలకు ఎంఎస్‌పిల పెరుగుదల గురించి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవానికి అవిశాలు మినహా అన్నీ పంటల్లో మద్దతు ధర చాలా తక్కువగా ఉంది. కొత్త ఎంఎస్‌పిలు సాగు ఖర్చులకు కూడా సరిపోవడం లేదు. 2023లో వినియోగంలో దాదాపు 14% దిగుమతి, 2022–23లో 2.53 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలు 46.5 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నాము. దాదాపు $3.74 బిలియన్లు (2022లో $1.94 బిలియన్లు) చెల్లించాము. నూనె గింజల్లో కూడా వినియోగంలో 28 శాతం కొరత ఉంది. ప్రభుత్వం 18.0 బిలియన్ డాలర్లు చెల్లించి 120 లక్షల టన్నుల ఆయిల్ పామ్, సన్‌ఫ్లవర్ మరియు ఇతర నూనెలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంది. ఉక్రెయిన్ మరియు రష్యాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఈ సంవత్సరం బిల్లు 20.0 బిలియన్లు డాలర్లు కానుంది. దిగుమతులపై భారీ వ్యయం చేసే బదులు, ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం సరైన పంట మద్దతు ధరలను అందించడం ద్వారా మన ప్రభుత్వం కేవలం సగం మొత్తాన్ని మన రైతులకు చెల్లించవచ్చు. చాలా వరకు పప్పుధాన్యాలు, నూనెగింజలు పేద చిన్న రైతులు వర్షాధార పరిస్థితులలో సాగు చేస్తారు కాబట్టి ధరల పెరుగుదల గ్రామీణ కష్టాల నుండి వారికి ఉపశమనం కలిగిస్తుంది.

### పెరిగిన సాగు ఖర్చులు

ఉత్పత్తి వ్యయంలో 50% అదనంగా చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది పచ్చి అబద్ధం. 2014 24 మధ్యకాలంలో డిఎపి, డీజిల్, పత్తి విత్తనాలు, రవాణా చార్జీలు వంటి ఇన్‌పుట్‌ల ధరలు మూడు రెట్లు పెరిగాయి. అయినప్పటికీ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ సిపిసిఎ, ఎంఎస్‌పిల గణన కోసం సాగు ఖర్చు కోసం 2011–12ని ఆధార సంవత్సరంగా పరిగణిస్తుంది. బదులుగా, ప్రస్తుత సీజన్ ఎంఎస్‌పిలను లెక్కించడానికి ప్రభుత్వం గత సంవత్సరం ఇన్‌పుట్ ఖర్చులను ప్రాతిపదికగా పరిగణించాలి. అంతేకాకుండా, కుటుంబ శ్రమభాగం చాలా లోపభూయిష్టంగా ఉంది. 2.4 ఎకరాల కౌలు మరియు చిన్న రైతులు 84% మంది వున్నారు.

వారి కుటుంబాలు తెల్లవారి నుండే పొలాల్లో శ్రమిస్తారు, సాగు ఖర్చులలో 30% వరకు శ్రమ చేస్తారు. కానీ దీనికీ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.125 మాత్రమే చెల్లించింది. వాస్తవానికి పంట సీజన్‌లో వరి ఉత్పత్తి క్వింటాల్‌కు కుటుంబ కార్మికుల శ్రమ భాగం దాదాపు రూ.700 అవుతుంది 'కొత్త ఎంఎస్‌పిలను శాస్త్రీయంగా (సి2 +50) గణించాలి, మునుపటి సీజన్ సాగు ఖర్చులను ప్రాతిపదికగా తీసుకోవాలి 'పంట ఎంఎస్‌పి ల పెంపును డబ్ల్యూపిఐ (హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్)కి లింక్ చేయాలి 'ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు వంటి ఇన్‌పుట్‌లపై జిఎస్‌టి ని తీసివేయాలి. ఎరువులు, డీజిల్, క్రిమిసంహారకాలు ధరలపై సీలింగు విధించాలి 'మార్కెట్లలో ప్రకటించిన ఎంఎస్‌పి ల హామీ చెల్లింపు కోసం చట్టాన్ని తీసుకురావాలి

**డాక్టర్ సోమ మర్ల**

# ఎన్నికల తీర్పు.. ఒక ముందడుగు

2024 సార్వత్రిక ఎన్నికల తీర్పు ప్రత్యేకంగా చెప్పుకోదగింది. తాము ప్రజాస్వామ్యానికీ రాజ్యాంగానికీ ఎంత విలువ ఇస్తామో ఈ తీర్పు ద్వారా ప్రజలు చాటి చెప్పారు. 2014లోనూ 2019లోనూ పరిపూర్ణ ఆధిక్యత తెచ్చుకున్న బిజెపికి ఈసారి ప్రజలు ఆ అవకాశం నిరాకరించారు. 303 స్థానాలున్న బిజెపి సీట్ల సంఖ్య ఈసారి 240కి పడిపోయింది. అంటే 21 శాతం తగ్గింది. ఎన్.డి.ఎకు 292, 'ఇండియా' వేదికకు 234 స్థానాలు వచ్చాయి. మోదీ పదేళ్ల పాలన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ పాలన మొత్తం లక్షణం నియంతృత్వ పోకడలతో హిందూత్వ మతతత్వ ఎజెండాను అమలు జరిగింది. రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి అంగమూ దిగ్బంధానికి గురైంది. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట పెట్టుకోవడానికి దారితీసింది. ఎన్నికల సన్నాహక దశలోనే ఇది ప్రతిబింబించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా పెట్టుకుని దాడి చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు జైళ్ల పాలయ్యారు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) వంటి రాజకీయ పక్షాలపై కక్ష సాధింపు సాగింది. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షానికి సమాన అవకాశం లేకుండా పోయింది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ శోచనీయమైన పాత్ర పోషించింది. వెన్నెముక లేని కమిషనర్లతో నియమించబడిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి ఘోర ఉల్లంఘనలను శిక్షించడంలో గట్టిగా నిలబడలేక విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగాలలో ముస్లింలపై విషం కక్కుతున్నా హద్దు అపూ లేకపోయింది. పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కలను క్రోడీకరించడంలో పారదర్శకత చూపించలేక అనవసర సందేహాలకూ తావిచ్చింది. ఈ కీలక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతకు విఘాతమేర్పడింది. కార్పొరేట్ మీడియావరణాన్ని పూర్తిగా బిజెపి గుత్తాధిపత్యంలోకి తెచ్చేసుకుంది. సోషల్ మీడియాలోనూ భారీ వనరులు గుమ్మరించింది. ప్రచారంలోనూ ఓటర్లకు పంచిపెట్టడం కోసమూ వేల కోట్లు వెచ్చించింది. ఈ మొత్తం ప్రచారంలో మోదీ, ఆయన హంగుదార్లు 'ఇండియా' వేదికలోని పార్టీల పట్ల బెదిరింపులూ మోసగింపు ఎత్తుగడలకు పాల్పడ్డారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలోనే 'ఇండియా' వేదిక పార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహించవలసి వచ్చింది. మోడీ పచ్చి మతోన్మాద పల్లవికి వ్యతిరేకంగా ప్రతి పక్షం నిరుద్యోగం, ఉద్యోగాలు, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం వంటి అంశాలను ముందుకు తెచ్చింది. హిందూత్వ శక్తుల నుంచి ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదాలపై దృష్టి సారించేలా చేసింది. మొట్ట మొదటిసారిగా రాజ్యాంగ రక్షణ అంశం విశాల ప్రజారాశులను మరీ ముఖ్యంగా దళితులను ఆకట్టుకుంది. బిజెపి మెజార్టీ కోల్పోవడంలో ఉత్తరప్రదేశ్ దానికి తగిలిన ఎదురుదెబ్బ లో కీలకమైంది. అక్కడున్న 80 స్థానాలలోనూ గతంలో 62 వస్తే ప్రస్తుతం 33 మాత్రమే పొందగలిగింది. హిందూత్వ రాజకీయాలకు ఉత్తరప్రదేశ్ గుండెకాయలాంటిది. అయోధ్యలో రామమందిరం హిందూ దురభిమాన ఎజెండాకు ప్రతీకలాటిది. ఇవన్నీ ఉన్నా బిజెపి ఓట్లు 9 శాతం తగ్గిపోయాయి. నిరుద్యోగ సమస్య మూకుమ్మడి ప్రభావం, ధరల పెరుగుదల, రైతుల అసంతృప్తి, అగ్నివీర్ పథకంపై యువత అసంతృప్తి, పరీక్షా పత్రాల లీకేజి వంటి అంశాలే మతతత్వ సమీకరణను మించిన ప్రభావం చూపించాయి. సమాజ్‌వాది పార్టీ చాకచక్యంగా



నడిపినకుల సమీకరణ రాజకీయాలు ఇందుకు తోడైనాయి. అయోధ్యకు నెలవుగా ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించే బిజెపి సభ్యుడు ఓడిపోవడం ఓటరు ఎంత దూరమైనారో కళ్లకు కట్టే కఠోర వాస్తవంగా నిలిచింది.

### ఎగ్జిట్ ప్రహసనం:

ఏడవ చివరి దశ పోలింగ్ ముగిశాక వెల్లువగా వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎ గొప్ప విజయం సాధించబోతున్నదన్న చిత్రణ ఇచ్చాయి. సగటున చూస్తే బిజెపికి కనీసంగా 367 వస్తాయని చెప్పాయి. ప్రతిపక్షాలను డీలా పడేసి పాలక పార్టీ ఆధిపత్యానికి కొమ్ము కాయడానికి ప్రయోగించిన ఆయుధాలే ఇవి. మరింత లోతైన ఉద్దేశం మీడియా కార్పొరేట్ కూటమితో స్టాక్ మార్కెట్లో లాభాలు కొల్లగొట్టడం. దీనంతటి వల్ల ముంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో మదుపరుల పెట్టుబడి 14 లక్షల కోట్లు పెరిగింది. పార్లమెంటుతో పాటు శాసనసభ ఎన్నికలు జరిగిన ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌పి ఈ ఎన్నికల్లో అధికారం కోల్పోయాయి. అవి లోక్సభ ఎన్నికలలో దెబ్బ తినడమేగాక రాష్ట్ర ప్రభుత్వాలను పోగొట్టుకున్నాయి. ఒడిషాలోని 21లోక్‌సభ స్థానాలలో బిజెపి 20 స్థానాలు తెచ్చుకోవడమే గాక శాసనసభలోనూ మెజార్టీ తెచ్చుకుంది. మోదీ ప్రభుత్వంతో జతకట్టే లేదా వత్తాసునిచ్చే ప్రాంతీయ పార్టీలకు ఈ రెండు రాష్ట్రాలూ ఒక గుణపాఠం నేర్పుతున్నాయి. బిజెపిని గట్టిగా వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీలు డిఎంకె, సమాజ్వాదీ పార్టీ, ఆర్జేడి వంటివే నిలదొక్కుకుని మరింత బలోపేతమైనాయి. బాహుబలి బదాబదలు నరేంద్రమోదీ స్వయంగానూ బిజెపి పార్టీగానూ ఎంతో శ్రమించి పెంచిన బాహుబలి ప్రచార చిత్రాన్ని మొత్తంగా ఈ తీర్పు నేలకు దించింది. బిజెపి ఇంత గట్టి దెబ్బ తిందంటే దానికి పూర్తి కారకుడు మోదీనే. దీని వెనక అసలు కుట్రదారి బిజెపినే. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళిక కూడా మోదీకే గ్యారంటీ అని నామకరణమైంది. మోదీ చుట్టూ సృష్టించబడిన అజేయత్వం కథలు కకావికలైపోయాయి. ఎన్డీఎ మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటుతోనైనా మోదీ, అమితా బరితెగింపు పోకడలకు కళ్లెం పడుతుందని ఆశించాలి. ఎన్డీఎకు మూడింట రెండు వంతుల బలమేమీ వుండబోదు. ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి అనర్థక పథకాలను తీసుకొచ్చే ఆలోచనలు దీంతో చిన్నాభిన్నమైనట్టే. మూడో దఫా అధికారంలోకి రాగానే ఏకకాలంలో ఎన్నికల వ్యవస్థ తీసుకొస్తామని అమిత్ షా వాగ్దానం చేశారు. దానికోసం అవసరమైన అనేక రాజ్యాంగ సవరణలు తీసుకొస్తామన్న ఆయన మాట ఇక అమలు జరిగేది కాదు. 'ఇండియా' అనుభవాలు ఏమైనా నిరంతరం అప్రమత్తంగా వుండటం ఇప్పటికీ అవసరమే. ఎందుకంటే నిరంకుశ హిందూత్వ లక్షణాలు బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి జన్యుధాతువుల్లోనే ఉన్నాయి. తమ ఎజెండాను ముందుకు నెట్టడానికి ప్రత్యక్షంగా కాకపోతే రహస్యంగా మార్గాలు నిరంతరం వారు అన్వేషిస్తూనే ఉంటారు. ఈ కారణంగానే పార్లమెంటులో, అంతకంటే ముఖ్యంగా సభ వెలుపలా సమైక్య ప్రతిపక్షం పాత్ర కీలకమవుతుంది. 'ఇండియా' వేదిక పార్టీలు ఒక ఉమ్మడి వేదిక ద్వారా సమన్వయాన్ని మెరుగుపర్చుకుని పనిచేయాల్సి ఉంటుంది. 'ఇండియా' కలయిక పార్టీల కొద్ది మాసాల అనుభవాన్ని గమనిస్తే ఒక కచ్చితమైన కూటమిగా గాక విశాల వేదికగా వ్యవహరించడం ఉపయుక్తమని తేలింది. వైవిధ్యాలనూ, పరస్పరం పోలి వుండే రాజకీయ కార్యక్రమాలు, విధానాలను వేదిక ఇముడ్చుకునే వీలు ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్యతత్వానికి కట్టుబాట్లు సూత్రాలుగా పని చేయాలి. నిరంకుశ మతతత్వ ప్రమాదంపై పోరాటం ఎంత మాత్రం ముగియలేదు. వామపక్షాలు బలోపేతం కోసం 'ఇండియా' వేదిక సాధించిన విజయంలో భాగస్వాములైన సిపిఐ ఎం, వామపక్షాలు తమ తమ పార్టీల ఎన్నికల ఫలితాలను విమర్శనాత్మకంగా సమీక్షించుకోవాల్సి వుంటుంది. వామపక్షాల సీట్ల సంఖ్యలో స్వల్పమైన పెరుగుదల వచ్చింది. గత సభలో అయిదు సీట్లుండగా ఇప్పుడవి ఎనిమిదికి చేరాయి. సిపిఐ ఎం 4, సిపిఐ 2, సిపిఐ ఎంఎల్ 2 తెచ్చుకున్నాయి. కేరళలో సిపిఐ ఎం, ఎల్డీఎఫ్లు మరిన్ని సీట్లు తెచ్చుకోగలమని భావించగా వచ్చిన ఫలితాలు నిరుత్సాహపరిచేవిగా వున్నాయి. ఇందుకు కారణాలేమిటో ఆత్మవిమర్శనా పూర్వక పరిశీలన జరగాలి. లోపాలను గుర్తించాలి. రానున్న రోజుల్లో వామపక్షం మరింత బలోపేతం కావడం అత్యంత ప్రాధాన్యత గల అంశం. ఎందుకంటే హిందూత్వ కార్పొరేట్ శక్తుల కూటమిపై సమరం మరింత ఉద్ధృతం కావడం అనివార్యం.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

# 'తెలంగాణ జాతిపిత' ఆచార్య జయశంకర్

## జూన్ 21న ఆచార్య వర్ధంతి

ఒక ప్రాణి తల్లి గర్భం నుండి బయల్పడి, కనులు తెరిచింది మొదలు పుడమి తల్లి గర్భంలో తనువు చాలించే వరకు తన జాతి అస్తిత్వం ఏకైక లక్ష్యంగా జాతిని జాగృతి చేస్తూ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ, సమాజ దుఃఖాన్ని తన దుఃఖంగా మలుచుకుంటూ, ఎటువంటి ప్రలోభాలకు లొంగక ఆరు దశాబ్దాల పాటు ఉద్యమ జ్వాలను ఆరిపోనివ్వకుండా తన అక్షర స్వేదాన్ని, వాక్పటిమను ఆద్యం గా మార్చి నీళ్ల నుండి నిప్పును పుట్టించి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి ఆ జాతికి జాతిపితగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడు. అలా తెలంగాణ తల్లి గర్భశుక్తి ముక్తాఫలంగా లభించి తెలంగాణ జాతి పిత గా తెలంగాణ ప్రజల హృదయాంతరాలచే కీర్తించబడిన వ్యక్తి ఆచార్య జయశంకర్. ఆయన ఆశ ,శ్వాస ,ధ్యాస అన్నీ తెలంగాణనే . పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా తెలంగాణది అనే వాక్యాలు సరిగ్గా సరిపోయిన ఏకైక వ్యక్తి ఆచార్య జై శంకర్.

తెలంగాణ చరిత్రలో పోరాట యోధులు ఎవరి పేరు వారు లిఖించుకున్నా కానీ చరిత్ర మొదటి పుటపై యావత్ తెలంగాణ లోని నాలుగు కోట్ల ప్రజలు ముక్తలేఖినితో సువర్ణాక్షరాలతో రాసిన పేరు ఆచార్య జయశంకర్. ప్రగతిశీల, ప్రజాతంత్ర ,సామాజిక ,బహుజన వామపక్ష ఉద్యమాలను తన రెండు చేతులతో ఆహ్వానించే చైతన్యం గల కాకతీయ పోరుగడ్డ వరంగల్లు లోని అక్కంపేట లో ఉలి,బాడిస రంపపు శబ్దాల మధ్య 1934 ఆగస్టు 6న తెలంగాణ జాతిని జాగృతం చేస్తూ ఒక గొంతు శ్రీకారం చుట్టుకొని పిడికిలి బిగించింది.కాల క్రమంలో అది యావత్ తెలంగాణ పరివ్యాప్తమై మూడు తరాలుగా వేల గొంతులను సృష్టించి లక్షల పిడికిళ్లు పైకెత్తేలా చేసి జై తెలంగాణ ను రణనినాదం గా, వలసాంధ్ర పెట్టుబడి దోపిడీ వర్గానికి మరణ నినాదంగా మార్చి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను విజయపథం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ సాధనలో శిఖర ప్రాయమైన ప్రేరణగా నిలిచిన వ్యక్తి జయశంకర్ ఉండాల్సిన చోట ఘనంగా ఇంకాల్సిన చోట ద్రవంలా వీచాల్సిన చోట వాయువులా మండాల్సిన చోట నిప్పులా మండి తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి ముగ్గు పూసిన సిద్ధాంత కర్త జయశంకర్.1952లో ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమంలోనూ ,నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్న యువ కెరటం1969లో తొలిదశ ఉద్యమంలో తదుపరి 1996లో మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. ఫసల్ అలీ కమిటీ నుండి శ్రీకృష్ణ కమిటీ వరకు తెలంగాణ పై ఏర్పడ్డ ప్రతి కమిటీకి ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతపై గణాంకాలతో సహా నివేదికనందించిన మహోపాధ్యాయుడు. మధ్య కాలంలో విశ్రాంతి లేకుండా నిరంతరం భావజాల వ్యాప్తిలో తలమునకలై ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ ఆశావహులను ఏకీకరణ చేస్తూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిరాశ నిస్పృహలకులోను కాకుండా లక్ష్య సాధన కోసం' తెలంగాణలో ఏం జరుగుతోంది ' తెలంగాణ ఒక డిమాండ్ వక్రీకరణలు వాస్తవాలు' 'తల్లడిల్లుతున్న తెలంగాణ'వంటి అనేక పుస్తకాలను రాసి ప్రజలను చైతన్యపరిచినఅసలు సిసలైన తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య జయశంకర్. సహజంగా తెలంగాణలో ఎవరినైనా అన్నా అని పిలిచే సంప్రదాయం ఉంటుంది కానీ తెలంగాణ ను తరగతిగది చేసుకొని ప్రజలకు తెలంగాణ ఆవశ్యకత బోధించిన గురువు కనకే యావత్ తెలంగాణ ఆయనను 'సార్ ' అని పిలుస్తూ తెలంగాణ సిద్ధాంతకర్తగా గౌరవిస్తుంది. ఒకటి రెండు రాజకీయ పార్టీలు మినహాయించి అన్ని పార్టీలను కలిసి సావధానంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను వినిపించి వారిని ఉద్యమంలో భాగస్వామిగా మలచడంలో జయశంకర్ పాత్ర అనన్య సామాన్యం, అనితర సాధ్యం.ఆర్ఎస్ఎస్ నుండి ఆర్ఎస్ యు వరకు అన్ని వర్గాలను తెలంగాణ బాట నడిపించిన ధీశాలి..భావజాలం, ఉద్యమం, రాజకీయం సమాంతరంగా నడవాలని భావించాడు. భావజాల వ్యాప్తి ఉద్యమం బలంగా ఉన్నప్పటికీ రాజకీయంగా స్తబ్దతగా ఉండటం జయశంకర్ జీర్ణించుకోలేకపోయారు ఆ క్రమంలోనే ఆ రాజకీయ శూన్యతను పూర్తి చేయడంలో సఫలీకృతుడైనాడు. 2011 జూన్ 21న తెలంగాణ స్వతంత్ర రాష్ట్రంగా కనులు తెరవక ముందే జయశంకర్ సార్ కనుమూయడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం .



### జయశంకర్ ఆశయాలు...

ఆయన కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే కోరుకోలేదు విడిపోవడం మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కారం కాదని తెలిపేవారు తెలంగాణ కేవలం రాజకీయ సమస్య మాత్రమే కాదని ఇది ఒక సామాజిక ఆర్థిక సాంస్కృతిక విముక్తి సమస్య అని అన్నింటికీ మించి ఇది ఒక ఆత్మగౌరవ సమస్య అని నినదించారు. ఆయన ప్రజలందరికీ అర్థమయ్యేలా ,'నీళ్ల నిధులు నియామకాలు' అన్న నినాదాన్ని ప్రజల హృదయాల్లో బలంగా నాటుకుపోయేలా తీసుకెళ్లారు. వనరుల పంపిణీ లో జరిగిన దోపిడీని గణాంకాలతో వివరించడమే కాకుండా దానిని ఏ రకంగా సవరించ సాధ్యము కలదో వివరించాడు . రాష్ట్రం ఏర్పడితే జీవనధులైన కృష్ణ,గోదావరి జలాలలో మన వాటా మనకు దక్కుతుందని న్యాయబద్ధంగా రావలసిన వాటా వస్తే తెలంగాణలో ఒక కోటి ఎకరాలు సస్య శ్యామలమవుతాయని, ప్రతి గ్రామానికి తాగునీరు అందుతుందని భావించారు. అటవీ సంపద మరియు బొగ్గు సున్నపురాయి గ్రానైట్ వంటి ఖనిజ సంపదలు ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించబడితే ఆర్థిక స్వావలంబన సాధన లో దేశం లోని మొదటి రాష్ట్రంగా విరాజిల్లుతుందని జయశంకర్ సార్ ఆశించారు వరంగల్ లోని ఆజంజాహి బట్టల మిల్లు, బోధన్ లోని నిజాం చెక్కెర కర్మాగారం, సిర్పూర్ లోని సిల్క్ మిల్లు, డిపిఆర్ ,ఆల్విన్ ఇటువంటి పరిశ్రమలన్నింటినీ తె రుచుకొని పూర్వ వైభవాన్ని పొంది స్వయంపాలనలో లాభాలతో నడుపుకోవచ్చునని ఆయన తలచారు. సామాజిక ఉద్యమాలను ప్రోత్సహిస్తూ సామాజిక చైతన్యం ప్రతి వ్యక్తికి అవసరమని తెలంగాణ ఏర్పాటు అయితే అట్టడుగు వర్గాలు తల ఎత్తుకొని జీవించే స్థితిని పొందుతారని సామాజిక న్యాయం పరిఢవిల్లుతుందని లేని పక్షంలో సామాజిక ,ప్రజాస్వామ్య తెలంగాణ దిశగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందాలని సాగునీరు తాగునీరు సరఫరా తో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని విదేశస్తులు కూడా తెలంగాణలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఆసక్తి చూపుతారని తద్వారా ఇక్కడ నిరుద్యోగ సమస్య నివారణకు మార్గం సులభం అవుతుందని తెలంగాణ పరిశ్రమలకు కేంద్రంగా వెలసిల్లాలని ,ఉత్పత్తి వర్గాల శ్రమను దోపిడి చేసే దళారీ వ్యవస్థలు లేకుండా మెరుగైన జీవనం గడపాలని తెలంగాణ ఒక మానవీయ తెలంగాణ ఏర్పడాలని జయశంకర్ సార్ ఆశించాడు. జీవించిలేకున్నా పరగడపున పైర్లపైవీచే స్వచ్ఛ గాలిలో, ప్ర భాత సూర్యుని ఉషస్సులలో, విచ్చుకుంటున్న పుష్పాలలో, గలగల పారేసెల ఏరులో, రివ్వున ఎగిరే పక్షుల కిలకిల రావాలలో కనువిందు చేసే నింగి సింగిడిలో జయశంకర్ ఆశయాలు అనుని త్యం మనకు స్ఫురణకు రావాలి. తెలంగాణ ఉన్నంతవరకు ఈ మట్టి బిడ్డలు జయశంకర్‌ను మాత్రమే ప్రజలు తెలంగాణ జాతిపితగా గుర్తిస్తారు.సార్ ఆశయసాధన లో భాగస్వామి కావడమే మనం జయశంకర్ 'సార్' కు ఇచ్చే ఘనమైన నివాళి.

**ములక. సురేష్**
9441327666

# "సింగరేణికి గొడ్డలిపెట్టు ఎవరు"?

కొత్త ప్రభుత్వం వలన ఏమి గుదిబండ మీద పడుతుందోనన్న ఆందోళన తెరమీదికి రానే వచ్చింది. 2024 జూన్ 21న ''వాణిజ్య బొగ్గు గనుల 10 విడత వేలం పాట హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే గౌరవ అతిథిగా హాజరవుతున్నారు. దానితో సింగరేణిలో మరల అలజడి మొదలైంది. సింగరేణిలో అలజడులు కొత్త కాదు. 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన 135 ఏండ్ల సుదీర్ఘ చరిత్రలో హక్కుల పరిరక్షణకై పోరాడుచునే ఉన్నారు. ఆర్థిక పోరాటాలకే పరిమితమవుతారన్న అపోహలను బద్దలు కొట్టి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రధాన భాగస్వామ్యమైనారు. అలాగే బాధ్యతలకు కూడా నిలబడుతూ సింగరేణిని బిఐఎఫ్ఆర్ (బోర్డాఫ్ ఇండస్ట్రీయల్ ఫైనాన్సిల్ రీకన్ స్ట్రక్చన్) పరిధి నుండి కాపాడుకున్నారు. 1998 –1999 ఆర్థిక సంవత్సరం నుండి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుచు లాభాలను సాధించుచున్నారు. గడచిన 2023–24 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా లిమిటేడ్ (సిఐఎల్) నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 780 మిలియన్ టన్నులకు గాను 773.64 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది.కాని సింగరేణి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నులకు గాను 70.02 మిలియన్ టన్నులతో రికార్డ్ సాధించించింది. అయినగాని సింగరేణి భవిష్యత్తుపై 2014 నుండి ఆందోళనలు కొనసాగుచునే ఉన్నవి. 2015 మార్చి4, 20 తేదీలలో పార్లమెంటు ఉభయసభల్లో ''బొగ్గు గనుల నిబంధనల ప్రత్యేక చట్టం 2015'' ఆమోదించారు. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న ''బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973''ను 2018 జనవరి 18న రద్దు చేశారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2020 జూన్ 18న '''కమ్మర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన బొగ్గు గనులను కేటాయించడానికి వేలం పాటను ప్రారంభించిన నుండి ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తుపై ఆందోళనలు ఎక్కువైనవి. గతంలో జరిగిన బొగ్గు గనుల వేలం పాటలో సింగరేణికి చెందిన కోయగూడెం, సత్తుపల్లి 3 గనులు వేలం పాటలో ప్రైవేటు పరం అయినవి.సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనకుండా ఒరిస్సాలోని నైనీ బొగ్గు గనిని వేలం పాటలో దక్కించుకుని తవ్వకాలను ప్రైవేటుకు ఇచ్చిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ విమర్శలు చేసుకున్నారు. అలాగే అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణికి కేటాయించిన తాడిచర్ల బ్లాక్‌ను స్వరాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుకు ఇచ్చింది. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమలో కమ్మర్షియల్ మైనింగ్, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వలన కార్మికుల ఉపాధి, సామాజిక అభివృద్ధికే కాకుండా ప్రజలకు కూడా నష్టం కలిగే ప్రమాదం ఉన్నది. భారతదేశం పురోగమించడానికి ''ఆత్మనిర్భర్ భారత్ కోసం ఇంధన స్వాతంత్ర్యంకై 2016 ఫిబ్రవరి 13న ముంబైలో ''మేకిన్ ఇండియా'' ప్రారంభోత్సవంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తిని చేసి ఆత్మనిర్భర్‌ను సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. విదేశీ బొగ్గు దిగుమతిని తగ్గించడం ద్వారా బొగ్గు రంగంలో ఆత్మనిర్భర్‌ను సాధించాలని హితవు చెప్పారు. గడచిన 2023 –24 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో 997.25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అయినగాని ఇంకా 268.24 మిలియన్ టన్నుల బొగ్గును దిగుమతి చేసుకోవడం జరిగింది. పారిశ్రామిక అభివృద్ధికి అలాగే థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధాన ఇంధనం. దేశంలో 2,21,802.59 మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన 106 కేంద్రాలు ఉన్నవి. అందులో బొగ్గు ఆధారిత కేంద్రాలు 53,గ్యాస్ ఆధారితవి 24,ఆయిల్ ఆధారితవి 11,మిక్స్ ఫ్యూయల్ ఆయిల్ ఆధారితవి 9 కాగ, 2 సోలార్ బయో విద్యుత్ కేంద్రాలు ఉన్నవి. దాదాపుగా 73 శాతం బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి వినియోగించడం జరుగుతుంది. అంటే? దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవలసిన అవసరం ఉన్నది. కాని ప్రభుతం అనుసరించుచున్న 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో, కమ్మర్షియల్ మైనింగ్ తో ప్రైవేటుగా బొగ్గు ఉత్పత్తి సాధించడం వలన ప్రభుత్వ పరిశ్రమలకు ముప్పు ఏర్పడుతుంది. బొగ్గు ధరల స్థిరీకరణ దెబ్బతింటుంది. దానితో విద్యుత్ ఛార్జీలతో పాటుగా ఇనుము,ఉక్కు,సిమెంట్ ఇతర అనేక రంగాలలో ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. కార్మికుల నిజ వేతనాలు తగ్గి సామాజిక అభివృద్ధి కుంటుపడుతుంది. 2014 నుండి బొగ్గు పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సపోర్ట్ ను ఉపసంహరించుకున్నవి. పైగా డి.ఎంఎఫ్‌టి (డిస్ట్రిక్ మినరల్ ఫండ ట్రస్ట్), సిఎస్ఆర్( కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) పేర వందల కోట్ల రూపాయలను కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెట్టిస్తున్నవి. ఇంకా ఎంట్రీ టాక్స్, క్లీన్ ఎనర్జీ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, రాయల్టీ టాక్స్, స్టేట్ సేల్స్ టాక్స్, జిఎస్టీ, కోల్ సెస్, స్టవింగ్ ఎక్సైజ్ డ్యూటీ, పన్నుల పేర అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 2022–2023లో కోల్ ఇండియా లిమిటేడ రూ.9,876 కోట్లు చెల్లించింది. అధికారిక లెక్కల ప్రకారం సింగరేణి కంపెనీ 2018– 2019 ఆర్థిక సంవత్సరం నుండి 2022 –2023వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.13,381.62 కోట్లు, కేంద్ర ప్రభుత్వానికి రూ.15,267.14 కోట్లు, ఒడిశా ప్రభుత్వానికి 12.54కోట్లు ఖజానాకు చెల్లించింది. స్వయం కృషితో కోల్ ఇండియా 2014–2015లో 494.24 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి 2023 –2024 నాటికి 773.64 మిలియన్ టన్నులకు పెంచుకుంది.అలాగే సింగరేణి కంపెనీ 52.54 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఎదిగింది. అయినప్పటికీ ప్రభుత్వం కనీస చేయూతను ఇవ్వడం లేదు.పైగా వేలం ప్రక్రియ ప్రాతిపదికన బొగ్గు గనుల కేటాయింపు చేసి ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా పరిణమించే ప్రమాదానికి కారణమవుతుంది. ఇప్పటికే బొగ్గు తవ్వకాలకు సిద్ధంగా ఉన్న సత్తుపల్లి 3, కోయగూడెం గనులు ఓపెన్ బిడ్డింగ్ కమ్మర్షియల్ మైన్స్ ప్రక్రియ వలన సింగరేణి కంపెనీ కోల్పోయింది. ఇప్పుడు 10వ విడత జరుగబోయే వేలం పాటలో శ్రావణపల్లి బ్లాక్ 1 &2 లను కూడా కోల్పోతామనే ఆందోళనలు మొదలైనవి.

**మేరుగు రాజయ్య**
9441440791

## కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దేశవ్యాప్తంగా పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళి పాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో వివిధ రకాల కూరగాయల ధరలను ఆయన వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ టమాట ధర రూ.30 నుండి 100కు చేరిందని, ఉల్లిగడ్డలు,మిర్చి ధరలు పెరిగిపోయాయన్నారు. ఆకాశనంటుతున్న కూరగాయల ధరలతో ఆకుకూరలతో సరి పెట్టుకుందామంటే వాటి ధరలు కూడా మండిపోతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపడం ద్వారా కొంత మేర ధరలను తగ్గించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందుగౌడ్,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర రావు, గుండు నాగేశ్వరరావు,రామస్వామి,కొదమ గండ్ల మట్టయ్య,సైదానాయక్,ఘోరియానాయక్ పాల్గొన్నారు.

## ఊరచెరువు కబ్జాపై సమగ్ర సర్వే



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామ ఊర చెరువును చుట్టుపక్కల రైతులు ఆక్రమణలు చేయడంతో జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు చెరువు సొసైటీ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు వుట్కూరి భార్గవ్, సిరికొండ రామకృష్ణ, నాయిని సైదులు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం చెరువు చుట్టూ విస్తీర్ణాన్ని మండల సర్వేయర్ గాయత్రి, ఇరిగేషన్ అధికారి రాజేశ్వరీ పర్యవేక్షణలో సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం హద్దులు నిర్ధారిస్తామని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంజమూరి వెంకటయ్య,ఎడవెల్లి వెంకటకృష్ణ,సిరికొండ మట్టయ్య,పసుపులేటి నర సింహారావు,యమగాని రాంబాబు, సిరికొండ నాగయ్య, యమగాని నరేష్, సిద్ధపంగ స్వాములు, గజగంటి శ్రీను, నాయన గోపాలకృష్ణ, యమగాని వెంకటరమణ, ఎడవల్లి చంద్రయ్య, సిద్ధపంగ సైదులు,రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే చదువులలో నైపుణ్యం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: విద్యార్థులు ఆరోగ్యంతో ఉన్నప్పుడే చదువులలో నైపుణ్యం ప్రదర్శిస్తారని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సి గురుకుల పాఠశాలలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఎంపిపి రేఖ విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్ బెండజోల్ మాత్రలను వేశారు. జెడ్పి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, గురుకుల ప్రిన్సిపల్ రమణమ్మ, డిప్యూటి డిఎంహెచ్‌వో ఉషారాణి, ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, నల్ల నర్సింహా, సైదానాయక్, హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పునః ప్రారంభం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండల స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించే వేదిక యగు ప్రజావాణి కార్యక్రమం ను పునరుద్ధరిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారి ఉమేష్ చారి అన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ శాఖల మండల అధికారులు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాల యం నార్కట్ పల్లి యందు హాజరై ప్రజల యొక్క పిర్యాదులను స్వీకరించి అట్టి పిర్యాదులను 15 రోజులలోపు పరిష్కరించాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో తహసీల్దార్,ఎంపీవో, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిండిన డ్రైనేజీలు : పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/మాడుగుపల్లి :** మాడుగులపల్లి మండల కేంద్రంలోని నాలుగవ వార్డ్ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నీరు పోకుండా గత రెండు వారాల క్రితం కట్టలు వేశారు . దీంతో ఎస్సీ కాలనీలో ఉన్న 50 ఇండ్ల ముందు ఉన్న డ్రైనేజీలు మొత్తం నిండి నీరు నిల్వ ఉండడంతో ఈగలు దోమలు విపరీతమైన చెడు దుర్వాసనలు వస్తున్నాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి చెప్పిన ఇంతవరకు సమస్య పరిష్కారం చేయలేదని ఇప్పటికైనా పై అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## తాగునీటి కొరత రావొద్దు : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ :** మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా పిలుపు మేరకు గురువారం మిషన్ భగీరథ నీటి శుద్ధి చేసే పంప్ హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు 24 గంటలు త్రాగు నీరు అందించే విధంగా ప్రణాళిక ఉండాలని అధికారులకు ఎంఎల్ఏ ఆదేశించారు. ఎక్కడా తాగు నీటి సమస్య నా దృష్టికి రావద్దని, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రేవంత్‌రెడ్డి నేరుగా ప్రజాదర్బార్‌కు హాజరై

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ జాతీయ కమిటీ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**



**ప్రజాపక్షం/ యాదగిరిగుట్ట :** నీట్ పరీక్షలను నీటుగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో డిహెచ్పిఎస్ శిక్షణ శిబిరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నీట్ పరీక్షల నిర్వ హణలో భారీగా అవినీతి చోటు చేసుకుందని, పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హర్యానాలో నీటి పరీక్ష రాసిన ఆరుగురికి 720 మార్కులు ఎలా వచ్చాయో విచారణ చేయాలన్నారు. దేశవ్యాప్తంగా విద్యా ర్థులు చేస్తున్న పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల హామీలను అమలు చేయడానికి రేవంత్ సర్కార్ కంకణ బద్ధులై పని చేయాలని సూచించారు. ప్రజలు కోరుకుంటున్న ప్రజాస్వామ్య పాలన అందించాల్సిన బాధ్యత రేవంత్ ప్రభుత్వంపై ఉందన్నారు. వారానికి రెండు రోజులు నిర్వహించే ప్రజాదర్బాల్లో అధికారులు కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా హాజరై ప్రజల సమస్యల విని వాటిని పరిష్కరించడం వల్లే ప్రజాదర్బార్ ప్రాముఖ్యత నెరవేరుతుందని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రచ్చ బండ కార్యక్రమాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడం వల్లే నేటికీ ఆయన ప్రజల హృదయాల్లో ఉన్నారని వివరించారు అందరికీ ఇండ్లు అందరికీ పెన్షన్లు ప్రజల సమస్యలు నేరుగా వినడం వల్లనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ఇలాంటి పథకాలు తీసుకు రాగలిగాడని వివరించారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగా కాకుండా సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అందరికీ అపాయింట్మెంట్ వారి సమస్యల విని పరిష్కరించడమే పారదర్శక పాలన అవుతుందన్నారు. ప్రజల కొరకు ప్రజల మధ్యన ప్రజాప్రతినిధులు ఉండి పని చేయడమే ప్రజాపాలనకు నిజమైన అర్థం ఉంటుందన్నారు. ధరణి లోపాలపై రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి రహిత ప్రజాపాలన అందించే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోఠి ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యానారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి




**అడిషనల్ డిఆర్‌డిఒ**

**ప్రజాపక్షం/ రామన్నపేట:** గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అడిషనల్ డీఆర్‌డీవో గుర్రం సురేష్ అన్నారు. గురువారం ఆయన రామన్నపేటలో అధికారులతో మాట్లాడారు. వచ్చే నెల మొదటివారంలో ఎంవోఆర్డీ సందర్శన సందర్భంగా చేపట్టాల్సిన పనుల గురించి, పారామీటర్స్, రిజస్టర్స్, వర్క్‌ఫైల్,సైట్ బోర్డు వంటి పనులను వివరించారు. ఇప్పటివరకు గ్రామాల్లో చేసిన 7 సిస్టర్‌ను వర్క్‌ఫైల్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సోమవారం వరకు అన్ని పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## రైతుకు పంట రుణం ఇవ్వాలి

**షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీ వెంటనే చేయాలి**

**ఏఐకెఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పైడిపల్లి రాజు**



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పంట పం డించే ప్రతి రైతుకు ఎస్ఎల్‌బిసి ఆదేశాల ప్రకారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అను గుణంగా పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలు గడిచినా రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం సరికాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు, ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మరో వైపు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. స్టేట్‌లెవెల్ బ్యాంకర్స్ కమిటీ(ఎస్ఎల్‌బిసి)ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యా ంకులు పంట రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. బహుళ జాతి కంపెనీల కుకార్పొరేట్ సంస్థలకు వేల కోట్లరుణాలు ఇస్తున్న బ్యాం కు లు రైతులకు రుణాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు కౌలు రైతులను గుర్తిస్తామని వా గ్దానం చేసి వాటిని అమలు చేయకుండా మీనమేషాలు లెక్కించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వలసలు పోకుం డా ఉపాధి దొరుకుతుందని ఆశతో కౌలుకు తీసుకుని పొలాలు సాగు చేస్తున్నారని, వారికి పంట రుణాలు ప్రకృతి వైపరీత్యాల పరిహారం అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. పై సమస్యలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్త



**ప్రజాపక్షం/నల్లగొండ :** ధరణి ధరకాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం తన ఛాంబర్ లో ధరణి సమస్యలపై కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యుటేషన్స్, కోర్టు కేసులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చినప్పుడు ఏ అంశాలను పరిశీలన చేయాలి అనే విషయాలతో రిమార్క్స్ తప్పులుబులేకుండా రాయాలన్నారు. సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏ అనుమానం వచ్చిన తాము అందుబాటులో ఉంటామని, జాగ్రత్తగా, క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు సత్వరమే పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల అధిపతులు, విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పరిశీలన

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మునిసిపాలిటిలో గురువారం అడిషనల్ కలెక్టర్ పూర్ణ చంద్ర పర్యటించారు. మునిసిపల్ స్థాయిలో ప్రజావాణి, రాబోయే వర్షాకాలంలో తీసుకోబోయే చర్యల గురించి విశ్లేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మునిసిపల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, సిబ్బంది రమాకాంత్ పాల్గొన్నారు.

## ఊరికి పల్లె వెలుగు బస్సు రావాలి

**ప్రజాపక్షం /ఆలేరు :** ఆలేరు నుండి తూర్పు గూడెం గ్రామానికి గతంలో లాగా పల్లె వెలుగు బస్సు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు రావాలని టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కో కన్వీనర్ బండి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం వారు మాట్లాడుతూ జూన్ 13వ తేదీ నుండి గ్రామానికి చెందిన విద్యార్థులు ఆలేరు పట్టణానికి కాలేజీకి వెళ్తున్నారు కానీ బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఆటోలకు వేయవలసిన పరిస్థితి ఉంది వెంటనే గతంలో బస్సు నడిచే విధంగా ఇప్పుడు కూడా నడవాలని కోరుకుంటున్నాము.

## విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు

**విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** నులిపురుగులను పూర్తిగా నిర్మూలించేందుకు 1 నుంచి 19 వయస్సున్న చిన్నారులు, విద్యార్థు లందరికీ వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నులి పురుగుల వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్ర మాన్ని కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై.సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు శుభ్రత పాటించాలని, చేతులు, కాళ్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులను పూర్తిగా నియ ంత్రించవచ్చని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండడం వల్లే అనారోగ్య సమస్యలు తరచూ వస్తుంటాయని పేర్కొన్నా రు. విద్యార్థులు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. గురువారం మా త్రలు వేసుకుని వారు ఈ నెల 27వ తేదీన వేసుకోవాలని పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని వ్యాసం రాయి ంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలనిసూచించారు. తద్వారా చక్కగా చదువుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ , మేయర్ అల్బెండజోల్ మాత్రలు వేశారు. సమావేశంలో స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈవో జనార్దన్‌రావు, డీఐవో సాజిదా అతహారి, సల్ల రవీందర్, కార్పోరేటర్లు బండారి వేణు, కచ్చురవి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నాజియా ఫాతిమా, ఎంఈవో మధుసూధనాచారి, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు, ఉపాధ్యాయులున్నారు.

# గంజాయి ముఠా అరెస్టు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠాను సూర్యాపేట పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 8కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను గురువారం డిఎస్‌పి రవి విలేక రుల సమావేశంలో వెల్లడించారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐలు మహేందర్, కుశలవ్‌లు సిబ్బందితో ఖమ్మం రోడ్డులోని అమ్మా గార్డెన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ మోటార్ సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు వెళ్తుండగా వారిని ఆపుతుండగా వారు అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో చేధించి పట్టుకున్నారు. అనంతరం వారిని తనిఖీ చేయగా నలుపు, గులాబీ రంగుల బ్యాగుల్లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అదుపులో తీసుకోని వారిని విచారించగా సూర్యాపేట పట్టణంలోని చింతలచెరువుకు చెందిన కోడిదల పవన్ కుమార్, శ్రీరాంనగర్‌కు చెందిన మన్నె రాహుల్‌తో పాటు మరోక మైనర్ బాలుడిగా గుర్తించినట్లు తెలిపారు. అర కులోయ నుండి అబ్దుల్ రహీంతో కలిసి పవన్ అనే వ్యక్తి ట్రైన్ ద్వారా గంజాయిని కొనుగోలు చేసి ఖమ్మం నుండి సూర్యాపేటకు వస్తుండగా పట్టబడ్డారు. వీరు గత కొంత కాలంగా గంజాయి తీసుకవచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారు నుండి 8కేజీల గంజాయితో పాటు పల్సర్ బైక్ టిఎస్ 29 ఆర్ 0348ను స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును చేధించిన పోలీసులను అభినందించారు.

## అంగన్‌వాడీ టీచర్ల సేవ గొప్పది

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** అంగన్‌వాడీ కేంద్రా ద్వారా టీచర్లు పిల్లలకు అందిస్తున్న సేవలు చాలా గొప్పదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 70 మంది అంగన్‌వాడీ టీచర్లకు నూతన పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు చదువు పట్ల మక్కువ పెరిగేలా చేసి వారిని ఉన్నత స్థాయికి చేరేలా నూతన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు మానసిక, శారీరక భాష, సాంఘిక భావోద్వేగా భావాలను అభివృద్ధి పరిచే విధంగా వారి పాఠ్యప్రణాళికలను రూపొందించి ప్రీ స్కూల్ తరగతులు నిర్వహించాలని సూచించారు. శిక్షణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు మండల స్థాయిలో మిగతా అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమను బతికించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం

**కేంద్ర చేనేత జౌళి సహాయ కార్యదర్శి ఆకునూరి నరేష్**



**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** నేత కార్మికులకు చేతినిండా పని లేక చేనేత వస్త్రాలు నిల్వలు పేరుకుపోయి వ్యాపారాలు నిలిచిపోయి కునారిల్లుతున్న చేనేత పరిశ్రమను అన్ని విధాలా ఆదుకునేందుకు నేతన్నలకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని కేంద్ర చేనేత జౌళి సహాయ కార్యదర్శి ఆకునూరు నరేష్ స్పష్టం చేశారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలూ కుదేలవుతున్న నేత కార్మికుల జీవన స్థితిగతులను క్షేత్రస్థాయిలో తెలుసుకొనేందుకు ఆయన వీవర్స్ సర్వీసెస్ సెంటర్ అధికారి అరుణ్ కుమార్ తో కలిసి బుధవారం పోచంపల్లి పట్టణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన పలు చేనేత వస్త్రాల టై అండ్ డై అసోసియేషన్ ,శ్రీ రంజన్ యూనిట్ లను పరిశీలించారు. నూలును వడకటం నుంచి మొదలుకొని చిటికీ,రీలింగ్ యంత్రాలను డిజైన్లు వేసే పద్ధతి రకరకాల చేనేత కళాకృతుల చీరల తయారీ మగ్గంపై నేసే విధానాలను స్వయంగా చూసి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చేనేత వ్యాపారులు విక్రయాలు,కొనుగోలు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు పేరుకుపోయిన వస్త్ర నిల్వలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతున్న పథకాలు , సంక్షేమ పథకాలు జీఎస్టీ వివరాలను కార్మికుల ద్వారా ఆరా తీశారు. తక్షణమే చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన అంశాలను చేరుస్తూ ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇక్కత్ పట్టు చీరలు వస్త్రాలు తయారు చేసేందుకు కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఫైనాన్స్ అడ్వైజర్ హర్షిత్ గోపాల్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చామని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చేనేత వస్త్రాలు మగువలు మెచ్చే విధంగా కార్మికులు చేస్తున్న కృషిని ఆయన అభినందిస్తూ ఏ చర్యలు చేపడితే చేనేత పరిశ్రమ బాగుపడుతుందో కార్మికుల జీవన స్థితిగతులు మెరుగవుతాయో ఎలాంటి ప్రోత్సాహకాలు ఎలాంటి పథకాలను అందిస్తే వారికి తోడ్పాటు అవుతుందో వాటి గురించి పూర్తి సమగ్ర నివేదికను తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి చేనేత పరిశ్రమను తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సహాయ సంచాలకులు విద్యాసాగర్ సంఘం ఇన్చార్జి ప్రసాద్ ఎన్నెం శివకుమార్, కర్నాటి బాలరాజు, ముస్కూరి నరసింహ,అంకం పాండు, ,గంజి బాలరాజు సీత సుధాకర్, కర్నాటి పురుషోత్తం, వనం దశరథ, నరేష్ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉంటే అమలు సాధ్యం

- జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** 2023 నూతన చట్టాలపై పోలీస్ అధి కారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే అమలు సాధ్య మవుతుందని జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు నిర్వహిస్తున్న నూతన చట్టాల శిక్షణకు ఆయన హాజరై మాట్లాడారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలపై ప్రతి పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణను పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నీట్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ డిమాండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నీట్ అవకతవకలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి , దోషులను కఠినంగా శిక్షించి, విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షపత్రం లీకేజీ చేసి 14లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలన్నారు. 14లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా నిర్లక్ష్యం వహిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం యాకయ్య, పిట్టల సతీష్, గడ్డం నాగరాజు, దండుగుల అశోక్ సందీప్, సాంబరాజు, యాదగిరి, పవన్, అజయ్, కమల, ఈశ్వర్, రాజు, సారయ్య, సంజయ్ , బన్ని తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షను రద్దు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్

**కాజీపేట :** నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాజీపేట మండలం మడికొండలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ నీట్ విద్యార్థుల భవిష్యత్‌పై బిజెపి దొంగల నిజ స్వరూపాన్ని బట్టబయలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. 14 లక్షలంది నీట్ విద్యార్థుల తల్లిదండ్రులకు బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, మండ్లోజు రాజమణి,కోరపల్లి రమాదేవి,సీపీఐ దర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టె వెంకటేష్, నాయకులు గోకుల రాజయ్య,లకావత్ లక్ష్మి ,దుబాసి పద్మారావు, గడ్డం పద్మారావు,గడ్డం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.





**ధర్మసాగర్ :** నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేష పరీక్షలను రాష్ట్రాలకే అప్పగించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకుంటే దేశ వ్యాప్తంగా అనేక ఉద్యమాలను ఉధ్రుతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ ధర్మసాగర్ మండలకార్యదర్శి కొట్టె వెంకటేష్,గిరిజన సమాఖ్య ప్రధానకార్యదర్శి మాలోతు శంకర్‌నాయక్,బికెఎంయు రాష్ట్రసమితి సభ్యురాలు బండ్లోజు రాజమణి, సిపిఐ సీనియర్ నాయకుడు బట్టు మల్లయ్య,చిలుక బాబు, మ్రరిపల్లి అంకూస్, గోకల రాజయ్య,గడ్డం ప్రతాప్, సునీల్, గట్టయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పై జ్యుడీషియల్ న్యాయ విచారణ చేపట్టాలని సిపిఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ స్థానిక కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎ నిర్వహించిన నీట్ పరీక్షలలో పేపర్ లీకేజ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తుతో, వారి జీవితాలతో చెలగాటమాడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఎన్‌టిఎ నిర్లక్ష్యం మూలంగానే 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసిందన్నారు. వెంటనే ఎన్‌టిఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సమరశీల పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఐ పార్టీ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, గోనెల తిరుపతి, లోకి రమేష్, ఎండి యాకూబ్ పాషా, అయిలి శరత్, గోలి లావణ్య, నాగచందన, వాసం రజిత, పల్లెల రజిత మౌనిక, రాజేశ్వరి సుమారు 250 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# నల్ల కోటుతో మెదక్ కోర్టుకు ఎంపి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్‌లో జరిగిన ఇరువర్గాల ఘర్షణలో పోలీస్‌లు సత్వరమే స్పందించకపోవడం వల్లనే మెదక్‌లో అల్లర్లు ఎక్కువ జరిగాయని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. మెదక్ అల్లర్లలో అరెస్ట్‌యిన వారి కోసం మెదక్ కోర్టులో ఎంపి నల్ల కోటు ధరించి బెయిల్ కోసం గురువారం వచ్చారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మెదక్‌లో గోసంరక్షణ కోసం పోలీస్‌లకు 11 గంటలకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఉంటే అల్లర్లు జరగకుండా మెదక్ ప్రశాంతంగా ఉండేదని, వారి నిర్లక్ష్యం వల్లనే అల్లర్లకు కారణం అన్నారు. అరెస్ట్ అయినా కార్యకర్తల పక్షాన నిలబడేందుకు చాలా కాలం తర్వాత నల్ల కోటు వేసుకున్నట్టు రఘునందన్ చెప్పారు. తెలంగాణలో గెలిచిన 8 మంది బిజెపి ఎంపిలకు కేంద్ర పార్టీ ఆధ్వర్యంలో సన్మానం ఉన్నా గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తల పక్షానఉండేందుకు వచ్చానని తెలిపారు. ప్రతి కార్యకర్త కృషి వల్లే ఎంపిగా గెలిచానని, వారికి ఏ కష్టం వచ్చినా ఉంటానని చెప్పానని, అందుకే వారి కోసం వచ్చినట్లు పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు వినిపించమని, 21 వరకు వాయిదా వేసినట్లు చెప్పారు. తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట పంజా విజయ్ కుమార్, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టులు సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని ధర్మరావుపేట శివారులో ఉన్న సింగరేణి ఓసి 3 ప్రాజెక్టును గురువారం ఏడుగురు ట్రైనీ కలెక్టర్లు బృందం పరిశీలించారు. వీరికి ప్రాజెక్టు ఆఫీసర్ బిక్షమయ్య, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ వారికి ప్రాజెక్టు విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గణపురం తహసీల్దార్ మురళీధర్ రావు, ఎమ్మారైలు దేవేందర్, రహమత్ పాషా సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగు మాత్రల పంపిణీ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** చిన్నారుల ఎదుగుదలకు ఇబ్బందులు ఏర్పరచే నులిపురుగు నివారణలో మనమంతా కూడ భాగస్వాములవుదామని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల వైద్యధికారి డాక్టర్ సాయిసౌమ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ కస్తూర్బా విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు .ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ మన శరీరంలో కొన్ని మంచిచేసే పురుగులు, చెడు చేసేవి కూడ ఉంటాయని, విద్యార్థుల ఎదుగుదలకు అవరోదాలు సృష్టించేవే నులి పురుగులని వాటి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టి మాత్రల పంపిణీ చేపట్టడం జరిగినదన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్,ఎంపీడీఓ నాగేశ్వర్, పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, ఎంపీటీసీలు ఆకుల ఇందిర శ్రీనివాస్, నువ్వుల దశరథ, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ గూడూరు యాదగౌడ్,పానగారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొరకని సబ్సిడీ విత్తనాలు, ఎరువులు



**ప్రజాపక్షం/నిజాంపేట :** రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలను ఎరువులను పెస్టిసైడ్ రసాయన పత్తి మందులను విక్రయించాలని ప్రభుత్వము ఆగ్రో రైతు సేవ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో ఎలాంటి సబ్సిడీ విత్తనాలు ఎరువులు దొరకడం లేవని రైతులు వాపోతున్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులను విక్రయించాలని ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చి దుకాణాన్ని ఏర్పాటు చేయించారు. కానీ ఆగ్రో రైతు సేవ కేంద్రం నిర్వాహకులు మాత్రం సబ్సిడీ విత్తనాలను ఎరువులను రైతులకు అందజేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్‌లో వారు ఇష్టం వచ్చిన ధరలలో విక్రయిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ధరల పట్టికలు, అమ్మకము నిల్వ పట్టికలను రైతులకు కనిపించే విధంగా అర్థమయ్యే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఆగ్రో రైతు సేవ కేంద్రంలో అన్ని రకాల సబ్సిడీ విత్తనాలను ఎరువులను విక్రయించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు. సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఫర్టిలైజర్ షాప్ ల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# నల్లా కనెక్షన్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయాలి : చంద్రశేఖర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ల సర్వే కార్యక్రమ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరత నల్ల కనెక్షన్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి రోజు 50 ఇండ్లను సర్వే చేయాలని ఈ సర్వే శుక్రవారం సాయంత్రాని కల్ల పూర్తి కావాలని మండల అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వర్షకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధులను నిరోదించడానికి మురికి కాలువలు శుభ్రం చేయాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ఉన్నా టార్గెట్ ప్రకారం ఈ నెల 30 వరకు పిట్టింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల 15 వరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా అదనపు డిఆర్‌డిఓ జంగారెడ్డి,సంబందితా అధికారులు పాల్గొన్నారు.



# గంగిళ్ల జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పేద ప్రజల హక్కుల కోసం తన జీవితకాలం నిబద్ధతతో కృషి చేసిన లింగారెడ్డి జీవితం నేటి తరానికి ఎంతో స్పూర్తిదాయకమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు గంగిళ్ల లింగారెడ్డి యాది సభ జరిగింది. ఈ సభలో జ్యోతితో పాటు బీకేఎంయూ జాతీయ నాయకులు తాటిపాముల వెంకట్రాములు, మోతె లింగారెడ్డి, హన్మకొండ సీనియర్ నాయకులు నేదునూరు రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ.. భూమి పంచాలని, కూలీ పెంచాలని, భూమి దక్కాలని, ధరలు దించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటంలో 60 ఏళ్లు క్రియాశీల పాత్ర పోషించి ఎంతో మందికి ఆదర్శప్రాయుడిగా గంగిళ్ల లింగారెడ్డి నిలిచారన్నారు. పార్టీ నిర్మాణం కోసం, అభివృద్ధి కోసం సొంత భూమిని సైతం అమ్మి మచ్చలేని నాయకునిగా హసన్‌పర్తి మండలంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన మహోన్నత నేత లింగారెడ్డి అని కొనియాడారు. మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన లింగారెడ్డి యాది సభలో ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ స్టాలిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టపాక రవి, బిఎస్‌ఎన్‌ఎల్ నాయకులు కొత్తగట్టు శ్యామ్, ఎల్‌పీసీ నాయకులు, కళాకారుడు కనకం రాజు, మర్రి విజయ్, మాజీ ఎంపీటీసీ నాయకులు కల్వచర్ల సుదర్శన్, బీఎస్‌ఎన్‌ఎల్ నాయకులు నేదునూరి సాంబయ్య, బందెల తిరుపతి, లింగారెడ్డి సతీమణి జయమ్మ, కొడుకు గంగిళ్ల భాస్కర్ రెడ్డి, అల్లుడు జిల్లెల్ల రత్నాకర్‌రెడ్డి, కూతుళ్లు జానకి, నిరూప, రేణిగుంట్ల రాజయ్య, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు ఎన్‌సిసి విస్తరణ

## ఎన్‌సిసి డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ విఎం రెడ్డి

**ప్రజాపక్షం/హన్మకొండ :** ఎన్‌సిసిని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఎన్‌సీసీ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ విఎం రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ ఉమ్మడి జిల్లా ఎన్‌సీసీ యూనిట్లను, కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తొలుత ఎన్‌సిసి క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించి పరిపాలన, శిక్షణా విధానాలపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్‌లో విఎంరెడ్డి పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలోని ఎన్‌సీసీ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ ఎయిర్ కమాండర్ విఎం రెడ్డి మాట్లాడుతూ కొత్త జిల్లాలకు, గ్రమీణ ప్రాంతాలకు ఎన్‌సిసి యూనిట్లను, విభాగాలను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో వరంగల్ ఎన్‌సీసీ గ్రూపు శిక్షణలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ నెల 21న ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రకాళీ బండ్ జియో కల్చరల్ పార్కులో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కల్నల్ సంజీవ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మడికంటి మధుకు వైద్యానికి అయ్యే ఖర్చుల నిమిత్తం రూ.80వేల విలువగల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా మధుకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని నిరుపేదలైన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, నీల ఆగయ్య, నామాల బుచ్చయ్య, హుస్సేన్, లోనె శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ధరణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని తహసీల్దారులు ఆర్డీఓలు తో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అనుమతి లేకుండా సెలవు పెట్టరాదని ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆర్డీఓలు తహసీల్దార్‌లు వారి స్థాయిలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో సర్వే జరిపి పూర్తి స్థాయి నివేదికను కలెక్టరేట్‌కు సమర్పిస్తే వెంటనే కలెక్టర్ స్థాయిలో ఉన్న సమస్యలు సైతం పరిష్కరించనున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యతతో పాటు వేగవంతంగా ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు. ధరణిలో ని ఒక్కొక్క మాడ్యూల్‌లో ఉన్న డాటా ఎంట్రీ రోజు వారి టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణిలో ఎక్కువగా భూమి స్వరూపంమార్పు పేరులో తప్పులు సర్వే నంబర్లలో తప్పులు ,విస్తీర్ణంలో తప్పులపై వస్తున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లకు ఆర్డీఓలకు సూచించారు. ధరణి దరఖాస్తులను ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో అధికారులు పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా టీఎం33 కి సంబంధించిన సమస్యలు కోర్టు సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# కామ్రేడ్ పుల్లయ్య ఆశయాలను కొనసాగిద్దాం

## ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్

### ఘనంగా పుల్లయ్య 4వ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఎర్ర జెండా సంఘం అయిన ఏఐటియుసి పక్షాన సింగరేణి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడిన కామ్రేడ్ గాదె పుల్లయ్య ఆశయాలను కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. గురువారం భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో గాదె పుల్లయ్య 4వ వర్ధంతిని పుల్లయ్య కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్సర్ యూనియన్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎఐటియుసిలో పుల్లయ్య అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శిగా పనిచేసి అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. యూనియన్, పార్టీ కోసం తన ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా పని చేశాడని అన్నారు. 2020లో తను కొన్ని అనారోగ్య కారాణాల వల్ల ఆమరత్వం పొందాడని అన్నారు. ఆయన ఆశయాలు నేటి కార్మికులకు ఈ తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. అతను మన మద్యలో లేక పోయిన ఆయన ఆశయాలను మనం కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జి శ్రీనివాస్ ఎం విజేందర్,ఆసీఫ్ పాష్, బ్రాంచ్ నాయకులు నూకల చౌంద్రమౌళి,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీతోట రామ్ చందర్,సప్ప కృష్ణమూర్తి,తాళ్ల పోశం,పుల్లయ్య సతీమని కళావతి,కుమారుడు విష్ణు,అదిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గోన్నారు.

# టిజిపిఎస్‌సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



## అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, డివిజన్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారును ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా సముదాయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్,డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షలకు జిల్లాలో గల 2 సెంటర్లను ఏర్పాటు చేయాలని కంప్యూటర్ అధారిత పరీక్ష ఉండటం వలన ఒక రోజు ముందుగా మాక్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జూన్ 23 నుండి జులై 4 వరకు నిరంతర విద్యుత్ సరపరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో హెల్త్ డెస్క్‌తో పాటు ఆశా, ఎఎన్‌ఎంను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేసి సమీప జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్,ఆయా సెంటర్ కళాశాల ప్రిన్స్‌పల్‌లు,విపి రాజు, ప్రభాకర్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం...

# పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు మండలంలోని బండారుపల్లి తెలంగాణ మాడల్ స్కూల్‌లో నులి పురుగుల నిర్మూలన దినోత్సవంను ప్రారంభించారు. ఇందులో భాగంగా 19 సంవత్సరాలలోపు వయసు కలిగిన విద్యార్థులందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్బంగా పిల్లలందరూ ఆల్బెండజోన్ ట్లాబ్లెట్లు వేసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ జిల్లాలో 611 అంగన్‌వాడీ సెంటర్లలో 13,349 మంది లబ్దిదారులు ఉన్నారని ప్రభుత్వ, ప్రైయివేట్ స్కూళ్లలో 73,544 మంది లబ్దిదారులు ఉన్నారని, వీరందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగిచడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల నివారణకు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాలో ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయనిగూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు మల్లికార్జున్, శ్రీలత, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్‌వైజర్స్ సంపత్, దుర్గారావు, భాస్కర్, సంపత్‌రావ్, డిపిఎస్‌ఎం సాంబయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయనిగూడెం వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, మాడల్ స్కూల్‌లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యపై తక్షణమే స్పందించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమస్యపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం తాడ్వాయి గ్రామ సమీపంలో లో రహదారికి అడ్డంగా చెట్టు పడిపోవడం తో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా నేపద్యం లో ఏటూరు నాగారం నుంచి ములుగు వెళ్తున్నా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంఘటన స్థలం వద్దకు చేరుకొని వెంటనే ఫైర్ సిబ్బంది , స్థానిక పోలీస్ అధికారులతో ఫోన్ సంభాషించి చెట్టును తొలగించేలా చర్యలు తీసుకొని రాకపోకలు ప్రారంభించారు. దీంతో తాను కలెక్టర్ అనే విషయాన్ని మర్చిపోయి. ఒక సామాన్య మనిషిగా బాధ్యత గల పౌరుడిగా చెట్టును తొలగించి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకొని వాహనాలను పంపించారు. దీంతో కలెక్టర్ సేవలను ప్రజలు అభినందించారు.

## వస్తువు నాణ్యతపై వినియోగదారులకు అవగాహన కల్పించాలి: అదనపు కలెక్టర్




**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధిః** వస్తువు నాణ్యత పై వినియోగదారులకు అవగాహన కల్పించాలనీ అదపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత నాణ్యత ప్రమాణల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) ఆధ్వర్యంలో వస్తువుల నాణ్యత ప్రమాణాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వస్తువు నాణ్యత పై వినియోగదారలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.నాణ్యమైన వస్తు సేవలను పొందడం ప్రతి వినియోగదారులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.నాణ్యమైన వస్తు సేవలను పొందడం ప్రతి వినియోగదారుని హక్కు అని,ప్రజలకు వస్తువుల నాణ్యత ప్రమాణాలపై ,నాణ్యత లోపాలపై ఫిర్యాదులు చేయు అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ ప్రతి వస్తువుకు నిర్దిష్ట మైన నాణ్యత ప్రమాణం నిర్దేశించబడుతుందని,ప్రమాణాలు ఉత్పత్తిదారులు కచ్చితంగా పాటించాలని తెలిపారు.బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు ఉత్పత్తిదారులకు సర్టిఫికెట్లు మంజురు చేయడం వల్ల ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందుతాయని తెలిపారు.ఐస్ఐ హాల్ మార్క్ ఇతర రకాలైన సర్టిఫికెట్లను ఈ సంస్థ జారీ చేస్తుందని వీటిపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.వీటిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.వీటిపై అవగాహనను పెంపొందించడం కోసం పాఠశాలలలో ఎనిమిదవ తరగతి నుంచి స్టాండర్డ్ క్లబ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ డిప్యూటీ డైరెక్టర్ కెవిన్,స్టాండర్డ ప్రమోషన్ ఆఫీసర్ అభిసాయి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కి ఘన సన్మానం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కరీంనగర్ వచ్చిన సందర్భముగా సుల్తానాబాద్ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ఎన్ సి వనజా, పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్, పార్లమెంట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గుడ్ల వెంకటేష్, సుల్తానాబాద్ ఛత్రపతి శివాజీ, అధ్యక్షులు ఎంగందుల సతీష్, బిజెపి సీనియర్ నాయకులు చిట్ట వేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జి.ఎం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన కోయ శ్రీహర్షను గురువారం ఆర్జీ3 ఏరియా జీ.ఎం. ఎన్.సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి సంస్థ రామగుండం3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వారికి తెలియజేసి, ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం: ధన్‌రాజ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్‌:** 01,19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండజోల్ మాత్రలు) వేయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ధన్‌రాజ్ అన్నారు.గురువారం సోఫీనగర్ లోని గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరికీ నులిపురుగు నివారణ మాత్రమే ఖచ్చితంగా అందించాలన్నారు.ఈ మాత్రాల వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు.బహిరంగ మలమూత్రాలను మానివేయడం ద్వారా అన్ని రకాలైన వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, భోజనానికి ముందు విద్యార్థులంతా తప్పకుండా తమ చేతులను శుభ్రపర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ రెడ్డి,డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజేందర్.ప్రిన్సిపల్ గంగాశంకర్,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందర మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ గురువారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిదని తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని సైతం వదులుకున్న గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్, విగ్రహదాత శ్రీనివాస్, ఎంపిటిసి రాజేష్, మల్లయ్య, సత్తెమ్మ, మండల అధ్యక్షుడు దశరథం, మాజీ అధ్యక్షుడు రవీందర్, పద్మశాలీ కుల బాంధవులు లక్ష్మి రాజ్యం, శంకర్, సతీష్, విజయ్, గోపి, యువజన సంఘం మండల అధ్యక్షుడు వినోద్ కుమార్, మండల సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర,బాలికల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ విప్ స్వఅది శ్రీనివాస్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలను తనిఖీ చేసి తన దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏటా రెండు సార్లు నిర్వహించాడం జరుగుతుందన్నారు. శరీకకంగా బలంగా ఉన్నప్పుడే మనం చదువులో రాణించగలుగుతామన్నారు. నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులలో నాణ్యమైన విద్యను విద్యాను అందిస్తున్నాం అన్నారు. శాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలన్నారు. పాఠశాల విద్యార్థులకు విద్యార్థి వయసు మళ్ళీరాదని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండి పుస్తకాల్లో పురుగుల వలె కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. గతంలో చాలామంది విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్ తర్వాత పై చదవులు చదువుకోలేక బొంబాయి దుబాయ్ వండు ప్రాంతాలకు వెళ్లేవారని కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ప్రయివేటు పాఠశాలకు దీటుగా బలోపేతం చేస్తున్నామన్నారు...రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేటు పాఠశాలకు దీటుగా ఉంటారని రవీంద్రభారతిలో గత సంవత్సరం పదవ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారని గుర్తు చేశారు. వేములవాడ పరిధిలో ఎంతమంది విద్యార్థులు పదవ తరగతిలో 10/10 సాధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తానని హామీ ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించి వేములవాడ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ఉండాలన్నారు.. విద్యార్థిని విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహకం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుమన్ మోహన్,ఆర్డీఓ రాజేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ అవినాష్,పట్టణ సిఐ వీర ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, ఆయా పాఠశాల ప్రిన్సిపాల్ లు, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. , ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్‌రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ జీవనాధార మందుల దుకాణం ఏర్పాటుపై వైద్యులను అడిగి తెలుసుకుని వెంటనే తొలగించాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## నులిపురుగుల నివారణకు సమష్టిగా కృషి చేయాలి

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాంభట్ తో కలిసి కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు జిల్లాలో 1,73,494 మంది ఉన్నారని అన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలతో పాటు బడిబయట ఉన్న పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చెప్పులు లేకుండా నడువడం, మట్టిలో ఆడటం, చాక్ పీసులు, బలపాలు, మట్టి తినడం వల్ల పిల్లల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని చెప్పారు. ఇవి పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని, ఫలితంగా పిల్లల్లో రోగ నిరోధక శక్తి లోపించి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం వల్ల నులిపురుగులు పిల్లల శరీరం నుంచి బయటకు పోతాయన్నారు. నులిపురుగుల నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, పండ్లను, కూరగాయలను నీటితో కడిగిన తరువాతనే ఉపయోగించడం, తరచూ చేతులను శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించారు. ఇష్టంతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ సుధాకర్ నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యతా లోపం రోగులకు శాపం...

### కుంటాల పిహెచ్‌సిలో నాసిరకం పనులు...

### తూతూ మంత్రంగా మరమ్మతులు...



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం మూలంగా కుంటాల పిహెచ్‌సిలో కాంట్రాక్టరు నాసిరకం పనులు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.కుంటల మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మౌలిక వసతుల కల్పన,మరమ్మత్తుల కోసం రూ.19 లక్షల నిధులను జిల్లా కలెక్టర్ నిధి నుంచి మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టారితిన పనులు చేపడుతుండటంతో ఆసుపత్రి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. మరమ్మత్తుల్లో భాగంగా స్లాబ్ ఫ్లోరింగ్ పనులు నాసిరకంగా చేపట్టడంతో ఇటీవల కురిసిన వర్షానికి వర్షపు నీరు గదుల్లోకి చేరి విలువైన మందులు తడిసి ముద్దయినట్లు తెలిసింది. మరోవైపు సిసి ఫ్లోరింగ్,టైల్స్ విద్యుత్ మరమ్మత్తుల పనులు తూతూ మంత్రంగా చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరమ్మత్తుల మాట అటుంచితే స్లాబు పై నుంచి పెచ్చులుడుతుండటంతో సిబ్బంది భిక్కు భిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు.

**ఇష్టా రీతిన రూర్బన్ పనులు...**

స్థానిక పి హెచ్ సి లో రూ 29 లక్షల వేయంతో చేపట్టిన(రూర్బన్) పనూలు నాణ్యతను వెక్కిరిస్తున్నాయి.సంబంధిత ఇంనీరింగ్ అధికారులు కమిషన్లకు కక్కుర్తిపడి నాణ్యత ప్రమాణాలపై దృష్టి సారించకపోవడంతో పనులు నాసిరకంగా నాణ్యతలో పంతో జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.కుంటాల పి హెచ్ సి లో చేపట్టిన పనులపై క్వాలిటీ కంట్రోల్,విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు స్థానికులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

**డి.ఈ ఈ వివరణ...**

కుంటాల పి హెచ్ సిలో జరిగిన రూర్బన్ పనుల్లో నాణ్యత లోపం పై సంబంధిత అధికారి నరసింహారావు ను వివరణ కోరగా పనుల్లో నాణ్యత లోపం ఉంటే సంబంధిత కాంట్రాక్టర్ చే పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

## కానిస్టేబుల్ ప్రతిభకు ఎస్‌పి ప్రశంస



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్‌:** ఇటీవల జరిగిన 16వ అల్ ఇండియా పోలీస్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ నడుపుటకు జిల్లా నుండి పుల్లెల గోపీచంద్ బాడ్మింటన్ అకాడమీ కి కానిస్టేబుల్ దాతురం ను పంపటం జరిగింది.అట్టి కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి 17 మార్చ్ నుండి 22 వరకు చేసిన కృషికి ప్రతిఫలంగా స్టీఫెన్ రవీంద్ర ఐ.పి.ఎస్,అడిషనల్ డైరెక్టర్ జనరల్,వెల్ఫేర్,స్పోర్ట్స్ ప్రశంసా పత్రంను పంపటం జరిగింది.అట్టి ప్రశంసా పత్రంను ఈ రోజు జిల్లా ఎస్పీ జానకి షర్మిల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పని చేసి ప్రతిభ కనపరచిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు.

## గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులకు పరిష్కారించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీక్షించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. కొన్ని మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. మండలాలలో ఇకనుంచి ఎక్కడ అక్రమ ఇసుక రవాణా జరగడానికి వీలులేదని, దీనిని అరికట్టేందుకు తహసీల్దారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, వి హనుమా నాయక్, తహసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎఐఎస్‌ఎఫ్ ధ్యేయం




**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ ధ్యేయమని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష & కార్యదర్శులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్,రేణుకుంట్ల ప్రీతం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా పాఠాలు బోధించడానికి సరిపడు ఉపాధ్యాయులు లేరని, త్రాగు నీరు, మూత్రశాలలు ,మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందని వారన్నారు.ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల పేరిట విద్యార్థులను, వారి తల్లి దండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే ఏఐఎస్ఎఫ్ ని సంప్రదించాలని వారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వారన్నారు.విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్ జెండా ఉంటదని , విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ అంతిమ లక్ష్యమని వారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కనుకుంట్ల సుమన్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, విజయ్,సాగర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## 100 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్‌:** పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 100 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ధర్మారం మండలంలోని నరసింహులపల్లి గ్రామం ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న ఓపెన్ ఏరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న ఓపెన్ ఏరియాలో దాదాపు 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంప్ ను గుర్తించామని, ఈ బియ్యాన్ని ఎవరు క్లెయిమ్ చేయడం లేదని, పంచనామా నిర్వహించి జిల్లా కలెక్టర్ తదుపరి ఆదేశాల వరకు ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద ఈ బియ్యాన్ని భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

### ప్రజావాణిలోనే కాదు..

## మిగిలిన రోజుల్లో కలెక్టర్‌ను కలవచ్చు

### కలెక్టరేట్ లోని కార్యాలయాలను ఆకస్మిక తనఖీ చేసిన కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః** పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలోనే కాకుండా మిగిలిన రోజుల్లో పని దినాలలో తనను కలవోచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల గురించి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నా మని, దానితో పాటు మిగిలిన కార్యాలయ పని దినాలలో విజిటింగ్ సమయంలో జిల్లా కలెక్టర్ ను కలవోచ్చని, మంగళవారం నుంచి శనివారం వరకు పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదు దారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవాలని, సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. అనంతరం ఆయన కలెక్టరేట్లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనకి చేశారు. కలెక్టరేట్లోని ఇన్ వార్డు, ఔట్ వార్డు ను పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు సంబంధించి పక్కాగా రికార్డులను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


**SHRIRAM Finance — వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UD 1658 | CHANDRAKANTHI RAPARTHI | APE XTRA LDX BS6 DIESEL | 2021 |
| 2 | TS01UC 3924 | KAILASH PULIMATI | EICHER PRO 1114 FBT | 2016 |
| 3 | TS03UC 2551 | SHIVA RAJU CHIKATI | MAHINDRA 415 | 2017 |

**AUCTION DATE : 22-06-2024**

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

**SHRIRAM FINANCE LIMITED**

D.NO:5-11-503&504, KANDAKATLA GATEWAY 3rd FLOOR, KUC X ROAD, NAIMNAGAR, HANAMKONDA, CELL : 9849955900

# ప్రజాసంక్షేమం విస్మరిస్తే గుణపాఠం తప్పదు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




**ప్రజాపక్షం / యాదాద్రి భువనగిరి:** ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) మూడు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశం తాళ్లపల్లి లక్ష్మణ్, రమాదేవి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనేక రకాల హామీలను ఇచ్చి వాటి అమలుకు చర్యలు తీసుకోకుండా దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నాయని, ఫలితంగా దేశంలో బడుగు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందకుండా పోతున్నాయని ఆయన విమర్శించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులకు అనేక రకాల హామీలను ఇచ్చిందని, దళితబంధు పథకం కింద రూ.10 లక్షలు ప్రతి అర్హులైన దళిత కుటుంబానికి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం ద్వారా ప్రభుత్వం దళితవాడలను అభివృద్ధి చేయడం, దళితుల సంక్షేమానికి పెద్దపీట వేయడం ప్రతి రాష్ట్ర బడ్జెట్‌లో కొన్ని నిధులను దళితులకు కేటాయించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలనరసింహ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రతిసారి ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం నిధులను దారి మళ్ళించడం వల్ల దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. దళితుల అభివృద్ధి దేశ అభివృద్ధిగా ప్రతిసారి ప్రభుత్వాలు చెప్తున్న డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు దళితులకు అట్టడుగు వర్గాలకు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను డిమాండ్ చేస్తూ నిరంతరం ఉద్యమాలలో డిహెచ్‌పిఎస్ ఉండాలన్నారు. పాఠశాలల్లో, ఉపాధి రంగాల్లో ఈ దేశంలో నివసిస్తున్న దళితుల సంఖ్య పెరిగిన కారణంగా ఎస్‌సిలకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, రిజర్వేషన్ ఫలాలను పూర్తిస్థాయిలో పెంచి వారికి అందేలాగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, నాయకులు బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికులకు రూ. 15,500 ఇవాల్సిందే




**ప్రజాపక్షం/దేవరకొండ:** ఆసుపత్రి కార్మికులకు రూ.15,500 ఇవ్వాల్సిందేనని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిమాండు చేశారు. దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల కార్మికుల ధర్నాలో నూనె రామస్వామి మాట్లాడారు.ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, ఆసుపత్రిని 70 పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా మూడు నెలల కింద పర్మిషన్ వచ్చిన దానికి అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, నిర్లక్ష్యం కారణంగా కార్మికుల శ్రమను దోచుకొని వారికి వేతనాలు ఇవ్వడం లేదని ప్రభుత్వ జీవో ప్రకారం ఆసుపత్రి కార్మికులకు నెలకు రూ. 15,500ల వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మల్లయ్య, నాయకులు రామేశ్వరమ్మ, రాణి, వెంకటయ్య, భద్రమ్మ, జానకి, మల్లమ్మ, సరిత, తారమ్మ, శారద, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోదుమూరు ప్రజలకు బాసట



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో జిల్లా కలెక్టర్ దివాకరా టిఎస్ ఆకస్మికంగా పర్యటించారు. గోదావరి నది వద్ద పుష్కర ఘాట్ కొట్టుకుపోయిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక తహసీల్దార్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదావరి ముంపుకు గురైన పోదుమూరు ప్రజలకు మేలు జరిగేలా రైతులకు విలువైన భూములు నదిలో కొట్టుకు పోకుండా కర కట్ట రైతులకు రక్షణ గా నాణ్యత పనులు ఉండాలని హుకుం జరిచేసారు. వీరి వెంట తహసీల్దార్ బైరీ వీరాస్వామి డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు అర్ ఐ శ్రీనివాస్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బల్దియా బడ్జెట్ అంచనాలకు ఆమోదం

**ప్రజాపక్షం/వరంగల్‌ప్రతినిధి/ఖిల్లా వరంగల్ :** వరంగల్ మహా నగర పాకల సంస్థకు సంబంధించిన 2024/25 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలకవర్గం అమోదించింది 1/3 కోరం ఉన్న తర్వాత బడ్జెట్ ప్రారంభించడం జరిగింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలకవర్గం బడ్జెను అమోదించారు. రూ. 650 కోట్ల 12 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ. 237 కోట్ల 2లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ. 410 కోట్ల 10లక్షల వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎంఎల్‌ఏ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిడబ్ల్యూంసీ కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పోరేటర్లు బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27లోగా పనులు పూర్తి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పన పనులను ఈ నెల 27వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిపై విద్యా, పంచాయతీ రాజ్, గిరిజన ఇంజనీరింగ్, టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 265 పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మత్తుల పనులు పర్యవేక్షణకు పంచాయతీరాజ్, గిరిజన, టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు.ఈ నెల 27వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఇంకనూ పనులు పూర్తి కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, పిఆర్ ఈఈ దిలీప్, టిజిఈడబ్ల్యుఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి వీరభద్రం, ఆయా శాఖల డిఈలు, ఏఈలుపాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆరోగ్యమూ అవసరమే




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం అవసరమని, ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని మాడ్రన్ హై స్కూల్లో గురువారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ లను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం అవసరమని ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని తెలియజేశారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి భవిష్యత్తు జీవిత లక్ష్యాలను అడుగుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత మార్గంలో ఉండాలని, జీవిత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి, రవీందర్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ‘నీట్ లీకేజీ’ విద్యార్థులకు శాపం

జ్యుడిషియల్ విచారణ జరపాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజి ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాలలో నీట్ పరీక్ష లీకేజికి కేందం బాధ్యత వహించాలని సీపీఐ ఆద్వర్యంలో నిరసనకార్యక్రమాలునిర్వహించారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాళోజి జంక్షన్‌లో సీపీఐ జిల్లా సమితి ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మే 5న దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షను దాదాపుగా 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని తెలిపారు. ఈ పరీక్షలలో టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యాణాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్‌కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ.30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని, దీనిపై కేసు కూడా నమోదు చేశారని తెలిపారు.ఈ నీట్ పేపర్ లీకేజి వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్‌ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. మోడీ నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా లీకేజి ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, వైద్య విద్య ప్రవేశపరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని డిమాం డ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. అశోక్ స్టాలిన్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, నాయకులు మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్,కొట్టెపాక రవి,మాలోతు శంకర్ నాయక్, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం,సుదర్శన్, కండె నర్సయ్య, రాజమణి, అనుకారి అశోక్, చరణ్ యాదవ్, లక్ష్మి పాల్గొన్నారు.

**వరంగల్ ప్రతినిధి :** నీట్ పరీక్షా పేపర్ లీకేజ్‌పై విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రవి అన్నారు. గురువారం వరంగల్ పట్టణంలోని శివనగర్‌లోని అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న సిపిఐఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గన్నారపు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలేందర్, ఎండి యాకూబ్, రాజేందర్, వెంకటాద్రి, ఎంఏ పాష, తోట సారయ్య, నర్సింహారావు, సోమక్క, యాదగిరి, అశోక్, సోమయ్య, బాబు, శేఖర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నీట్ పరీక్ష లీకేజీకి కేంద్రమే బాధ్యత వహించాలని వరంగల్ పట్టణంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్, నాయకులు సంద్ర కుమార్, ఎండి కాశీం, పరికరాల రమేష్, ఐల్లయ్య, కొయ్యడ మనోహర్, బుల్లె సామిల్, ఎండి సాదిక్, శ్రీలక్ష్మి , అనూష, వసంత, భాగ్యశ్రీ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ తిరిగి నిర్వహించకపోతే మంత్రులను అడ్డుకుంటాం : ఎఐఎస్‌ఎఫ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** నీట్ , నెట్ పేపర్ లీకేజీలు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని ఎన్డీఏ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించకపోతే వారి ఇంటి ముట్టడి తప్పదని, నీట్ తిరిగి నిర్వహించేలా కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 27 వరకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నది. పోస్టర్లను గురువారం విడుదల చేశారు. కేంద్రంలో బిజెపి అవలంభిస్తున్న విధ్యార్థి వ్యతిరేక విధానాలపై, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై చర్చిం చి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మణికంఠరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విధ్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని, నీట్, నెట్ పేపర్ లీకేజీ చేసి దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. మొన్న నీట్ పేపర్ లీకేజీ, నేడు నెట్ పేపర్ లీకేజీ జరిగిందని, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నా ఉపయోగం లేదన్నారు. ఎన్టీఏ డైరెక్టర్‌ని బర్తరఫ్ చేసి నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని, సుప్రీంకోర్టులో విచారణ చేయాలని కోరారు. జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐటి, ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు రాష్ట్రానికి కేటాయించకుండా తెలంగాణ విద్యార్థుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి సకాలంలో విడుదల చేయకుండా అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. శిక్షణ తరగతుల జయప్రదానికి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలని మణికంఠరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ , నగర నాయకులు సాయి, బొల్లి సాయి, అజయ్, శ్రావణ్, రవి తదితరులున్నారు.

## 24 నుండి గ్రేడ్1,2 పరీక్షలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ఈ నెల 24 నుంచి 29 వరకు గ్రేడ్ I & IIసంక్షేమ అధికారుల నియామక పరీక్షలు, మొదటి పరీక్ష ఉద యం 10.00 నుండి 12.30ల వరకు, రెండవ పరీక్ష మధ్యాహ్నం 2.30 నుండి 5.00 ల వరకు నిర్వహించబడునని, అభ్యర్థులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ సాంఘీక శాఖ బీసి సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో గ్రేడ్ 2 సంక్షేమ అధికారులు పోస్టుల కోసం గ్రూప్ 2 పరీక్షలు ఈ నెల 24 తేది నుండి 29 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల కోసం టీఎస్పీఎస్సీ గ్రూప్ 2 లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారికి కేటియించిన పరీక్షా కేంద్రాలకు పరీక్షా సమయానికి ఒక గంట ముందు హాజరు కావాలని సూచించారు. 24 వ తేది నుండి ఉదయం 10 గంటలకు మొదటి సెషన్ పరీక్ష ,మద్యాహ్నం రెండున్నర గంటల నుండి 5 గంటల వరకు రెండవ సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందు అభ్యర్తులను లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం తరువాత అభ్యర్థులు లోపలికిఇ అనుమతించబడరని తెలిపారు. ఉదయం సెషన్ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 8.30 నుండి 9.30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడతారని , మధ్నాహ్నం సెషన్ పరీక్షకు మద్యాహ్నం ఒంటి గంటకు లోపలికి అనుమతంచబడతారన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులు అనుమతించబడరాదన్నారు. నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయనున్నట్లు తెలిపారు.

# తక్షణం కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్




**ప్రజాపక్షం/చండూరు:** కార్మికుల సమస్యలను పరిష్కరించి కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యూలర్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన చండూరులోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మా భవనంలో జరిగిన మండల ఏఐటియుసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి కూడా ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళీగా ఉండటంతో లబ్ధిదారులకు అందవలసిన సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. 2వ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ,అంగన్వాడీ ,ఆశా కార్యకర్తలకకు కనీస వేతనం 18వేలు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయడం లేదని అన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ప్రకటించాలని , మధ్యాహ్న భోజన కార్మికులకు ,వివోఏలకు వేతనాలు పెంచాలని,భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాలలో మరణించిన వారికి ఆరులక్షల నుంచి పది లక్షల వరకు ,సాధారణ మరణం చెందిన వారికి లక్ష ముప్పై నుండి 5లక్షలకు , ప్రసూతి వివాహన కానుకలు 30వేల నుండి ఒక లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి 24 రోజుల సమ్మె కాలపు వేతనం చెల్లించాలని లేని ఎడల ఈ నెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నట్లు దేవేందర్‌రెడ్డి తెలిపారు.ఈ సమావేశంఓ ఏఐటియుసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, కార్యదర్శి జెల్ల శ్రీను, నాయకులు సత్తయ్య, భూతరాజు శ్రీను, రవి,తదితరులు పాల్గొన్నారు.

# భావస్వేచ్ఛకు భంగం కలగనివ్వం

(మొదటి పేజీ తరువాయి)








ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో సమాజానికి మేలు చేసే వార్తలు రాయాలన్నారు. జర్నలిజానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. రుణమాఫీ విషయంలో అనుమానాలు, అపోహలు వద్దని తప్పకుండా నూరుశాతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రగతిశీల భావాలు కలిగిన ఖమ్మంలో మహాసభలు జరగడం అభినందనీయమన్నారు.

### జర్నలిజం కత్తిమీద సాములాంటిది

ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం కత్తిమీద సాములాంటిదన్నారు. నీతి, నిజాయితీతో పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. జర్నలిస్టులు దారితప్పితే సమాజానికి ప్రమాదకరమన్నారు. యాజమాన్యాలు ఒత్తిడి చేసినా వృత్తిలో నిఖార్సయిన జర్నలిస్టులు ఇంకా పనిచేస్తూనే ఉన్నారన్నారు. రాజకీయ పార్టీల ఒత్తిళ్లతో యజమాన్యా లు ఆంక్ష లు పెట్టినా మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్న జర్నలిస్టులు ఎం తోమంది ఉన్నారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా పెను సవాల్‌గా మారిన వేళ విశ్వసనీయతలో పత్రిక ల స్థానం చెక్కుచెదరలేదన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులు ఎంతో సహకరించారని వారి రుణం మరిచిపోనన్నారు.

### జర్నలిజం సమాజ హితం కోరాలి : కూనంనేని

జర్నలిజం సమాజ హితం కోరాలని తద్వారా మీడియా లక్ష్యం నెరవేరుతుందని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పూర్వపు జర్నలిస్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు. జర్నలిస్టులు అత్యుత్తమ సేవలు అందిస్తూ కనీస వేతనానికి నోచుకోవడం లేదని కనీస వేతనాలు అందించేలా ప్రభుత్వం యాజమాన్యాలపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. జర్నలిస్టు వృత్తిలో ఉన్న వ్యక్తులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని ప్రభుత్వాలే ఇందుకు ప్రయత్నించడం శోచనీయమన్నారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన సందర్భంలో గురువులుగా ఉన్న రాఘవాచారి, శ్రీనివాసరెడ్డి లను ఆయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టియుడబ్ల్యూజె సాగిస్తున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లవేళల ఉంటుందన్నారు. ఈ సభలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విరహత్ అలీ, కె. రాంనారాయణ

(మొదటి పేజీ తరువాయి)

16 మంది ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులతో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె విరహత్ అలీ, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి మధు (వరంగల్), ఎంఏకె పైసల్ (సంగారెడ్డి) బి. సంపత్‌కుమార్ (పెద్దపల్లి), ప్రధాన కార్యదర్శిగా కె. రాంనారాయణ (ఖమ్మం), కార్యదర్శులుగా కె. శ్రీకాంత్‌రెడ్డి (సంగారెడ్డి), జి. మధుగౌడ్ (వనపర్తి), బి. యాదగిరి (హైదరాబాద్), కోశాధికారిగా ఎం. వెంకటరెడ్డి (మేడ్చల్), కార్యవర్గ సభ్యులుగా ఎం. వేణుగోపాల రావు (ఖమ్మం), పి. వేణుమాధవరావు (హన్మకొండ), ఆర్.ప్రకాష్‌రెడ్డి (మంచిర్యాల), ఎం.కర్ణయ్య (నాగర్ కర్నూల్), జి. శ్రీనివాస్ శర్మ (మెదక్), పి. ప్రభాకర్‌రెడ్డి (నల్గొండ), సయ్యద్ అబ్దుల్ లతీఫ్ (కామారెడ్డి), జే. సురేంద్రకుమార్ (జగిత్యాల), ఎ.రవీంధర్ (కరీంనగర్), ఎ. రాజేష్ (హైదరాబాద్), కె. రాజిరెడ్డి (సిద్దిపేట), సయ్యద్ గౌస్ మోహియుద్దీన్ (హైదరాబాద్), కె. అనిల్ కుమార్ (హైదరాబాద్), చలసాని శ్రీనివాసరావు (సూర్యాపేట), కంకణాల సంతోష్ (హన్మకొండ), గుడిపల్లి శ్రీనివాస్ (రంగారెడ్డి) లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న రాష్ట్ర కార్యవర్గాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, పలువురు జర్నలిస్టులు అభినందించారు.

## తీర్మానాలు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టారు. వృత్తి కమిటీలను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు వి. రమణ ప్రవేశపెట్టారు. గ్రామీణ విలేకరులకు వేతనాలు చెల్లించాలనే తీర్మానాన్ని గోదావరిఖనికి చెందిన యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు వంశీ ప్రవేశపెట్టారు. ఉర్దూ పత్రికలను ప్రోత్సహించాలనే తీర్మానాన్ని యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి ప్రవేశపెట్టారు. చిన్న పత్రికలను ఆదుకోవాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్ ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు జి. మధుగౌడ్ ప్రవేశపెట్టారు. జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేంద్రకుమార్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను మహాసభలకు వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

చేవెళ్ల డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

**ప్రజాపక్షం/షాబాద్ :** విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ లోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు, వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం డీలర్ షాపులో రైతులకు అమ్మిన రశీదు బిల్లులు , స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారుల ఇచ్చిన గైడ్‌లైన్ ప్రకారం రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, సీడ్స్ సర్టిఫికేట్ అధికారి శివకుమార్‌లు ఉన్నారు.

## సేవే లయన్స్ క్లబ్ ముఖ్య లక్ష్యం

లయన్స్ క్లబ్ రిజియన్ చైర్మన్ కరుణాకర్‌గౌడ్

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** సమాజంలో అవసరం ఉన్నవారికి సేవ చేయడమే లయన్స్‌క్లబ్ ముఖ్య ఉదేశమని లయన్స్ క్లబ్ రిజియన్ చైర్మేన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. అందరికీ చేదోడుగా ఉంటేనే సమాజం అన్ని విధాలుగా పరిఢవిల్లుతుందన్నారు. గురువారం డి లయన్స్ డిస్ట్రిక్ పరిధీలోని జోన్ చైర్మేన్‌లతో ఇంజనేర్స్ ఇన్‌క్లేవ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేసి లయన్స్ క్లబ్ సేవ కార్యక్రమాలలో మరింత ముందుకు వేళ్తుందని తెలిపారు. నిత్యం ప్రజలకు, ఆపన్నులకు అందుబాటులో ఉంటూ సేవలందించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మేన్ కొండ విజయ్ కుమార్, శేఖర్ గౌడ్, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులను వేధించొద్దు



**ప్రజాపక్షం /హయత్‌నగర్ :** కొత్తపేట్ ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న సుమారు 300 కుటుంబాలు పోలీసులు, జిహెచ్‌ఎంసి అధికారులు వేధింపులకు గురి చేస్తుంటే వారికి న్యాయం చేయాలని ఈస్ట్ జోన్ కమిషనర్ పంకాజ ను కోరుతూ సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తరపున ఆ పార్టీ స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు తక్షణమే స్పందించిన కమిషనర్ పంకాజ స్థానిక డిసి సుజాత ఫోన్ చేసి చిరు వ్యాపారులకు న్యాయం చేకూరి విధంగా చూడాలని ఆదేశించారు. తక్షణమే జిహెచ్‌ఎంసి అధికారులని,ఆయా కాలనీ వాసుల తోపాటు చిరు వ్యాపారులను పిలిపించి మాట్లాడి వీలైనంత త్వరగా చిరు వ్యాపారస్తులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ ఈరోజు పండ్ల మార్కెట్ ముంగట చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకుని ఏళ్ల తరబడి వాళ్ల కుటుంబాలను నడుపుకుంటున్నారు.స్థానిక పోలీసులు, జిహెచ్‌ఎంసి అధికారులు వారి వ్యాపారులను తొలగించే విధంగా నాలుగు నెలలుగా వేధింపుల గురి చేయడం సరైనది కాదన్నారు. వ్యాపారులు జీవితాలు రోడ్డు పాలు అయితే వారి వారి కుటుంబంలో రోడ్డున పడే విధంగా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే చర్య తీసుకుని వారికి న్యాయం చేసే విధానంగా కృషి చేయాలని,లేని ఎ డలా వ్యాపారస్తులను అందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సరూర్నగర్ మండల కార్యదర్శి బాతురాజు నరసింహ, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల కార్యదర్శి సెక్రు నాయక్, సరూర్నగర్ మండల కౌన్సిల్ నాయకులు జ్యోతి,చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ టిడిసి కార్యాలయం తనిఖీ

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** హిమాయత్‌నగర్‌లోని పర్యాటకాభివృద్ధి సంస్థ (టిఎస్‌టిడిసి ) కార్యాలయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రిసెప్షన్‌లో ఉన్నహాజరు పట్టిక, బయోమెట్రిక్ లో అటెండెన్స్ ను మంత్రి పరిశీలించారు. పూర్తి స్థాయిలో ఉద్యోగులు రాకపోవడంపై మంత్రి ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రతీ ఫ్లోర్ ను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది వివరాలపై మంత్రి ఆరా తీశారు. ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర కాలానికి సంబంధించిన అటెండెన్స్ జాబితాను తయారు చేయాలని హాజరు శాతం, ఉద్యోగులు పనితీరుపై సమీక్ష నిర్వహిస్తానని మంత్రి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది వరకు అందరికీ బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## చదువుతోపాటు ఆరోగ్యమూ అవసరమే



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీని పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. గురువారం డివిజన్‌లోని నందనవనంలోని భూపేష్ గుప్తా నగర్‌లో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రోగాల భారినపడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రతలు తీసుకోవడం శుభపరిమణమన్నారు. విద్యార్థులకు భవిషత్‌లో ఎలాంటి రోగాలకు గురికాకుండా చర్యలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు.గొపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవాసంస్థలను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** ప్రజలకు కోసం నిరంతరం సేవలు చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్రం ప్రభుత్వం అదుకోవాలని మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య గురవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కమల్లును వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి స్వచ్ఛంద సంస్థల వివరాలను వివరించారు. రాష్ట్రంలో అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజల కోసం పనిచేస్తున్నాయని వారి సేవాలను గుర్తించి వారిని ప్రభుత్వ పరంగా మరింత సేవా చేసే విధంగా ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షులు జి. చెన్నయ్య, రాజేష్, సిహెచ్ చైతన్య తదితరులు ఉన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికి కృషి చేయండి

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను స్థానిక ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ కోరారు. భట్టి విక్రమార్కకు వినతిపత్రాన్ని ఇచ్చారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మిస్తే వెనుకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు పరిగి నియోజకవర్గం అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విస్మరించాయని, దాంతో వలసలకు నిలయంగా మారిపోయిందని అన్నారు. ఇందుకు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఓ నిర్ణయం తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ తెలిపారు.

**ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నిర్మాణానికి రూ.4.40కోట్లు మంజూరు**

షాద్‌నగర్‌లో ఏళ్ళ క్రితం నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా తక్షణమే రూ.4.40కోట్లు మంజూరు చేశారని షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ తెలిపారు. అదే విధంగా ఆర్ అండ్ బి నూతన కార్యాలయ భవనానికి రూ.80లక్షలు మంజూరుచేసినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్‌తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఎల్‌ఏ వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆలయ కమిటీకు ఈ ఏడాది మరిన్ని డబ్బులు : మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతి బింభమైన ఆషాఢ మాసంబోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ శాఖ , జిల్లా ఇంఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కలెక్టరేట్ లో ఆషాఢ మాసం బోనాలు జాతర ఉత్సవాలు 2024 హైదరాబాద్ జిల్లా స్థాయి అధికారులతో బుధవారం మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, జీహెచ్‌ఎంసీ ఇంచార్జి కమిషనర్ ఆమ్రపాలి,అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ ,అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్,వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి పరిధిలో మొత్తం 3వేలకు పైగా దేవాలయాలు ఉంటే కేవలం హైదరాబాద్ జిల్లా పరిధిలోనే 2400 ఆలయాలు ఉండడంతో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అన్ని ఆలయాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు మంచి నీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా దేవాలయాలకు ఇచ్చే చెక్కుల పంపిణీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఈసారి దేవాలయాలకు ఇచ్చే డబ్బులు పెంచేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నగరంలో ఉన్న 28 ముఖ్యమైన దేవాలయాలకు ప్రజా ప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.మహాలక్ష్మి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం ఉండడంతో బోనాలు ఉత్సవాల్లో గతంలో కంటే ఎక్కువగా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో జీహెచ్‌ఎంసి పూర్తిగా జాగ్రత్తగా ఉండాలని, జలమండలి మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమైన దేవాలయాల్లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ కూడా ఉండేలా చూసుకోవాలన్నారు. బోనాలు ఉత్సవాలు పూర్తయ్యే వరకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. విజయవంతం చేసుకుందామన్నారు.

### బోనాలకు రండి...

సిఎం రేవంత్, మంత్రి పొన్నంకు ఆహ్వానం



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** ఆషాఢ మాసం బోనాల నేపథ్యంలో గోల్కొండ, సికింద్రాబాద్, లాల్ దర్వాజ దేవాలయాల కమిటీ సభ్యులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి బోనాలకు రావాలని ఆహ్వానించారు. అమ్మవార్ల ఆశీర్వచనంను సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నంకు ఆలయ అర్చకులు అందించారు.

## 50 శాతం పోస్టులు బార్ కౌన్సిల్ ద్వారా నియమించాలి

కాంగ్రెస్ లీగల్‌సెల్ జాతీయ కోఆర్డినేటర్ సి.దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం / హైదరాబాద్:** కోర్టులలో ఖాళీగా ఉన్న పోస్టులలో 50 శాతం పోస్టులను బార్ కౌన్సిల్ ద్వారా నియమించాలని కాంగ్రెస్ లీగల్ సెల్ జాతీయ కోఆర్డినేటర్ సి.దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోర్టులలో ఎప్పుడు ఖాళీలు ఏర్పడినా జిల్లా కలెక్టర్లకు లేఖ రాసి అర్హులైన వారి జాబితాను తెప్పించుకుని ప్యానల్ కి పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిబంధనల ప్రకారం కోర్టులలో ఖాళీగా ఉన్న పోస్టులలో 414 పోస్టులు ఉండగా 50 శాతం పోస్టులు బార్ కౌన్సిల్ ద్వారా నియమించాల్సి ఉండగా, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. బిఆర్ ఎస్ హాయంలో కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, అడిషనల్ ప్రాసిక్యూటర్ పోస్టుల నియామకాల విషయంలో అలసత్వం వహించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర క్యాడర్‌కు చెందిన ప్రాసిక్యూటర్ వైజయంతి పెత్తనం ఏమిటని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా ఆమె పనివిధానం మార్చుకోనట్లయితే ప్రాసిక్యూటర్స్ అంతా కలిసి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రాసిక్యూటర్ జి.వైజయంతి తెలంగాణ ప్రాసిక్యూటర్‌లకు అన్యాయం చేసే విధంగా అపాయింట్‌మెంట్ జరగకుండా అడ్డుకుని 2017 నుంచి ఇప్పటి వరకు కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. ఈ విషయంలో 2021లో హైకోర్టు కూడా తీవ్రమైన వ్యాఖ్యలు చేసిందని ఆయన గుర్తు చేశారు. కోర్టులలో 414 పోస్టులలో చాలా వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఎన్నికల కు ముందు బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పలుకుబడి ఉపయోగించి జీవో తీసుకువచ్చారని, పోస్టులు అన్ని సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని కుట్రతో జీవో తెచ్చారన్నారు. ఈ నెల 22వ తేదీన హోంశాఖ ఆధ్వర్యంలో సమావేశం ఉందని, ఇన్సర్వెంట్‌లతో ఈ ఖాళీలు భర్తీ చేయవద్దని డిమాండ్ చేస్తామని, ఇదే విషయాలను ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

# స్కూళ్లల్లో అక్రమ వ్యాపారాన్ని అరికట్టండి

ఎఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, క్రాంతి డిమాండ్



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** తమ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ, అక్రమంగా నోటు బుక్స్, స్కూల్ డ్రెస్‌లను అమ్ముతూ కాకతీయ, గౌతమ్ స్కూల్స్ యాజమాన్యల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. శివకుమార్,గ్యార క్రాంతి లు డిమాండ్ చేశారు .గురువారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హయత్ నగర్ మండలం సమాఖ్య ఆధ్వర్యంలో నోట్ బుక్స్ , డ్రస్సులు, స్కూల్ బ్యాగ్స్ అమ్ముతున్న కాకతీయ, గౌతమ్ స్కూల్స్‌ని సీజ్ చేయాలని ధర్నా చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శివకుమార్, గ్యార క్రాంతి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు పాఠశాలలో నోటు బుక్స్ స్కూల్ బ్యాగ్స్ ఇతర స్టేషనరీ సంబంధించిన లావాదేవీలు జరపకూడదని ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారని అన్నారు.కానీ ప్రైవేట్ , కార్పొరేట్ స్కూల్స్ ఇవేవీ పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ నోటు బుక్స్ స్కూల్ డ్రెస్ లను అమ్ముతూ విద్యా వ్యాపారం చేసుకుంటున్నదని విమర్శించారు. అంతే కాకుండా హయత్ నగర్ లోని కాకతీయ పాఠశాల ఏలాంటి పర్మిషన్లు తీసుకోకుండా సెట్ బ్యాక్ లేని జీ ప్లస్ 4 బిల్డింగ్‌లో క్లాసులు బోధిస్తూ తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. స్థానిక మండల విద్యాధికారులు ఇలాంటి ప్రైవేటు స్కూళ్ల పైన ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఎన్ని సార్లు చెప్పిన వినకుండా స్కూల్ యాజమాన్యాలతో లోపాయికార ఒప్పందం చేసుకొని పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. హయత్ నగర్ మండల వ్యాప్తంగా ఫైర్ సేఫ్టీ లేకుండా,సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు పూర్తి గాని బిల్డింగ్లలో స్కూలు నడిపిస్తున్నటు వంటి వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేటర్ స్కూల్స్ పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తూ, అవి సరిపోక పుస్తకాలు, డ్రెస్సులు, ట్రాన్సుపోర్టు పేరుతో తల్లితండ్రుల నుండి ఎక్కు వ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నరని ఆరోపించారు. విద్య హక్కు చట్టాన్ని పాటించని ఇలాంటి స్కూల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్త ంగా అనేక ఆందోళనలను నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి. శివకుమార్, గ్యార క్రాంతి హెచ్చరించారు.ఈ కార్యమంలో లో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, వెంకటేష్,హయత్‌నగర్ మండల నాయకులు బన్నీ, భాను, వెంకటేష్, లక్ష్మణ్, గణేష్, భరత్, నాగరాజు, ఉప్పెందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి

మహేశ్వరం ఎంఎల్‌ఎ సబితా ఇంద్రారెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మహేశ్వరం ఎంఎల్‌ఎ పి.సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మహేశ్వరం మండలంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆమే మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి చేసిన తల్లిదండ్రులు అందరికీ ఎన్నో రోజుల నుంచి వేచి ఉన్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 148 చెక్కులు పంపిణీ చేశారు. మహేశ్వరం మండలంలో ఇప్పటివరకు 2500 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లను అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు దానితోపాటు తులం బంగారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు అందజేస్తామని మరచిపోయారని అన్నారు.ఇప్పటివరకు అట్టి హామీ అమల్లోకి తేలేదు కాబట్టి త్వరితగతిన అట్టి హామీని పూర్తి చేయవలసిన అవసరం ఎంతో ఉందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా మహేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డిడి) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం ఎంఎల్‌ఏ పి. సబితా ఇంద్రారెడ్డి విద్యార్థినిలకు నులిపురుగుల నివారణ ఔషధాలనువేశారు. ప్రజా ప్రతినిధులు, మహిళాలలు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/రాజేంద్ర నగర్:** పురుగుల నివారణ మాత్రలను తప్పని సరిగా పిల్లలకు వేయించాలని హైదర్‌షాకోట్ ఆరోగ్య ఉప కేంద్ర మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్(మహిళ) టీ.అమృత అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ పరిధిరలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల,కళశాలలకు చెందిన ఏడాది నుంచి మాత్రలను పంఫిణీ చేశారు. హైదర్‌షాకోట్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు సీతల్,రాజ్‌కుమార్, కవిత, సత్య,రాణి, క్రిష్ణ,మదన్‌కుమార్,ఆశవర్కర్లుఅరుణ, యం,రమాలున్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రజాపక్షం/రాజేంద్రనగర్:** వి ద్యార్థులందరు తప్పని సరిగా జాతీయ నులిపురుగులు దినం రోజును పురస్కరించుకుని తప్పని సరిగా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకొని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీమందిర్ దేవాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు జరిగిన జాతీయ నులి పురుగుల దినం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ లతాప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖాధికారులతో కలిసి హాజరైయ్యారు.

## సమాజానికి అక్షరాన్ని అంకితం చేసిన రామోజీరావు



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** ఎప్పుడూ సమాజ హితానికేఅక్షరాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి రామో జీరావు అని కాంగ్రెస్‌ప్రచారకమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. గురువారం ప్రముఖ సంస్థ ఆకృతిఆధ్వర్యంలో నాగోల్‌లోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు దివ్య సంస్మరణ సభలో రామోజీరావు చిత్రాపటాన్నికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాల కోసం, ఒత్తిళ్లకు తల ఒగ్గకుండా నిజాన్ని నిర్భయంగా రాసిన వ్యక్తి రామోజీరావు అంటూ ప్రసంగించ్చారు. సీనియర్ పాత్రికేయులు టి. ఉదయవర్లు ప్రసంగిస్తూ ఆయన చేపట్టిన అన్నింటిలో అత్యంత విజయవంతమైనగొప్ప వ్యాపారదక్షుడు అన్నారు. రైతులపై ఆయన అత్యంత ప్రేమ, గౌరవం, అభిమానం కలిగిన గొప్ప మనావతావాది అని పేర్కొన్నారు. ఈనాడు స్టేట్ డెస్క్ సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఆయన జీతం ఇచ్చారు అనడం కంటేనాకు జీవితాన్ని ఇచ్చారు ఆనడం సబబు అన్నారు. ఆకృతి సుధాకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ, ఉప్పల స్వప్న, భాగ్యలక్ష్మి , మంజుల, సర్వాచారి, హర్ష, శివ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలులో మంటలు

ఘటనా స్థలం సందర్శించిన జిఎం అరుణ్ కుమార్‌జైన్



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగూడ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపైన గురువారం ఉదయం రైల్లో మంటలు చెలరేగాయి. ఉదయం 10.30 గంటల సమయంలో ఒక్కసారిగా రెండు ఏసీ బోగీలలో మంటలు చెలరేగినట్లు రైల్వే శాఖ అధికారులు గుర్తించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాగా, ప్రమాద సమయంలో రైల్ కోచ్‌లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు.

**ప్రమాద ఘటనపై రైల్వే జిఎం విచారం**

కాగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగూడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన మంటలు వ్యాపించడం పట్ల దక్షిణ మధ్య జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ విచారం వ్యక్తం చేసి ప్రమాద ఘటనను సందర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన ఘటనను ఆయన పరిశీలించారు. గురువారం ఉదయం 10.30 గంటలకు మెయింటెనెన్స్ కోసం నిలచియున్న ప్యాంట్రీ కార్ కోచ్‌లో మంటలు చెలరేగాయని, కోచ్ మెయింటెనెన్స్ సిబ్బంది కోచ్ నుండి పొగలు రావడాన్ని గమనించిన వెంటనే సంబందిత అధికారికి సమాచారం అందించారన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వ అగ్నిమాపక శాఖకు సమాచారం అందజేశారని, ఈ లోపు స్టేషన్‌లోని రైల్వే సిబ్బంది వెనువెంటనే ఘటనాస్థలికి చేరుకుని అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపు చేశారన్నారు. మంటలు ఇతర కోచ్‌లకు వ్యాపించకుండా అగ్నికి గురైన కోచ్‌ను ముందస్తు జాగ్రత్త చర్యగా ఇతర కోచ్‌ల నుండి వేరుచేశారన్నారు. ఉదయం 11.30 గంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. తదుపరి అగ్నిప్రమాద సంఘటనకు సంబందించిన అంశాలపై సమీక్షించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డివిజనల్ అధికారులను జైన్ ఆదేశించారు. సికింద్రాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ జరిగిన సంఘటనపై జనరల్ మేనేజర్‌కు వివరించారు.

## భూముల నుంచి రైతుల్ని తొలగించొద్దు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**కాళేశ్వరంప్రాజెక్టులో అంతర్భాగమైన అనంతగిరి రిజర్వాయర్ నిర్మాణం కోసం రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట అనంతగిరిలోభూసేకరణ తీరును హైకోర్టు తప్పుపట్టింది. కోర్టుకు వచ్చిన రైతులకు ఆరు వారాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలంది. అప్పటి వరకు రైతులను భూముల నుంచి ఖాళీ చేయించరాదని తీర్పు చెప్పింది. సుమారు 25 మంది రైతులు ఐదేళ్ల క్రితం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూరేపల్లి నంద తీర్పు వెలువరించారు. అనంతగిరి రిజర్వాయర్ కోసం 300లకు పైగా ఎకరాల భూమి సేకరణకు 2017లో ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చింది. భూములు విలువ పెంచాక భూసేకరణ చేయాలని రైతుల గోడును పట్టించుకోలేదు. తీసుకునే పరిహారం చాలదనే అభ్యంతరాలను భూ సేకరణ అధారిటీకి పంపాలన్న అభ్యర్థనను కూడా పట్టించుకోలేదు..అని రైతుల వాదన. చట్ట ప్రకారం చేశామని ప్రభుత్వం కూడా వాదించింది. ప్రభుత్వ వాదనలకు ఆధారాలు చూపలేదని తేల్చిన హైకోర్టు పైవిధంగా తీర్పు వెలువరించింది.

# ఫేస్ రికగ్నిషన్‌తో అక్రమాలకు చెక్

అదనపు కమిషనర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసిలో పారిశుద్య కార్మికుల హాజరుకు సంబంధించి చోటు చేసుకుంటున్న అక్రమాలను అరికట్టేందుకు నూతనంగా అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ ను విధానాన్ని క్షేత్ర పరిధిలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం దోమలగూడ ప్రాంతంలోని ఏవీ కాలేజీ వద్ద కవాడిగూడ ఎస్‌ఎఫ్‌ఏ పరిధిలో గల శానిటేషన్ బృందాల హాజరు నమోదు పై ఫేస్ రికగ్నిషన్ యాప్ లో చేస్తున్న హాజరువిధానం స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జి హెచ్ ఎంసి లో ఏప్రిల్ నుండిఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టంను అమలు చేస్తున్నామని, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పని చేస్తుందని, ఫేషియల్ రికగ్నిషన్ హాజరుకు పని చేసే కార్మికులు రోజు విధులకు హాజరై న వారు యాప్ లో తమ ముఖం చూపి, కండ్లు బ్రింక్ చేస్తేనే హాజరు నమోదవుతుందన్నారు.వెలుతురు సరిగ్గా లేకపోయినాఈ యాప్ పనిచేస్తుందన్నారు. ఇప్పటీ వరకు అమలు చేసిన బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టంకు ప్రతి ఏటా రూ.2కోట్లు ఖర్చు అవుతుండగా,ఫేస్ రికగ్నిషన్ సిస్టంకుకేవలం రూ.60 లక్షల ఖర్చు మాత్రమే అవుతుందన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా జిహెచ్‌ఎంసిలో పనిచేస్తున్న 19,700 మంది శానిటేషన్ వర్కర్ల రోజు వారీ అటెండెన్స్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. పారిశుద్య కార్మికుల ప్రతిరోజు ఉదయం ఐదు నుండి 6 గంటల లోపు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శానిటేషన్ కార్మికులకు ఆధార్ బయోమెట్రిక్ ద్వారా నెలసరి వేతనాలకు రూ.33.5 కోట్ల ఖర్చు అవుతుండగా ఫిషియల్ రికగ్నేషన్ ద్వారారూ. 31 కోట్లకు తగ్గే అవకాశం ఉందన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానంలో అనేక అక్రమాలు చోటు చేసుకోగా, .ఈ నూతన పద్దతి ద్వారా ఖచ్చితమైన హాజరుతో పని చేసిన వారికే పూర్తి వేతనాలు పొందే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

**14న సాంకేతిక సమస్య**

జూన్ 14న గూగుల్ ప్లే స్టోర్ లో ఏఐటస్ యాప్ ను ఆపివేయడంతో, సాంకేతిక సమస్య కారణంగా14 ,15వ తేదీలలో యాప్ పని చేయకపోవడతో సమస్య ఏర్పడిందన్నారు.అయినప్పటికీ కొందరు శానిటేషన్ ఫీల్ అసిస్టెంట్లు సానిటేషన్ వర్కర్ల ఫోటోలతో సంబంధిత యాప్ లో హాజరు నమోదు చేయడానికి ప్రయత్నించారని, సుమారు 87 మంది వర్కర్ల హాజరు నమోదుకు ప్రయత్నించగా, 10 నుండి 15 మంది హాజరు నమోదు కాగా, మిగిలిన వారిది క్యాప్చర్ కానట్లు గుర్తించామని తెలిపారు. ఈ విషయంలో సంబంధిత ఎస్‌ఎఫ్‌ఎలపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.మరోసారిఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ప్రతి నెల యాప్ అప్డేట్ చేసి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం



**పజాపక్షం/చర్లపల్లి:** మెడిసిన్ విద్యార్థికి బిఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం కాలనీకి చెందిన ప్రశాంత్‌కు ఉస్మానియా మెడికల్ కాలేజీలో 3వ సంవత్సరం చదువుతున్నాడు.మెడిసిన్ చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ట్రస్టు ద్వారా మినిస్టర్స్ క్వాటర్స్‌లో మంత్రి చేతుల మీదుగా అందజేశారు.మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు 5 సంవత్సరాల ఫీజును చెల్లిస్తున్న బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తాడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యులకు సరైన గుర్తింపు లభించాల్సిందే..



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** పలు సార్లు తామెదర్కొంటున్న చిరకాల పరిష్కారానికి హామీలు లభిస్తున్నా అమలు కాలేక పోతున్నాయని, ఈ విషయంలో ఎంపిగా ఈటెల రాజేందర్ సహకరించాలని తెలంగాణా ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు కల్సి మరో సారి తమ సమస్యల వినతిపత్రం సమర్పించారు. తనకు ఆర్ ఎంపి వైద్యుల సమస్యల పట్ల అవగాహన ఉందని, సమాజంలో తక్కువ ఫీజుతో సామాన్య ప్రజానీకానికి రేయిబవళ్లు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించగలిగే ఆర్ఎంపి వైద్యులకు సరైన గుర్తింపు లభించేలా చూస్తానని ఎంపి వారికి హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయాలని చిన్నారుల భవితవ్యానికి పాటుపడాలని శామీర్‌పేట ఎంపిపి ఎల్లుబాయిబాబు అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు మాత్రలు వేయాలని అన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత తగ్గి పోషణ మెరుగుపడుతుందన్నారు.మెరుగైన మానసిక అభివృద్ధి జరుగుతుందన్నారు. శారీరకంగా విద్యార్థుల పెరుగుదల ఉంటుందని పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**దమ్మాయిగూడ:**నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని కౌన్సిలర్ కొత్త సురేఖభాస్కర్ గౌడ్ అన్నారు .జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కౌన్సిలర్ అల్బెండజోల్ మాత్రలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 ఏళ్ల లోపువారిని గుర్తించి అల్బెండజోల్ మాత్రలను వేయలన్నారు. ఏఎన్ఎం మంగ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ ప్రతినిధి:** అంటు వ్యాధుల వ్యాప్తిని నివారించటంలో భాగంగా నులిపురుగుల మందును విద్యార్థులకు, పిల్లలకు వేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ రఘునాథస్వామి తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా గురువారం జవహర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ అనే మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జవహర్‌నగర్ మేయర్ శాంతిలతో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పరాన్న జీవుల ఇన్‌ఫెక్షన్ రేటునను తగ్గించటం, పేగు పురుగుల నిర్మూలన కోసం నులి పురుగుల మందును ఏడాది వయస్సు నుండి 19 ఏళ్ల వయస్సున్న వారికి పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో వేస్తుంటామన్నారు. జిల్లా డిప్యూటి డిఎంహెచ్ఓ డా.నారాయణరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సరస్వతి, ప్రోగ్రామ్ అధికారి సుధ, కౌశిక్, జవహర్‌నగర్ పిహెచ్‌సి వైద్యాధికారి డా. సుష్మ, సూపర్‌వైజర్ షౌకత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆల్బెండజోల్ మెడిసిన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యతో పాటు ఆరోగ్యం కాపాడుకోవడానికి వైద్యశాఖ అధికారులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, నర్సింగ్ గౌడ్, విఠల్ ముదిరాజ్, నరసయ్య, కళిం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి:** వినాయకనగర్ డివిజన్‌లోని వాజ్‌పాయినగర్‌లోని ఎంపిపి పాఠశాల, డివిబి పబ్లిక్ స్కూల్‌లలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, డా.భువన్‌లు ఏర్పాటు చేసిన నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. నులి పురుగుల నివారణ కోసం ప్రపంచ వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంటు వ్యాధుల నివారణ కోసం తల్లిదండ్రులు 19 ఏళ్ల పిల్లలకు నులి పురుగుల మాత్రలను వేయాలన్నారు. డివివి స్కూల్ రీజనల్ డైరెక్టర్ శేషాద్రి, ఎంపిపి స్కూల్ ప్రిన్సిపాల్ శిల్ప, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, నవీన్, భాగ్య లక్ష్మి , సాయి సురేష్, గోపాల్, శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.

**మౌలాలి:** నులి పురుగుల జాతీయ దినోత్సవం పురస్కరించుకొని మౌలాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, పిహెచ్‌సి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రిషిత, శానిటేషన్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ :**ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కనీస కర్తవ్యమని నవాబ్ పేట్ జడ్పీటీసీ కాలే జయమ్మ అన్నారు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలోని ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పాండు ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జడ్పిటిసి జయమ్మ నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిల్లల ఆరోగ్య సంరక్షణకు తల్లిదండ్రులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొ ని ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. నులి పురుగుల వల్ల రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. నులి పురుగుల నివారణకు తల్లిదండ్రులు ఒక సంవత్సరం నుంచి 19ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. నులి పురుగులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కలుషిత ఆహారం తీసుకోవద్దని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి:** నులి పురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాల్లో ముందుగా శుభ్రత పాటించటం అతి ముఖ్యమని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ గురువారం గౌతంనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులి పురుగుల మందు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిహెచ్‌సి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించటంలో భాగంగా మలవిసర్జన అనంతరం చేతులను ఖచ్చితంగా కడుగుకోవాలని, అదే విధంగా భోజనానికి ముందు, తర్వాత చేతుల శుభ్రం అవసరమనన్నారు. నులి పరుగుల మాత్రలు రెండేళ్ల వయస్సులోపు వారికి సగం టాబ్లెట్, 19 ఏళ్ల పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్టు(400 గ్రా)లు వేయాలన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి రెండో దశ నులి పురుగుల మందుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ ఎంలు, స్థానిక ప్రతినిధులు, పాల్గొన్నారు.



# బడిని గుడిలా భావించాలి

కలెక్టర్ ప్రతిక్ జైన్



**ప్రజాపక్షం / కొడంగల్:** చదువు వల్లనే సమాజంలో సమూల మార్పులు సాధ్యమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్ కుమార్ సమక్షంలో వేశారు. ముందుగా విద్యార్థులు కలెక్టర్‌కు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు చదువును అందించే బడి గుడిలాగ భావించాలని గుడిలో విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో విద్యాను అభ్యసించాలని తెలిపారు. అధికారులు పైన విద్యార్థులు మట్టిలో కూర్చోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. విద్యాను అభ్యసించే విద్యార్థులు మట్టిలో కాకుండా వారికి కార్పెట్ వేసి కూర్చోబెట్టాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యాపై ఎవరైన నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యవల్లనే దేశభవిష్యత్తును మార్చగలమన్న అబ్దుల్ కలాం వ్యాఖ్యాలను గు ర్తు చేస్తు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హితోపదేశం చేశారు. ఆరోగ్య వంతమైన 19 సంవత్సరాల పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని కలెక్టర్ అదేశించారు. నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మంద బుద్ధి, రక్తహినత, చదువుపై ఏకగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని వీటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణి చేయిస్తోందని అన్నారు. జిల్లాలోని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడి కేంద్రాల్లో బాలబాలికలకు సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి మాత్రలను పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశించారు. తల్లీదండ్రులు తమ పిల్లలకు అల్బెండజోల్ మాత్రాలు వెయించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**అమ్మ ఆదర్శ పనులలో జాప్యం**

**విద్యాశాఖ అధికారిపై మండిపడిన కలెక్టర్**

కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో సాగుతున్న అమ్మ ఆదర్శ పనులలో జాప్యం జరుగుతుందని కలెక్టర్ ఆగ్రహాం వ్యక్తం చేశారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి సారి కొడంగల్‌లో పర్యటించిన కలెక్టర్ పాఠశాలల పురోగతిపై పర్యవేక్షించారు. బాలుర ఉన్నత పాఠశాలలో తరగతి గదులకు కిటికిలు, తులుపులు సరిగ్గా లేవని, శిథిల్యావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులలోనే విద్యార్థులు కూర్చోని చదువుతుండటంపై విద్యా శాఖ అధికారి రేణుకదేవిపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఎన్‌టిపిసి ద్వారా నిర్మించిన మూత్రశాలలు మరుగున పడటంతో ప్రదానోపాధ్యాయులపై మండిపడ్డారు. విద్యార్థులకు మూత్రశాలాలు ఉండగ బయటకు ఎందుకు పోతున్నారని, త్రాగు నీరు సరిగ్గా లేదు, విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఫైర్ అయ్యారు. ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్‌కుమార్, డిప్యూటి డిఎంఎచ్‌వో రవీంద్ర యాదవ్, జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, తహాశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషినర్ బలరాంనాయక్, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఉషారాణి, ఇన్‌చార్జి ఎంఈవో రాంరెడ్డిలతో పాటు ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## నులిపురుగుల బారిన పడకుండా నిరోధించుకోవాలి: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి నేరేడ్‌మెట్ డివిజన్‌లోని సప్తగిరి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల మందు ఆల్బ్ండజోల్ మాత్రల పంపిణీ చేసారు. అంటు వ్యాధులు సోకకుండా ఏడాది వయస్సు నుండి 19 ఏళ్ల మధ్య ఉన్న విద్యార్థినీ విద్యార్థులు, పిల్లలు అందరూ ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని, నులిపురుగుల బారిన పడకుండా నిరోధించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం : మంత్రి పొన్నం

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** సేవా దృక్పథంతో వైద్య విద్యార్థికి పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనీయుడంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ఎమ్మెల్యే గత కొన్నేళ్లుగా బిఎల్ఆర్ ట్రస్ట్ పేరిట నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఉస్మానియా వైద్య కళాశాలలో ప్రస్తుతం మెడిసిన్ చదువుతున్న చక్రిపురం కాలనీ నివాసి ప్రశాంత్‌కు పూర్తి స్థాయిలో చెల్లిస్తున్న ఐదేళ్ల ఫీజు గురువారం మరో సారి మంత్రి పొన్నాల నివాసానికి వెళ్లి ఆయన చేతుల మీదుగా విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు పెరపు దేవమణి, నర్సింహ, బిఆర్ఎస్‌కుచెందిననేమూరిమహేష్‌గౌడ్,రాజేశ్వరరెడ్డి,శ్రీకాంత్‌రెడ్డిలుపాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/దుండిగల్:** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్.ఈ సత్యనారాయణ తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చా సమావేశం నిర్వహించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అదే విధంగా వర్షా కాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్ లు, ఎస్ఎన్‌డిపి నాలా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్ ప్యాచ్ వర్క్స్, పెరిగిన చెట్లు, విద్యుత్ తీగలు, స్తంభాలు, వరద నీటి తొలగింపు చర్యలు, పురాతన నిర్మాణ సముదాయాల పట్ల జాగ్రత్త, వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, మాన్సూన్ టీమ్, ఆయా విభాగాల అధికారులతో సుధీర్ఘంగా చర్చించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఎంఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/తాండూరు:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రధాన్యతను ఇస్తుందని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళశాల అదనపు గదులు, ప్రహారి గోడ, మరుగు దోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎన్‌టిఆర్ నగర్‌లో అంగన్‌వాడి, భవనం, డ్వాక్రా భవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ తాండూరును విద్యారంగంలో ముందుకు తీసుక పోవడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ పక్క నియోజకవర్గం కావడంతో తాండూరుకు అధిక నిధులు తీసుకవచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. తాండూరుకోడంగల్ మద్యనే మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. అమ్మ ఆర్శ పాఠశాల కింద ప్రతి బడిలో కనీస సౌకర్యాలను తీర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, జడ్పీటిసి ధారాసింగ్, కౌన్సిలర్‌లు విజయదేవి,నిరాజబాల్‌రెడ్డి, మదుల, మమత, రాము, రవిరాజు, నాయకులు రావుఫ్, పట్టణ పార్టీ అధ్యక్షులు అబీబ్ లాల, కళాశాల కోఆర్డనేర్ శంకర్ నాయక్ ప్రిన్సిపల్ , స్థానిక నాయకులు బాతుల వెంకట్, నాగు, ప్రజాప్రతనిధులు పాల్గోన్నారు.

**అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం**

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గ పరిధిలోని యాలాల మండలానికి చెందిన 80మంది లబ్దిదారులకు ప్రజాభవన కార్యాలయంలో రూ.8009280 విలువగ షాధి ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం కానుకను ఆడపిల్లలకు అందజేయనున్నారని అన్నారు. అందుకు ఈ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకంలో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లలక పెండ్లి ఖర్చు భారం తగ్గిందన్నారు. రాష్ట్రంలోని న్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి పేదింటి ఆడపిల్ల మేడలలో బంగా ఉండాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం త్వరోలనే తులం బంగారం అందజేయన్నుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశ్వర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ ఆక్బర్ బాబ, నాయకులు భీమయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సంగం లక్ష్మీ బాయి రెసిడెన్సియల్ పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా శాసన సభ స్పీకర్ పాల్గోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా ,ఆరోగ్యంపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుదని ,ప్రవేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు విద్యాతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనపర్చచాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మగవారితో సమానంగా మహిళలు కూడా ప్రతి రంగంలో రాణిస్తున్నారని , విద్యార్థి దశ నుండి విద్యాతో పాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను కనబరచలని అన్నా రు. బాలికల ఆరోగ్యం విషయంలో జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బాలిక రక్షణకోసం కంపౌండ్ వాల్ నిర్మాణం ,స్కూల్ నందు మైలిక సదుపాయలు కలిపించి, హస్పటల్స్ ఏర్పాటు చేసి, వికారాబాద్ జిల్లా ను అభివృద్ధి ఉండేలా చేస్తామన్నారు. విద్యార్థులు అందరు విద్యాలో ముందడలని ,ఫుడ్ విషయంలో ఏమైనా సమస్యలు ఏర్పాడితే అధికారుల దృష్టికి తెవలాన్నారు. నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించుకోవాలన్నారు. అన్నారు. సంవత్సరలో రెండు మార్లు ఈ మాత్రలు వేస్తారని ,జిల్లాలో 119 వయస్సుగల చిన్నరులు ,ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ,ఎస్సీ ,ఎస్సీ ,బీసీ ,మైనర్టీ హస్టల్ లలో గురుకులాలు ,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూయించారు. ఈ రోజు విస్సాయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతు విద్యార్థులు శ్రద్ధ క్రమశిక్షణ తో విద్యాను అభ్యసించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అందరు బాగా చదువుకొని రాజకీయంగా అధికారిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీచ్ ఇవ్వగా ఉపాధ్యాయులను పిల్లలను అభినందించారు. అనతరం ప్రిన్సిపల్ రమణమ్మ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ,వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి ,మంజుల రమేష్ ,జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థిని ,విద్యార్థులు ప్రజాప్రతినిధులు ,సంబందిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రజాపక్షం/బోడుప్పల్:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో పాటు నగర పాలక సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్,కొల్తూరి మహేష్, బచ్చ రాజు,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, జావీద్ ఖాన్, యాసారం మహేష్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, వెంకన్న,జోగి రెడ్డి, శంకర్ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్ చంద్రారెడ్డి

**ప్రజాపక్షం/నాగారం:** గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలో ని 19వ వార్డులో ఏర్పాటు చేస్తున్న గంథాలయాన్ని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ సురేష్‌తో కలసి చైర్మన్ చంద్రారెడ్డి పరిశీలించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో గురువారం సెక్రెటరీ గ్రంథాలయాన్ని పరిశీలించారని, త్వరలో గంథాలయాలో పుస్తకాలను ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేస్తామని,ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ తెలిపారు. కమిషనర్,కౌన్సిలర్ సుర్వీ శ్రీనివాస్‌గౌడ్,కోఆప్షన్ సభ్యులు షఫీ,మేనేజర్ చం ద్రశేఖర్, డిఈ, మున్సిపల్, గ్రంథలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాలలు పనిచేయాలి

**ప్రజాపక్షం / కొడంగల్ :** ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రైవేట్ పాఠశాలలు పనిచేయాలని ఇన్‌చార్జి ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతు నియోజకవర్గంలోని కొడంగల్, బోంరాస్‌పేట, దుద్యాల్ మండల కేంద్రాలలోని ఆయా ప్రైవేట్ పాఠశాలలు ప్రభు త్వ నియమ నిబంధనలకు లోబడి ఫీజులు వసూళ్లు చేయాలని, విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు, స్టడీ మెటిరియల్స్, తదితర సామాగ్రిలను పాఠశాలలో అమ్మరాదని తెలిపారు. ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేరాలను ఛేదించటంలో ఐటి సెల్, సిసిటివిల ఉపయోగం

రాచకొండ కమిషనర్ డా.తరుణ్‌జోషి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** సాంకేతను వినియోగించుకొంటూ సంక్లిష్టమైన నేరాలను ఛేధించటంలో ఐటి సెల్, సిసిటివి బృందాల సాంకేతికపరమైన కృషిని రాచకొండ కమిషనర్ డా.తరుణ్‌జోషి ప్రశంసించారు. గత కొద్ది నెలల్లో కమిషనరేట్ పరిధిలో చోటు చేసుకొన్న అతి ముఖ్యమైన కేసులను పరిష్కరించటంలో విశేష ప్రతిభ కనపరచిన పోలీసు సిబ్బందికి ఆయన నగదు పురస్కారాన్ని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం అందించారు. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్ కేసు, చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాపర్టీ కేసు, భువనగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్‌లతో పాటు పలు కేసులు ఛేధించి నేరస్తులను కటకటాలకు వెనక్కు పంపటంలో ఈ విభాగాలు ప్రతిభ కనపరచారన్నారు. పలు ప్రాంతాలు, కూడళ్లు, వ్యాపార సంస్థలు, పార్కులు, బస్టాండ్‌లు, షాపింగ్ మాల్స్, థియేటర్లు, ప్రజా సంచారం ఎక్కువగా ఉండే విద్యా సంస్థల వద్ద ఏర్పాటు చేసిన సిసిటివిల ద్వారా చోరీలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగుతున్న నేరాల్లో నిందితులను పట్టుకోవటంలో ఉపయోగపడుతున్నాయన్నారు. ఐటి సెల్ ఎసిపి నరేందర్‌గౌడ్, ఇనస్పెక్టర్ సుధాకర్‌లతో ఈ విభాగాలకు చెందిన ఇతర సిబ్బంది కమిషనర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి

**ప్రజపక్షం/బోడుప్పల్:** తెలంగాణ రాష్ట్ర విప్, ఆలేరు ఎమ్మెల్యే, బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ డిమాండ్ చేశారు. గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని తన కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బీఆర్ఎస్ అసమర్థ పాలన కారణంగా 2014 నుంచి ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనకబడిందని మండిపడ్డారు. బీసీ సామాజి వర్గానికి చెందిన బీర్ల అయిలయ్యను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకు బీఆర్ఎస్ లోని బడా నేతలంతా ఏకమైనా..ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందినవాడన్నారు. 1940లో కాంగ్రెస్ ను రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప కురుమ ప్రారంభించి అధ్యక్షుడిగా కొనసాగాడని, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలను గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని, అసెంబ్లి ఎన్నికల్లో గొల్లకురుమలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. వారి ప్రతినిధిగా ఉన్న బీర్ల అయిలన్నకు మంత్రి వర్గంలో అధిష్టానం అవకాశం ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# క్రీడ

# నిప్పులు చెరిగిన బుమ్రా..

## అఫ్గానిస్థాన్‌పై భారత్ ఘన విజయం!



**బ్రిడ్జిటౌన్ :** టి20 ప్రపంచకప్ 2024లో టీమిండియా జైత్ర యాత్ర కొనసాగుతోంది. గ్రూప్1లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో గురువారం జరిగిన సూపర్8 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా.. 47 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో సూరీడు చెలరేగితే.. బౌలింగ్‌లో బుమ్రా(3/7) నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అఫ్గాన్ బౌలర్లలో ఫజలక్ ఫరూఖీ(3/33), రషీద్ ఖాన్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. నవీన్ ఉల్ హక్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 134 పరుగులకు కుప్పకూలింది. అజ్మతుల్లా ఒమర్జాయ్(20 బంతుల్లో 2 ఫో ర్లు, సిక్స్‌తో 26), నజిబుల్లా జద్రాన్(19) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/7), అర్ష్‌దీప్ సింగ్(3/36) మూడేసి వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీశారు.

నిప్పులు చెరిగిన బుమ్రా.. 182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జస్‌ప్రీత్ బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో అఫ్గాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్(11) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే ఇబ్రహీమ్ జద్రాన్(8)ను అక్షర్ పటేల్ ఔట్ చేయగా.. హజ్రతుల్లా జజై(2)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. దాంతో అఫ్గాన్ 23 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒ మర్జాయ్ ఆచితూచి ఆడారు. దాంతో పవర్ ప్లేలో అఫ్గాన్ 3 వికెట్లకు 35 పరుగులు చేసింది. అ నంతరం మరింత నిలకడగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ 44 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేసింది. కానీ కుల్దీప్ యాదవ్ గుల్బాదిన్ నైబ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చి దెబ్బతీసాడు.

### అదరగొట్టిన అర్ష్‌దీప్ సింగ్..

ఆ వెంటనే అజ్మతుల్లా ఒమ్జాయ్(20)ను జడేజా ఔట్ చేయగా.. నజిబుల్లా జద్రాన్(19)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ఓ సిక్సర్‌తో దూకుడు కనబర్చిన మహమ్మద్ నబీ(14)ని కుల్దీప్ క్యాచ్ ఔట్ చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ర షీద్ ఖాన్(2), నవీన్ ఉల్ హక్(0) వరుస బ ంతుల్లో ఔటయ్యారు. ఆఖరి బంతికి నూర్ అ హ్మద్(12) ఔటవ్వడంతో భారత్ విజయం లాంఛనమైంది.

# బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఇంగ్లాండ్‌తో సిరీస్‌లు..

**న్యూఢిల్లీ :** టీమ్‌ఇండియా సీనియర్ పురుషుల జట్టు 2024–25 మధ్య స్వదేశంలో ఆడే సిరీస్‌ల షెడ్యూల్‌ను బిసిసిఐ ప్రకటించింది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌తో భారత జట్టు పలు సిరీస్‌ల్లో తలపడనుంది. సెప్టెంబరులో బంగ్లాదేశ్ జట్టు.. భారత పర్యటనకు రానుంది. టీమ్ ఇండియాతో రెండు టెస్టులు, మూడు టి20లు ఆడనుంది. మూడు టెస్టుల కోసం న్యూజిలాండ్ టీమ్ అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించనుంది. కొత్త సంవత్సరం (2025)లో ఇంగ్లాండ టీమ్ భారత్‌కు రానుంది. టీమ్‌ఇండియాతో ఐదు టెస్టులు, మూడు వన్డేలు ఆడనుంది.

**బంగ్లాదేశ్ టూర్ షెడ్యూల్**

| | |
|---|---|
| తొలి టెస్టు: | సెప్టెంబరు 19 24 (చెన్నై) |
| రెండో టెస్టు: | సెప్టెంబరు 27 అక్టోబర్ 1 (కాన్పూర్) |
| **మూడు టీ20ల సిరీస్** | |
| తొలి టీ20: | అక్టోబర్ 6 (ధర్మశాల) |
| రెండో టీ20: | అక్టోబర్ 9 (ఢిల్లీ) |
| మూడో టీ20: | అక్టోబర్ 12 (హైదరాబాద్) |

**న్యూజిలాండ్ టూర్ వివరాలు**

| | |
|---|---|
| మొదటి టెస్టు: | అక్టోబర్ 16 20 (బెంగళూరు) |
| రెండో టెస్టు: | అక్టోబరు 24 28 (పుణె) |
| మూడో టెస్టు: | నవంబర్ 1 5 (ముంబయి) |

**ఇంగ్లాండ్ టూర్**

**ఐదు టీ20ల సిరీస్**

| | |
|---|---|
| తొలి టీ20: | 22 జనవరి 2025 (చెన్నై) |
| రెండో టీ20: | 25 జనవరి 2025 (కోల్‌కతా) |
| మూడో టీ20: | 28 జనవరి 2025 (రాజ్‌కోట్) |
| నాలుగో టీ20: | 31 జనవరి 2025 (పుణె) |
| ఐదో టీ20: | 2 ఫిబ్రవరి 2025 (ముంబయి) |
| **3 వన్డేల సిరీస్** | |
| తొలి వన్డే: | 6 ఫిబ్రవరి 2025 (నాగ్‌పూర్) |
| రెండో వన్డే: | 9 ఫిబ్రవరి 2025 (కటక్) |
| మూడో వన్డే: | 12 ఫిబ్రవరి 2025 (అహ్మదాబాద్) |

# ఆ ఒక్కటి మార్చుకోవద్దు..

## బుమ్రాకు విండీస్ స్టార్ కీలక సూచన



**న్యూఢిల్లీ :** భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా టి20 ప్రపంచకప్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఐపిఎల్ ఫామ్‌ను కొనసాగిస్తూ వికెట్లు తీస్తున్నాడు. భారత విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న బుమ్రాపై విండీస్ క్రికెట్ దిగ్గజం కర్ట్‌లీ ఆంబ్రోస్ ప్రశంసలు కురిపించాడు. తాను అతడికి పెద్ద అభిమానిని అంటూనే.. బుమ్రాకు కీలక సూచనలు చేశాడు. ఇతర పేసర్లతో పోలిస్తే ఈ భారత బౌలర్‌కు విభిన్నమైన శైలి ఉండటం కలిసొచ్చే అంశమని వ్యాఖ్యానించాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా గురించి చెప్పే ముందు.. నేను అతడికి పెద్ద అభిమానిని అని గర్వంగా చెబుతా. అతడిని తొలిసారి చూసినప్పటి నుంచి ఇదే భావన. అసాధారణమైన విలక్షణ బౌలర్. అత్యంత ప్రభావం చూపించగల క్రికెటర్. మామూలుగా ఫాస్ట్ బౌలర్లతో పోలిస్తే బుమ్రా విభిన్నంగా ఉంటాడు. అన్నిఫార్మాట్లలో భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కొన్నేళ్ల కిందట ఆంటిగ్వా వేదికగా జరిగిన మ్యాచ్ సందర్భంగా బుమ్రాను కలిశా. అతడి బౌలింగ్ చూడటాన్ని ఆస్వాదిస్తా. నాకున్న అనుభవం ప్రకారం.. ఏ ఇద్దరు పేసర్లు ఒకేలాంటి శైలిలో బౌలింగ్ చేయలేరు. కొన్ని పోలికలు మాత్రం ఉంటాయి. కానీ, బుమ్రా బౌలింగ్‌ను ఎవరూ అందుకోలేరు. అందుకే, గాయాల బారిన పడనంత వరకూ బుమ్రా తన బౌలింగ్ శైలిని అస్సలు మార్చుకోకూడదు. ఇప్పుడున్న దాని వల్ల అధికంగా ఒత్తిడి పడుతుందని నేను అనుకోవడం లేదు. అయితే, నేనేమీ మెడికల్ ఎక్స్‌పర్ట్‌ను కాదు. బిషప్‌ను తీసుకుంటే.. అతడిది పర్‌ఫెక్ట్ బౌలింగ్ యాక్షనే. కానీ, చాలాసార్లు గాయపడ్డాడు'' అని ఆంబ్రోస్ తెలిపాడు.

# 'కల్కి'పై కామెంట్స్ చేసిన దీపికా



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ మైథాలజీ మూవీ కల్కి 2898 ఎడి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునే, దిశా పటాని లు ఫీమేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కి సంబందించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ముంబైలో నిర్వహించారు. ఈ వేడుకలో హీరోయిన్ దీపికా పదుకొనె పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ చిత్రంలో నటించడం పట్ల పలు వ్యాఖ్యలు చేశారు. అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ అని, ఎంతో నేర్చుకున్నా అని అన్నారు. పర్సనల్ గా, ప్రొఫెషనల్‌గా ఈ చిత్రం ఎంతో ఉపయోగపడింది అని అన్నారు. అమితాబ్ బచ్చన్ చెప్పినట్లుగా మొత్తం డిఫరెంట్ వరల్‌లో ఉన్నట్లు అనిపిస్తుంది అని అన్నారు. అంతే కాక డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో వర్క్ చేయడం అద్భుతమైన అనుభవం అని పేర్కొన్నారు.



# ఫియర్ సాంగ్: లిరికల్ వీడియో రిలీజ్!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర. ఈ చిత్రం ను సెప్టెంబర్ 27, 2024న వరల్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా దేవర చిత్రంకి సంబందించిన ఫియర్ సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ నేడు రిలీజ్ చేశారు. అంతకుముందు అనిరుద్ రవి చందర్ మరియు ఎన్టీఆర్ లతో ఉన్న వీడియో సాంగ్‌ను రిలీజ్ చేయగా, సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ పాటకి రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ రాయగా, అనిరుద్ రవి చందర్ పాడటం జరిగింది. అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సైఫ్ అలీఖాన్,ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకోలు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నందమూరి తారక రామారావు ఆరట్స్ మరియు యువసుధ ఆరట్స్ బ్యానర్‌లపై నిర్మిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రీల్

# పవర్ స్టార్ 'భీమ్లా నాయక్'

## ఓఎస్టీ రిలీజ్‌కు డేట్ ఫిక్స్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ టైటిల్ రోల్‌లో, డైరెక్టర్ సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం భీమ్లా నాయక్. ఈ చిత్రం ఫిబ్రవరి 25, 2022న థియేటర్లలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టడం జరిగింది. రానా దగ్గుపాటి, నిత్యా మీనన్, సంయుక్త మీనన్, రావు రమేష్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు. ఈ చిత్రంకి సంబంధించిన ఓఎస్టీ (ఒరిజినల్ సౌండ్ ట్రాక్) పై థమన్ సోషల్ మీడియాలో క్లారిటీ ఇచ్చారు. జూన్ 28, 2024న సాయంత్రం 4:05 గంటలకు 70 ట్రాక్‌లతో కూడిన ఓఎస్టీ ను రిలీజ్ చేయనున్నారు. ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న అభిమానులకు ఇది సంతోషం కలిగించే వార్త అని చెప్పాలి. ఈ చిత్రంను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మించడం జరిగింది.

# పవర్‌ఫుల్‌గా 'అహో విక్రమార్క' టీజర్




దర్శకధీరుడు ఎస్ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'మగధీర' సినిమా అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ సినిమాలో విలన్ పాత్రలో నటించిన దేవ్ గిల్, తనదైన పర్ఫార్మెన్స్‌తో మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు. ఇక ఆ తరువాత పలు సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్నాడు. కాగా, దేవ్ గిల్ హీరోగా 'అహో విక్రమార్క' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'అహో విక్రమార్క' టీజర్ ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ప్యాక్డ్‌గా కట్ చేశారు. పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో దేవ్ గిల్ ఔట్ స్టాండింగ్‌గా కనిపిస్తున్నాడు. ఆయన చేసే యాక్షన్ సీన్స్, మూవీ లవర్స్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక ఈ సినిమాలో పవర్ఫుల్ డైలాగులు కూడా ఉండనున్నట్లు ఈ టీజర్ చూస్తే తెలుస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాను పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ చిత్రంలో ప్రవీణ్ టర్డే, తేజస్విని పండిత్, చిత్ర శుక్లా, పోసాని కృష్ణ మురళి, బిత్తిరి సత్తి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

# జమ్ములో అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు షురూ : ప్రధాని మోదీ



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోసం సన్నాహాలు మొదలయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం త్వరలోనే రాష్ట్ర హోదాను కూడా పొందనుందని అన్నారు. శ్రీనగర్‌లో రూ.1500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. శత్రువులకు తగిన సమయంలో దీటైన సమాధానం ఉంటుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న దాల్ సరస్సు వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమంలో మోదీ పాల్గొననున్నారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 అడ్డుగోడ తొలగిపోయిందని.. రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని అన్నారు. భారత్ రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలవుతోందన్నారు. ఇక్కడ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం గత పదేళ్లుగా కృషి చేస్తోందన్నారు. గడిచిన శతాబ్దంలో దేశం అస్థిర ప్రభుత్వాలను చూసిందని.. పదేళ్లలో ఐదుసార్లు సాధారణ ఎన్నికలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రపంచానికి భారత్ బలమైన సందేశం ఇచ్చిందన్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో జమ్ముకశ్మీర్‌లోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొందని.. తద్వారా వారు ప్రజాస్వామ్య విజయాన్ని సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 2000 మంది స్థానిక యువతకు నియామక పత్రాలు అందజేశారు. ఇక్కడ శాంతి, అభివృద్ధికి విఘాతం కల్పించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయని.. వాటిని సాగనివ్వమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

# లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా ఒడిశా సీనియర్ ఎంపి భర్తృహరి మహతాబ్



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా ఒడిశాకు చెందిన సీనియర్ ఎంపి భర్తృహరి మహతాబ్ వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒడిశాలోని కటక్ నుంచి ఏడుసార్లు విజయం సాధించిన భర్తృహరి.. స్పీకర్ ఎన్నిక పూర్తయ్యే వరకు లోక్‌సభ ప్రిసైడింగ్ అధికారిగా కార్యకలాపాలు నిర్వహిస్తారని తెలిపారు. 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారని.. ఆయనకు కె.సురేష్ (కాంగ్రెస్), టిఆర్ బాలు (డిఎంకె)తో పాటు రాధామోహన్ సింగ్ (బిజెపి), ఫగ్గన్ సింగ్ కులస్తే (బిజెపి), సుదీప్ బంధోపాధ్యాయ (టిఎంసి) చైర్‌పర్సన్‌ల ప్యానెల్ సహాయంగా ఉంటుందని మంత్రి తెలిపారు. భర్తృహరి మహతాబ్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజు జనతాదళ్‌ని వీడి బిజెపిలో చేరిన విషయం తెలిసిందే. కటక్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేసి ఏడోసారి విజయ దుందుభి మోగించారు. మరోవైపు, 18వ లోక్‌సభ సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 24, 25 తేదీల్లో కొత్త సభ్యుల ప్రమాణస్వీకారం జరగనుంది. జూన్ 26న స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు.

# యుజిసి నెట్‌పై ఎలాంటి ఫిర్యాదులు రాలేదు

## త్వరలోనే కొత్త తేదీ: కేంద్ర విద్యాశాఖ



**న్యూఢిల్లీ :** ఈ ఏడాది జరిగిన యుజిసి నెట్ జూన్ 2024 పరీక్షలో అక్రమాలు జరిగినట్లు నివేదిక అందడంతో కేంద్ర ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కేంద్ర విద్యాశాఖ అధికారులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరీక్షపై తమకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సుమోటోగా చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ గురువారం వెల్లడించారు. త్వరలోనే కొత్త పరీక్ష తేదీని ప్రకటిస్తామని తెలిపారు. 'నెట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, విశ్వసనీయత దెబ్బతిందని ఏజెన్సీలు ఇచ్చిన నివేదికతో మాకు అర్థమైంది. అందుకే పరీక్షను రద్దు చేశాం. ప్రస్తుతం దీనిపై దర్యాప్తును సిబిఐకి అప్పగించినందుకు ఇంతకంటే వివరాలను మేం వెల్లడించలేం. త్వరలోనే మళ్లీ పరీక్షను నిర్వహిస్తాం. బాధ్యులు ఎవరైనా సరే వారిపై కఠి న చర్యలు తీసుకుంటాం' అని జైశ్వాల్ వెల్లడించారు. జూ న్ 18వ తేదీన దేశంలోని అనేక నగరాల్లో ఒఎంఆర్ (పె న్ను, పేపరు) విధానంలో యుజిసి నెట్ పరీక్ష జరిగింది. దీనిని ఎన్‌టిఏ రెండు షిఫ్టుల్లో నిర్వహించింది. అయితే ఇందులో అక్రమాలు జరిగాయని కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో పని చేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి (ఐసిసిసి) చెందిన జాతీయ సైబర్ నేర హెచ్చరికల విశ్లేషణ విభాగం బుధవారం యుజిసికి నివేదిక ఇచ్చింది. దీంతో పరీక్షను రద్దు చేశారు.

### లీక్‌లు లేకుండా పరీక్షలు నిర్వహించలేరా?

కాంగ్రెస్‌ఓవైపు నీట్ యుపి పరీక్షలో అక్రమాలపై వివాదం కొనసాగుతున్న వేళ యుజిసి నెట్ పరీక్షను రద్దు చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనిపై ప్రతిపక్షాలు కేంద్రంపై ధ్వజమెత్తాయి. లీక్‌లు, మోసాలు లేకుండా మోదీ సర్కారు పరీక్షలు నిర్వహించలేకపోతోందంటూ ఎద్దేవా చేశాయి. మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్‌లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. మోదీ 'నీట్ పరీక్షా పే చర్చ'ను ఎప్పుడు నిర్వహిస్తారని ప్రశ్నించారు. 'మోదీజీ.. మీరు పరీక్షల సందర్భంలో విద్యార్థులతో చాలా చర్చిస్తారు. మరి నీట్ పరీక్షా పే చర్చను ఎప్పుడు నిర్వహిస్తారు. పరీక్షను రద్దు చేయడం లక్షలాది మంది విద్యార్థుల విజయం. నీట్‌లో పేపర్ లీక్ కాలేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి మొదట చెప్పారు. అయితే బీహార్, గుజరాత్, హర్యానాలో ఈ కేసులో అరెస్టులు జరిగినప్పుడు ఏదో స్కామ్ జరిగిందని మంత్రి అంగీకరించారు. లీక్‌కు బాధ్యత వహించండి' అని ఎక్స్‌లో ఖర్గే పోస్ట్ చేశారు. నీట్ పరీక్ష లీకేజ్ బిజెపి అవినీతి, అలసత్వానికి నిదర్శనమని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక గాంధీ ఆరోపించారు.

### తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించం : ప్రధాన్

వైద్య విద్య కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వివరణ ఇచ్చారు. ఈ పరీక్షలో జరిగిన తప్పులు నిర్దిష్టమైన ప్రాంతాలకు మాత్రమే పరిమితమని, ఉత్తీర్ణత సాధించిన లక్షలాది మందిపై ప్రభావం ఉండదన్నారు. నీట్ వ్యవహారంపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలో అవకతవకలపై బిహార్ ప్రభుత్వంతో చర్చి స్తున్నామన్నారు. అవసరమైతే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మే ంద్ర ప్రధాన్ తెలిపారు. పారదర్శకంగా పరీక్షల ని ర్వహణే తమ తొలి ప్రాధాన్యమని.. విద్యార్థుల ప్ర యోజనాల విషయంలో రాజీ పడేది లేదన్నారు. తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించబోమని చెప్పారు. విద్యార్థుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# 'నీట్' రద్దుపై మీరేమంటారు?

## స్పష్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎకు సుప్రీం కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ:** వైద్య విద్యా ప్రవేశ పరీక్ష 'నీట్'లో ఈసారి అవకతవకలు జరిగినందువల్ల దానిని రద్దు చేయాలని కోరుతూ దాఖలైన వివిధ పిటిషన్లపై సుప్రీం కోర్టు స్పందించింది. ఈ విషయంపై అభిప్రాయం తెలపాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు, ఈ పరీక్షను నిర్వహించే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)కు కూడా నోటీసులు జారీ చేసింది. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, గ్రేమ్ మార్కుల రద్దు, పేపర్ లీక్, సిబిఐతో దార్యప్తు వంటి అంశాలపై ఇప్పటికే సుప్రీం కోర్టు విచారణను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. సిబిఐతో విచారణ తదితర అంశాలపై కేంద్రం, ఎన్‌టిఏ వివరణ కోరుతూ, కేసును జులై 8వ తేదీకి వాయిదా వేసింది. అయితే, భారీగా అవకతవకలు జరిగాయని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టితో కూడిన సుప్రీం కోర్టు విచారిస్తున్నది. పిటిషనర్ల వాదనలు విన్న తర్వాత, రద్దు అంశంపై అభిప్రాయం తెలియచేయాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. నీట్‌కు సంబంధించి వివిధ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లపై విచారణను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కేసు సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందువల్ల, నీట్‌కు సంబంధించిన ఎలంటి కేసులోనూ వాదనలు వినవద్దని, ప్రొసీడింగ్స్ చేపట్టరాదని వివిధ హైకోర్టులతోపాటు, ఇతరత్రా కోర్టులను కూడా ధర్మాసనం ఆదేశించింది. అయితే, నీట్ కౌన్సెలింగ్‌ను అడ్డుకోబోమని మరోసారి తేల్చిచెప్పింది.

# ప్రతిపక్షనేతపై కాంగ్రెస్‌దే నిర్ణయం

## కూటమిలో అధిక సీట్లు ఆ పార్టీకే : శరద్ పవార్



**పుణె:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో కొత్త సర్కారు కొలువుదీరింది. జూన్ 24 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఉత్కంఠగా మారింది. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా విపక్ష 'ఇండియా' కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందనేదానిపైనా ఆసక్తి నెలకొంది. అయితే.. ఈ విషయాన్ని కాంగ్రెస్ నిర్ణయిస్తుందని ఎన్‌సిపి (ఎస్‌పి) నేత శరద్ పవార్ తెలిపారు. తమ కూటమిలో ఆ పార్టీకే ఎక్కువ సీట్లు ఉన్నాయని గుర్తుచేశారు. 'కూటమిలో అత్యధిక సీట్లు దక్కించుకున్న పార్టీకి చెందిన నేతకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా దక్కేలా గతంలో మా మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం 99 సీట్లతో కాంగ్రెస్ అగ్రస్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఎవరు ఆ హోదాలో ఉంటారనేది ఆ పార్టీనే నిర్ణయిస్తుంది. అనంతరం కూటమి సభ్యుల ఆమోదం అవసరం' అని పుణెలో మీడియాతో మాట్లాడుతూ శరద్ పవార్ చెప్పారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పేరును ప్రతిపాదిస్తూ చేసిన తీర్మానాన్ని సిడబ్ల్యూసి ఇటీవల ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా ఎవరైనా ప్రతిపక్ష నేత ఉండేలా ప్రయత్నాలు చేస్తారా? అనే ప్రశ్నకు శరద్ పవార్ స్పందిస్తూ.. గత రెండు ప్రభుత్వాల్లో ప్రధాని మోదీ ఈ నియమాన్ని పాటించ లేదన్నారు. ఈ అంశంపై చర్చ జరి గినా.. సానుకూల ఫలితం వస్తుందని భావించడం లేదని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) మెరుగైన ఫలితాలు సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ఆయన హామీ నకిలీదని తేలిందన్నారు. రాష్ట్రంలోని 48 లోక్‌సభ స్థానాల్లో ఎంవీఏ 30 చోట్ల గెలుపొందింది.

# నాటు సారాకు 37 మంది బలి

## మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేయా ప్రకటించిన తమిళనాడు ప్రభుత్వం



**చెన్నై :** తమిళనాడు కల్లకురుచి జిల్లాలో కల్తీ మద్యం ఘటనలో మృతుల సంఖ్య 37కు పెరిగింది. 100కు పైగా బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు 10 లక్షలు, ఆస్పత్రిలో చికిత్స పొందుతన్న వారికి 50 వేల పరిహారాన్ని సిఎం స్టాలిన్ గురువారం ప్రకటించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి గోకుల్ దాస్ నేతృత్వ ంలో ఏక సభ్య కమిటీని వేశారు. ఈ అంశంపై విచారణ జరిపి మూడు నెల ల్లో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి నలుగు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ తరహా ఘటనలను ని వారించడంలో విఫలమైన అధికారులపైనా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నవారి గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజాన్ని నాశనం చేసే ఇలాంటి నేరాల్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. మొదటిరోజు అసెంబ్లీ సమావేశంలో శాసనసభ సభ్యులు కల్తీ మద్యం, కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన వారికి ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు.

### స్టాలిన్ రాజీనామా చేయాల్సిందే: ఎఐఎడిఎంకె

తమిళనాడులో నాటు సారా తాగి 37 మంది మృతి చెందిన ఘటన రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ విషాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి స్టాలిన్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష ఎఐఎడిఎంకె డిమాండ్ చేసింది. ఈ దారుణం వెనక ఇఎంకె కార్యకర్తల హస్తం ఉందని మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె నేత పళనిస్వామి ఆరోపించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించి కంటితుడుపు చర్యలు చేపడుతోందని విమర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.25లక్షలు సాయం చేయాలన్నారు. సిఎం స్టాలిన్‌కు పరిపాలన చేతకాదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.